


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com
బుధవారం | 6 మార్చి 2024 | హైదరాబాద్




సంపుటి 17 | సంచిక 132
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ఆనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, మాఘ మాసం బహుళ ఏకాదశి రా.12.14, పూర్వాషాఢ ఉ.10.47 వ్యర్థం రా.6.28 నుంచి 8.00 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు, దుర్ముహూర్తం ఉ.11.44 నుంచి 12.32 వరకు

## సంగారెడ్డి జిల్లాలో ప్రాజెక్టులకు శంకుస్థాపన

# 6,800 కోట్ల అభివృద్ధి

- మూడు జాతీయ రాజమార్గ ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపన
- ఆరు కొత్త స్టేషన్ భవనాలతో పాటు డబ్లింగ్ మరియు విద్యుదీకరణ పూర్తి అయిన సనత్‌నగర్ మౌలాలీ రైలు మార్గం ప్రారంభం
- మౌలాలీ - సనత్‌నగర్‌ల మీదుగా ఘట్‌కేసర్ నుండి లింగంపల్లికి రాకపోకలు జరిపే ఎమ్ఎమ్‌టీఎస్ రైలు సర్వీసు
- ఇండియన్ ఆయిల్‌కు చెందిన పారాదీప్ - హైదరాబాద్ ప్రొడక్ట్ పైప్‌లైను
- హైదరాబాద్‌లో సివిల్ ఏవియేషన్ రిసర్చ్ ఆర్గనైజేషన్ (సిఎఆర్‌ఒ) కేంద్రం ప్రారంభోత్సవం
- దేశ ప్రజలకు అంకితం చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ



రాష్ట్రాల అభివృ్ధిద్ధి ద్వారానే దేశ అభివృద్ధి అనే మంత్రాన్ని నేను నమ్ముతున్నాను వికసిత్ తెలంగాణ ద్వారా వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడం లో చేపట్టిన ప్రాజెక్టులు సహాయకారిగా ఉంటాయి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. మంగళవారం నాడు సంగారెడ్డి జిల్లా లో 6,800 కోట్ల రూపాయల అభివృద్ధి ప్రాజెక్టుల కు ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన.

# 50 ఏళ్లకే పింఛను

### బీసీ డిక్లరేషన్ విడుదల చేసిన చంద్రబాబు, పవన్

- జయహో బీసీ సభకు పోటెత్తిన ఇరు పార్టీల నేతలు, కార్యకర్తలు
- మంగళగిరిలో జయహో బీసీ సభ
- హాజరైన టీడీపీ, జనసేన అగ్రనేతలు



వివరాలు లోపలి పేజీల్లో

బీసీల సమగ్రాభివృ్ధిద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా తెలుగుదేశం - జనసేన పార్టీలు ఉమ్మడిగా బీసీ డిక్లరేషన్ ను ప్రకటించాయి. మంగళగిరిలో జయహో బీసీ పేరుతో నిర్వహించిన వేదికపై చంద్రబాబు, పవన్ కల్యాణ్ డిక్లరేషన్ ఆవిష్కరించారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టబోయే వివిధ అంశాలను ప్రస్తావిస్తూ బీసీ డిక్లరేషన్ రూపొందించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపు, కార్పొరేషన్, నామినేటెడ్ పదవులు, సబ్‌ప్లాన్ నిధులకు సంబంధించి స్పష్టమైన ప్రకటన చేశారు.

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



5 లో

- లాభాల స్వీకరణకు మొగ్గు చూపిన స్టాక్ మార్కెట్లు
- 195 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 49 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ

## పెరిగిన ఉష్ణోగ్రతలు



- తెలుగు ప్రజలకు అలెర్ట్
- ఏప్రిల్, మేలో ఎండలు మరింత తీవ్రం.. వడగాలులూ ఎక్కువే

వివరాలు-3లో

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిహార్ సిఎం నామినేషన్ సిన నితీష్



నితీష్ వెంట హాజరయిన పలువురు సీనియర్ నేతలు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# మళ్లీ నేనే సిఎం

- ఎన్నికల తర్వాత విశాఖ నుంచే పాలన
- ఇక్కడే ప్రమాణ స్వీకారం చేస్తా
- రాజధానిపై సీఎం జగన్‌మోహన్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు
- అమరావతిని రాజధానిగా అభివృద్ధికి లక్ష కోట్లు ఎక్కడున్నాయ్
- ప్రభుత్వంపై కొన్ని మీడియా సంస్థలు బురద జల్లే ప్రయత్నం

ఏపీ రాజధానిపై సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల తర్వాత విశాఖపట్నం నుంచే పరిపాలన చేస్తామని ప్రకటించారు. ఇక్కడే సీఎంగా మళ్లీ ప్రమాణ స్వీకారం చేస్తానని స్పష్టం చేశారు. వైజాగ్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టానని చెప్పారు.



2 లో

## నాపై ఉన్న కేసులో వివరాలు ఇవ్వండి



- డీజీపీ, వివిధ దర్యాప్తు విభాగాలకు చంద్రబాబు లేఖ
- నామినేషన్ వేళ ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు
- నాపై పెట్టిన కేసుల విషయంలో నాకు సమాచారం ఇవ్వలేదని ఆరోపణ

వివరాలు-2లో

## అభివృద్ధికి
# అండగా ఉండండి

- సంపూర్ణంగా సహకారం అందించండి
- ఎన్‌టిపిసిలో ఉత్పత్తికి సహకరించాలి
- మెట్రో విస్తరణ, మూసి ప్రక్షాళన అంశాల ప్రస్తావన
- తుమ్మిడిహెట్టి పోతలపై మహారాష్ట్రను ఒప్పించండి
- మొత్తం 11 అంశాల పరిష్కారానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విన్నపం

రెండు రోజుల పర్యటన వ్యక్తం రాష్ట్రానికి వచ్చిన ప్రధానమంత్రికి ముఖ్యమంత్రి వినతి పత్రం సమర్పించారు. తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని కోరారు.



3 లో

## అంతా ఇంతే!



'జయహో బీసీ సిఎం' అంటే బాగుండేదేమో సార్

## అప్పులు తేవడంలో
# జగన్ పీహెచ్‌డీ

- మీ బిడ్డనంటూనే దోచేస్తాడు
- ప్రజలు జర జాగ్రత్తగా ఉండాలి
- తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

మీ బిడ్డనంటున్న సీఎం జగన్ పట్ల ప్రజలు జర జాగ్రత్తగా ఉండాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సూచించారు. జగన్ అధికారంలోకి వచ్చాక ఆయన సొంత కంపెనీలు కళకళలాడితే.. రాష్ట్ర ఖజానా దివాలా తీసిందన్నారు.



2 లో

## డీకే శివకుమార్‌కు సుప్రీంలో ఊరట



6 లో

- 2018లో నమోదైన మనీ లాండరింగ్ కేసు కొట్టేసిన సుప్రీం
- నిబంధనలకు అనుగుణంగా కేసులు లేవని పేర్కొన్న ధర్మాసనం
- ఇటీవల కేసును సీబీఐకి అప్పగించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్న కర్నాటక ప్రభుత్వం

## బిఆర్ఎస్‌తో
# జత కట్టిన బిఎస్‌పి



3 లో

- పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పని చేయాలని నిర్ణయించినట్లు వెల్లడి
- నాగర్ కర్నూల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ చేస్తున్నారా? అని ప్రశ్నించిన మీడియా
- పెద్దపల్లి నుంచి పోటీ చేయవద్దా? అని అడిగిన కేసీఆర్
- తెలంగాణను కాపాడేందుకే కలిసినట్లు చెప్పిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

## రేపు మీరు గెలిచేది లేదు.. ప్రమాణ స్వీకారానికి వచ్చేది లేదు జగన్ : గంటా శ్రీనివాసరావు



విశాఖ నుంచి సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తానని, ఇక్కడే ఉంటానని సీఎం జగన్ తాజాగా చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఎక్స్ (ఇంతకుముందు ట్విటర్) వేదికగా స్పందించారు. అదిగో వస్తా.. ఇదిగో వస్తానని చెబుతూ ఐదేళ్లు కాలం వెళ్లదీశారని అన్నారు. 'నెలలో వస్తా.. సంక్రాంతి కి వస్తా.. ఉగాదికి వస్తా..' అంటూ ఐదేళ్ళ అంకం ముగిసిపోయిందని ఎద్దేవా చేశారు. 'మీరు రేవు గెలిచేది లేదు.. ప్రమాణస్వీకారానికి వచ్చేది లేదని' అంటూ గంటా జోస్యం చెప్పారు. 'సిటీ ఆఫ్ డెస్టినీ'గా ఉన్న విశాఖను సీఎం జగన్.. 'సిటీ ఆఫ్ డేంజర్'గా మార్చేశారని దుయ్యబట్టారు. ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే విశాఖను రాజధాని పేరిట రణరంగ క్షేత్రంగా మార్చారని మండిపడ్డారు.

అలాగే వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి చిత్తశుద్ధితో ఉన్నామనే సంగతి ఎన్నికలకు ఒక నెల ముందు గుర్తుకొచ్చిందా? జగన్మోహన్ రెడ్డి? అని ప్రశ్నించారు. ఇక మీరు రాకముందు వరకు విశాఖ నగరం అభివృద్ధిలో దూసుకెళ్లిందని, మీరొచ్చాకే అభివృద్ధి కుంటుబడిందనేది జగమెరిగిన సత్యం అని గంటా పేర్కొన్నారు. విశాఖలో ఉన్న పరిశ్రమల్ని పొరుగు రాష్ట్రాలకు తరిమేసి, ఇప్పుడేమో విశాఖలో ఉద్యోగాలు కల్పిస్తామని ఊదరకొడుతున్నారని ధ్వజమెత్తారు. అందుకే విశాఖ ప్రజలంతా ముక్తకంఠంతో 'రావద్దు జగన్.. మాకొద్దు జగన్' అంటూ స్వరం పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు గుర్తు చేశారు. మీ మాటలను నమ్మే పరిస్థితిలో విశాఖ వాసులు లేరని, ఇక్కడి ప్రజలు చాలా తెలివైనవారని అన్నారు.

# మళ్లీ నేనే సీఎం

● ఎన్నికల తర్వాత విశాఖ నుంచే పాలన ● ఇక్కడే ప్రమాణ స్వీకారం చేస్తా ● రాజధానిపై సీఎం జగన్‌మోహన్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు ● అమరావతిని రాజధానిగా అభివృద్ధికి లక్ష కోట్లు ఎక్కడున్నాయ్ ● ప్రభుత్వంపై కొన్ని మీడియా సంస్థలు బురద జల్లే ప్రయత్నం



విశాఖపట్నం : ఏపీ రాజధానిపై సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల తర్వాత విశాఖపట్నం నుంచే పరిపాలన చేస్తామని ప్రకటించారు. ఇక్కడే సీఎంగా మళ్లీ ప్రమాణ స్వీకారం చేస్తానని స్పష్టం చేశారు. వైజాగ్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టానని చెప్పారు. నగరంలో విజన్ విశాఖ పేరుతో నిర్వహించిన ఏపీ డెవలప్ మెంట్ సదస్సులో పాల్గొన్న సీఎం వైఎస్ జగన్.. రాజధాని విషయంలో మరోసారి స్పష్టత ఇచ్చారు. ఏపీ విభజన తర్వాత హైదరాబాద్ ను కోల్పోయామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు అక్కడే ఉన్నాయ న్నారు. దాని ఎఫెక్ట్ ఏపీపై పడిందన్నారు. కానీ ఇప్పుడు విశాఖపట్నం అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. హైదరాబాద్ కన్నా ఎక్కువగా విశాఖలో డెవలప్ మెంట్ జరుగుతోందని తెలిపారు. విశాఖపట్నంలో సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని సీఎం వైఎస్ జగన్ చెప్పారు. బెంగళూరు కంటే ఎక్కువగా సదుపాయాలు ఉన్నాయని చెప్పారు. కానీ ప్రభుత్వంపై కొన్ని మీడియా సంస్థలు బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీలకు ప్రయోజనాలు చేకుర్చాలన్న లక్ష్యంతో వార్తలు ఇస్తున్నాయని ఆరోపించారు.

ఏపీ రాజధాని విశాఖేనని తేల్చేసిన సీఎం వైఎస్ జగన్ అమరావతిపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతికి తాము వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. ఈ ప్రాంతం శాసన రాజధానిగా ఉంటుందని తెలిపారు. అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేయాలంటే లక్ష కోట్ల రూపాయల ఖర్చు చేయాలని వివరించారు. అంత ఖర్చు చేస్తేనా మౌళిక సౌకర్యాలు కల్పించగలుగుతామన్నారు. విశాఖను తక్కువ ఖర్చుతోనే రాజధానిగా అభివృద్ధి చేసుకోవచ్చని సీఎం వైఎస్ జగన్ తెలిపారు. అందుకే వైజాగ్ ను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. విశాఖసలో స్టేడియాన్ని నిర్మించామన్నారు. ఈ నగరాన్ని ఎకనామిక్ గ్రోత్ ఇంజన్ లా డెవలప్ చేస్తామని జగన్ హామీ ఇచ్చారు.

## అప్పులు తేవడంలో జగన్ పీహెచ్‌డీ

● మీ బిడ్డనంటునే దోచేస్తాడు ● ప్రజలు జర జాగ్రత్తగా ఉండాలి ● తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్



అమరావతి: మీ బిడ్డనంటున్న సీఎం జగన్ పట్ల ప్రజలు జర జాగ్రత్తగా ఉండాలని తెదేపా (గ్రా) జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సూచించారు. జగన్ అధికారంలోకి వచ్చాక ఆయన సొంత కంపెనీలు కళకళలాడితే.. రాష్ట్ర ఖజానా దివాలా తీసిందన్నారు. ఒక్కటంటే ఒక్క కొత్త కంపెనీ తెచ్చి యువతకు ఉద్యోగాలు ఇవ్వడం చేతకాని సీఎం.. అప్పులు తేవడంలో మాత్రం పీహెచ్‌డీ చేశారని ఎద్దేవా చేశారు. ఈ మేరకు లోకేశ్ ఎక్స్ (ట్విటర్)లో పోస్ట్ చేశారు. రాష్ట్ర పరిపాలనా కేంద్రం సచివాలయాన్ని రూ.370 కోట్లకు జగన్ తాకట్టుపెట్టారు. ఖనిజ సంపద తనఖాతో రూ.7వేల కోట్లు.. మందుబాబులను తాకట్టుపెట్టి రూ.33వేల కోట్ల అప్పులు తెచ్చారు. ఆయన పాలనలో ఇక మిగిలింది 5 కోట్ల మంది జనం మాత్రమే. ఇప్పటికీ తాను మీ బిడ్డనంటూ వేదికలపై ఊదరగొడుతున్న జగన్ మాటల వెనుక ఆంతర్యాన్ని ప్రజలు గుర్తించాలి. రానున్న 2 నెలలు ఆయనతో జాగ్రత్తగా ఉండాలి అని లోకేశ్ పేర్కొన్నారు.

## జగన్ ఓ విగ్రహం


● రెడ్డిలు పూజారులుగా మారారు ● ఆయన సమస్యలపై స్పందించడు ● మంత్రి పదవికి రాజీనామా చేసిన గుమ్మనూరు జయరాం ● 12 ఏళ్ల నుంచి వైసీపీ జెండా మోశా ● ఆలూరు ప్రజల మనోభావాలకు అనుగుణంగానే వైసిపికి గుడ్‌బై ● జయహో బీసీ సదస్సులో టీడీపీలో చేరిన జయరాం



విజయవాడ: వైసీపీ కి, మంత్రి పదవికి గుమ్మనూరు జయరాం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 12 ఏళ్ల నుంచి వైసీపీ జెండా మోశానన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నానని.. మంత్రి పదవి చేశానన్నారు. ఆలూరు ప్రజల మనోభావాలకు అనుగుణంగా వైసీపీని వీడుతున్నానన్నారు. చంద్రబాబు సమక్షంలో జయహో బీసీ సదస్సులో టీడీపీ లో చేరుతున్నానని గుమ్మనూరి ప్రకటించారు. ఆలూరు నియోజకవర్గంలోనే ఉండాలని కోరుకున్నానని.. ఎంపీ పదవి వద్దన్నానని తెలిపారు. మా నియోజకవర్గం ప్రజలు కూడా ఇక్కడే ఉండాలని కోరుకుంటున్నారని గుమ్మనూరు అన్నారు. మా కులం ఎక్కువగా రెండు జిల్లాల్లోనే ఉందని తెలిపారు. గుంతకల్ నుంచి పోటీ చేయడానికి తాను సుముఖంగా ఉన్నానన్నారు. తన సొంతూరు గుంతకల్ దగ్గర్లోనే ఉంది.. కాబట్టి తాను గుంతకల్ నుంచి పోటీ చేయాలని భావిస్తున్నానన్నారు. కర్ణాటకలో తన సోదరుడు మంత్రిగా ఉన్నారంతేనని.. తానేమీ కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో లేనని తెలిపారు. సీఎం జగన్ నా.. నా.. అంటున్నారు.. కానీ ఉమ్మడి కర్నూలు జిల్లాలో బీసీలకు న్యాయం జరగలేదన్నారు. ఓ బోయను.. ఓ ఎస్సీ.. ఓ ముస్లింలను తీసేశారు. 2022 తర్వాత జగన్ను ఓ దేవుడిగానే చూశాను. 2022. తర్వాత జగన్ విగ్రహంగా మారారు. ఆ విగ్రహానికి సజ్జల, ధనుంజయ్ రెడ్డిలు పూజారులు. పూజారులు వాళ్ల కొడుకులకే న్యాయం చేస్తున్నారు కానీ.. భక్తులకు న్యాయం చేయడం లేదు అని గుమ్మనూరి జయరాం పేర్కొన్నారు.

## నాపై ఉన్న కేసుల వివరాలు ఇవ్వండి

● డీజీపీ, వివిధ దర్యాప్తు విభాగాలకు చంద్రబాబు లేఖ ● నామినేషన్ వేళ ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు ● నాపై పెట్టిన కేసుల విషయంలో నాకు సమాచారం ఇవ్వలేదని ఆరోపణ



అమరావతి : వారం పదిరోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రానున్న వేళ నామినేషన్లు వేసేందుకు నేతలు రెడీ అవుతున్నారు. దీనిలో భాగంగా తనపై నమోదు అయిన కేసుల వివరాలు ఇవ్వాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ డీజీపీకి లెటర్ రాశారు. అందులోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి. ఆయన రాసిన లేఖ వివరాలు యథాతథంగా... కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థి తమపై నమోదైన కేసుల వివరాలు నామినేషన్ సమయంలో అధికారులకు తెలియజేయాల్సి ఉంటుంది. గత 5 ఏళ్ల కాలంలో ప్రజాసమస్యలపై పోరాడుతున్న నాపై పలు అక్రమ కేసులు బనాయించారు. ప్రభుత్వ విధానాలపై పోరాడుతున్న కారణంగా పోలీసు స్టేషన్లలో, వివిధ ఏజెన్సీల ద్వారా కేసులు పెట్టారు. ఇలాంటి సందర్భాల్లో సంబంధిత ఏజెన్సీలు, అధికారులు నాపై పెట్టిన కేసుల విషయంలో నాకు సమాచారం ఇవ్వలేదు. ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నేతగా పనిచేస్తున్న నాపై 2019 నుంచి నమోదైన కేసుల వివరాలు తెలియజేయాలని కోరుతున్నాను. నామినేషన్ దాఖలు చేయడానికి ఎన్నికల అభ్యర్థులు తమపై ఎక్కడ ఏ కేసు ఉందనే వివరాలు తెలియజేయాల్సి ఉంది. ఏ క్షణంలో అయినా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున ముందుగా ఈ వివరాలు తెలియజేయాలని కోరుతున్నాను. వ్యక్తి గతంగా నేను ప్రతి పోలీస్ స్టేషన్ నుంచి సమాచారం పొందడం అనేది ఆచరణ సాధ్యం కాదు. కాబట్టి మీ కార్యాలయం ద్వారా కేసుల విషయంలో సమాచారం ఇవ్వాలని కోరుతున్నాను. అని లేఖను ముగించారు. ఈ లేఖను రాష్ట్ర డీజీపీతోపాటు అన్ని జిల్లాల ఎస్పీలకు, ఏసిబి, సిఐడి విభాగాలకి కూడా చంద్రబాబు పంపించారు.

రహస్యంగా ఉంచిన అక్రమ కేసులతో ప్రభుత్వం కుట్రలు చేసే అవకాశం ఉందనే అనుమానంతో ముందుగానే లేఖ రాశారని టీడీపీ నేతలు చెబుతున్నారు. నామినేషన్ ప్రక్రియలో వైసీపీ అక్రమాలకు చెక్ పెట్టేలా లేఖ ద్వారా సమాచారం కోరారని అంటున్నారు. సమాచారం లేని కేసుల విషయంలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా లేఖ రాశారని చెబుతున్నారు.

## రాజధాని పేరుతో విశాఖలో భూదోపిడీకి పాల్పడిన జగన్ రెడ్డి

● పరిశ్రమలు తరిమేసి యువతకు ఉద్యోగాలు దూరం చేశారు ● ఉక్కు నగరాన్ని తుక్కు నగరంగా మార్చిన చరిత్ర హీనుడు ● కేంద్ర పర్యావరణ శాఖ వద్దని చెప్పినా రుషికొండలో ప్యాలెస్‌లు కట్టారు ● ఉత్తరాంధ్ర ప్రజలు జగన్ రెడ్డిని ఛీ కొడుతున్నారని రాజధాని పేరుతో నాటకం ● రాష్ట్రానికి ప్రిజనరీ కాదు విజనరీ పాలన కావాలంటున్న యువత ● ఓట్ల కోసం ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతున్న జగన్ రెడ్డి ● కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి : వచ్చే ఎన్నికల అనంతరం విశాఖ నుంచి పాలన సాగిస్తా.. మళ్లీ గెలిచి వచ్చాక విశాఖలోనే ప్రమాణ స్వీకారం చేస్తానని జగన్ రెడ్డి పగటి కలలు కంటున్నాడు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా..ఎప్పుడు జగన్ రెడ్డిని రాష్ట్రం నుంచి తరిమి కొడదామా అని ఒక్క విశాఖ ప్రజలే కాదు ఎవత్ రాష్ట్ర ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారు. నిజంగా విశాఖ మీద అంత ప్రేమ ఉన్న జగన్ రెడ్డికి పరదాలు కట్టుకొని తిరగాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? బటులు లేనిదే అడుగులు కూడా వేయలేని జగన్ రెడ్డి ఎన్నికల వేల ఉత్తరాంధ్రపై ప్రేమ వెలగబోస్తున్నాడు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయకుండా విశాఖలో భూములు కొట్టేసేందుకే రాజధాని నాటకానికి తెరలేపిన జగన్ రెడ్డి ఐదేళ్ళుగా ప్రజలను మోసం చేస్తూనే ఉన్నాడు. 5 ఏళ్లల్లో విశాఖలో రూ.40వేల కోట్ల భూదోపిడీకి జగన్ రెడ్డి అతని చెడ్డి గ్యాంగ్ పాల్పడ్డారు. ఓట్ల కోసం ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతూ రాజకీయ లబ్ది పొందుతున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ భూములు కబ్జా చేసేందుకు, ఉక్కు కర్మాగారాన్ని అమ్మేందుకు సిద్ధపడిన మాట వాస్తవం కాదా జగన్ రెడ్డి! విశాఖను తెలుగుదేశం ప్రభుత్వం ఆర్థిక రాజధానిగా మార్చి పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగాలతో తీర్చిదిద్దింది. విశాఖ సముద్ర తీరానా 13.59 ఎకరాలను లూలూ వంటి పలు అభివృద్ధి ప్రాజెక్టులకై నాడు తెలుగుదేశం ప్రభుత్వం భూములు కేటాయిస్తే నేడు తన సొంత లాభానికై ఆ భూమిని కమర్షియల్ ప్లాజాకి అప్పగించారు. ప్రఖ్యాత కంపెనీలైన లూలూ, ఐబీఎం వంటి కంపెనీలను విశాఖ నుంచి తరిమేసి యువతకు ఉపాధి అవకాశాలను దూరం చేసిన కీచకుడు జగన్ రెడ్డి. ఉత్తరాంధ్ర జలవనరుల ప్రాజెక్టుల పూర్తి చేయడానికి ఇప్పటి వరకు జగన్ రెడ్డి చేసిన ఖర్చు రూ.450 కోట్లు మాత్రమే. పోలవరం, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంటి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిన నీచుడు జగన్ రెడ్డి. కేంద్ర పర్యావరణ శాఖ వద్దని చెప్పినా వినకుండా రుషికొండను ఆక్రమించి కొండకు గుండు కొట్టి ప్యాలెస్‌లు నిర్మించుకున్నారు.

***టీడీపీ హయాంలో పెట్టుబడుల క్యూ***

చంద్రబాబుగారి హయాంలో 39,450 పరిశ్రమలు ఏర్పాటు చేసి 5,13,351 మందికి ఉద్యోగాలు కల్పించారని మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి అసెంబ్లీలో చెప్పిన విషయం నువ్వు మర్చిపోయినా ప్రజలు మర్చిపోలేదు జగన్ రెడ్డి. ఐటీలో రూ.1027.86 కోట్ల పెట్టుబడులతో 175 కంపెనీల ద్వారా 30,428 మందికి ఉద్యోగాలు ఇచ్చి ఉత్తరాంధ్ర అభివృద్ధికై బాటలు వేస్తే నీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భూముల అక్రమార్జన చేయడం తప్ప అభివృద్ధి చేసింది సూన్యం. ఒక్క వైశాఖ ఐటీ సెక్టార్‌లోనే రూ.54,556 కోట్ల పెట్టుబడులతో 228 కంపెనీలను తెచ్చి 91,054 మందికి ఉద్యోగాలు అవకాశాలు కల్పించిన చరిత్ర తెలుగుదేశం పార్టీది. కాని జగన్ రెడ్డి 5 ఏళ్లల్లో ఒక్క కంపెనీ ఒక్క పరిశ్రమలను తీసుకురాకపోగా.. ఒక్క ఉద్యోగం కూడా ఇప్పించకపోగా ఏం ముఖం పెట్టుకొని విశాఖలో తిరుగుతున్నావు జగన్ రెడ్డి! విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దిన ఘనత నారా చంద్రబాబు నాయుడు గారిది.

***ప్రజా రాజధాని అమరావతి మహా నగరానికి రూపకల్పన***

అందరి ఆమోదంతో ఏపీ రాజధానిగా అమరావతిని ఎంపిక చేసి ప్రపంచ నగరాలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు నడుం బిగించారు. రైతుల నుంచి 34వేల ఎకరాలు సమీకరించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి భవిష్యత్ తరాలకు అందించడాలని చంద్రబాబు నాయుడు గారు సంకల్పించారు. కాని జగన్ రెడ్డి కక్షపూరితంగా ప్రజారాజధాని అమరావతిని నిర్వీర్యం చేసి రాష్ట్ర ప్రజల కలలను చెరిపేశారు. ఆంధ్రప్రదేశ్ చిత్రపటం నుంచి రాజధానిగా అమరావతిని చెరిపేయటంతో పాటు 13 జిల్లాల అభివృద్ధిని చంపేశాడు.

***జగన్ రెడ్డి హయాంలో రాష్ట్రం నుంచి తరలిపోయేందుకు క్యూకట్టిన పరిశ్రమలు***

ప్రత్యేక హోదా వస్తే రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కడతాయని ఎన్నికల ముందు చెప్పిన జగన్ రెడ్డి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక హోదాపై పోరాడకుండా తన కేసుల మాఫీ కోసం హోదా తాకట్టు పెట్టారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అవినీతి, అరాచక, విధ్వంసకర పాలన కారణంగా అసంఘటిత రంగంలో కోటిమంది కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డునపడ్డారు. వైసీపీ నాయకుల బెదిరింపులకు భయపడి దాదాపు రూ. 17లక్షల కోట్ల పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరలిపోవడంతో లక్షల మంది నిరుద్యోగులు రోడ్డున పడేశారు. విశాఖలోని రుషికొండ ఐటీ సెజ్‌లో నాడు తెలుగుదేశం ప్రభుత్వం తీసుకువచ్చిన 14 కంపెనీలను జగన్ రెడ్డి తరిమేశాడు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ సమస్యను పక్కదారి పట్టించేందుకు విశాఖను రాజధానిగా ప్రకటించి ప్రజలను మభ్యకు గురి చేసే కుట్రకు జగన్ రెడ్డి తెరలేపారు.

## అవకతవకలపై ఉక్కుపాదం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: గొర్రెలు, చేపల పంపిణీ పథకాల్లో జరిగిన లావాదేవీలపై సమగ్రంగా విచారణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పథకాలు ప్రారంభించి నప్పటి నుంచీ ఇప్పటివరకు లబ్ధిదారుల ఎంపిక మొదలు గొర్రెల కొనుగోలు, పంపిణీ జరిగిన తీరుపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని చెప్పారు. విజిలెన్స్ ఇచ్చే ప్రాథమిక నివేదికలో ఏమైనా అవినీతి, అవకతవకలను గుర్తిస్తే వెంటనే ఈ వివరాలను ఏసీబీకి అప్పగించాలని సీఎం అధికారులకు సూచించారు. మంగళవారం సచివాలయంలో పశు సంవర్ధక శాఖ, పాడి అభివృద్ధి, మత్స్య శాఖ అధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన అవకతవకలు, ఇటీవల ఈ పథకంలో జరిగిన భారీ అవినీతిని కాగ్ తమ నివేదికలో వేలెత్తి చూపిన విషయాన్నిఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ఇటీవల గొర్రెల పంపిణీకి సంబంధించిన నిధులను బినామీ పేర్లతో కొందరు ఉద్యోగులు సొంత ఖాతాలకు మళ్లించుకున్న కేసులో ఏసీబీ దర్యాప్తు గుర్తు చేస్తూ.. అదులో శాఖాపరంగా వివరాలేమీ సేకరించలేదా.. అని ఆరా తీశారు.

## తిరుగులేని శక్తిగా తెలంగాణ టిడిపి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : ఎన్ టి ఆర్ భవన్‌లో వెలివెల దుర్గారావు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర వాణిజ్య విభాగంకు చెందిన 63 మంది కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా ఎన్‌టిఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పొలిట్‌బ్యూరో సభ్యులు, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు వాణిజ్య విభాగం కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణం చేయించారు.

ఈ సందర్భంగా బక్కని నర్సింహులు మాట్లాడుతూ పార్లమెంట్ పార్టీ అధ్యక్షుల అభిప్రాయాలను తీసుకుని జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అనుమతితో వాణిజ్య విభాగ కార్యవర్గాన్ని వేయడం జరిగిందని అన్నారు. చంద్రబాబు ఆశీర్వాదంతో వెలివెల దుర్గారావు వాణిజ్యసెల్ విభాగం అధ్యక్షులుగా నియమించబడ్డారని అన్నారు. తెలుగుదేశం పార్టీ తరవున గెలిచిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులుగా కూడా చేసిన వారు పార్టీని మోసం చేసి వెళ్లి పోవడం వల్లనే ఈ వేళ పార్టీ బలహీన పడడానికి కారణమని అన్నారు. 15 మంది టీడీపీ ఎమ్మెల్యేలను తన పార్టీలోకి తీసుకున్న కేసీఆర్ తెలుగుదేశం పార్టీని చూసి నేర్చుకోవాలని అంటున్నారు.

## చంద్రబాబు ఒక మాఫియాను తయారు చేసుకుని బీసీ డిక్లరేషన్ అంటున్నారు



టీడీపీ-జనసేన ఇవాళ జయహో బీసీ సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటించనున్న సంగతి తెలిసిందే. దీనిపై ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించారు. అధికారంలో ఉన్నప్పుడు బీసీల కోసం ఏం చేశాడని చంద్రబాబు ఇవాళ బీసీ జపం చేస్తున్నాడు అని విమర్శించారు. చంద్రబాబుకు బీసీల గురించి మాట్లాడే అర్హత లేదని విమర్శించారు. చంద్రబాబు ఒక మాఫియాను తయారుచేసి బీసీ డిక్లరేషన్ అంటున్నాడని సజ్జల వ్యాఖ్యానించారు. తాడేపల్లిలోని వైసీపీ ప్రధాన కార్యాలయంలో వడ్డెర ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సజ్జల మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు. బీసీ డిక్లరేషన్ అంటున్న చంద్రబాబు 2014 నుంచి 2019 వరకు ఏం చేశారో చెప్పగలరా? జన్మభూమి కమిటీల పేరుతో ఒక ముఠాను తయారు చేశారు. ఆఖరికి మరుగుదొడ్ల అంశంలో అక్రమాలకు పాల్పడ్డారు. అన్నింటికి మంచి రాజధాని పేరుతో భారీ కుంభకోణం చేశారు. ఇక చాలు అంటూ ప్రజలు 2019లో చంద్రబాబును సాగనంపారు. నాడు 23 మంది ఎమ్మెల్యేలను లాగేసుకున్నప్పటికీ జగన్ నిబ్బరంగా నిలబడ్డారు. బీసీలకు ఏం చేశామో మేం చెప్పుకోగలం. వెనుకబడిన వర్గాలకు సీఎం జగన్ 70 శాతం పదవులు ఇచ్చారు.

## జయహో బీసీ సభలో రామ్మోహన్ నాయుడు పవర్ ఫుల్ స్పీచ్



అమరావతి : మంగళగిరి సమీపంలో నాగార్జున వర్సిటీ వద్ద టీడీపీ-జనసేన జయహో బీసీ సభ ప్రారంభమైంది. టీడీపీ యువ ఎంపీ కింజరావు రామ్మోహన్ నాయుడు ఉద్వేగపూరితంగా ప్రసంగించారు. ప్రతి రోజు ఒక బీసీ సోదరుడు, సోదరీమణి కష్టపడితేనే ఈ దేశం ముందుకు నడుస్తుందని అన్నారు. బట్ట పరిశుభ్రం చేయాలన్నా బీసీ... జుట్టు సరిచేయాలన్నా బీసీ... గుడి తలువులు తెరవాలన్నా బీసీ... బడిలో పాఠాలు చెప్పాలన్నా బీసీ... పొలం దున్నాలన్నా బీసీ... బలంతో బస్తా మోసే కళాసీ బీసీ... పంచభూతాలన్నింటి సాయంతో వృత్తులను ముందుకు నడుస్తున్నది బీసీలు అని వివరించారు. అలాంటి బీసీలం స్వాతంత్ర్యం వచ్చాక ఎంతోమందికి పల్లకీలు మోశాం... అలాంటి బీసీలను మొట్టమొదట పల్లకీ ఎక్కించింది విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారక రామారావు అని రామ్మోహన్ నాయుడు తెలిపారు. 1982లో ఏపీలో ఎక్కడ ఏ కులం ఉందో తెలియదు, ఎక్కడ బీసీలు ఉంటున్నారో తెలియదు... అటువంటి వారిని వెదికి వెదికి అటు పార్లమెంటుకు, ఇటు అసెంబ్లీకి పంపించిన ఘనత టీడీపీది. ఈ రోజు రామ్మోహన్ నాయుడు ఒక బీసీగా రెండు పర్యాయాలు పార్లమెంటుకు వెళ్లాడంటే అందుకు మొట్టమొదటి వునాది కింజరావు ఎర్రన్నాయుడు వద్ద పడింది... ఆ వునాది వేసింది స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు. బడుగు బలహీన వర్గాల వారికి కూడా అవకాశాలు కల్పిస్తూ తెలుగుదేశం పార్టీ ముందుకు నడిపిస్తోంది. బీసీల కోసం చంద్రబాబునాయుడు ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. 2014 నుంచి 2019 వరకు విద్య పరంగా, ఉపాధి పరంగా కోట్ల రూపాయలతో అనేక పథకాలు తీసుకువచ్చారు. విదేశీ విద్య పథకం ద్వారా బీసీ కుటుంబాల వారు విదేశాల్లో చదువుకోవాలనుకుంటే ఆ అవకాశం చంద్రబాబు కల్పించారు. సుమారు రూ.3,700 కోట్ల మేర బీసీ కార్పొరేషన్ల ద్వారా లోన్లు అందించి, మనం ఎవరైనా ఆర్థికంగా బలపడాలి అనుకుంటే ఆ అవకాశం చంద్రబాబు కల్పించారు. ఆదరణ, తదితర పథకాలతో బీసీలకు చేయూతనిచ్చింది చంద్రబాబే. కానీ, ఒక్క అవకాశం అంటూ 2019లో ఈ దుర్మార్గుడు జగన్ అధికారంలోకి వచ్చాక అత్యధికంగా నష్టపోయింది బీసీలే. ఇవాళ బీసీలకు దేంట్లోనైనా న్యాయం జరుగుతోందా అనేది మనమందరం పరిశీలించుకోవాలి. రూ.74 వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులను కూడా దారిమళ్లించిన దుర్మార్గుడు ఈ జగన్ మోహన్ రెడ్డి. బీసీలకు ఉద్దేశించిన అనేక పథకాలను ఆపేశాడు.

మాట్లాడడానికి, వినికిడి అవినాభావ సంబంధముంది. చెవులు వినిపిస్తేనే మాటలు వస్తాయి. మనకు వినిపించే శబ్దాలు మెదడులోకి వెళ్లి నిక్షిప్తం అవుతాయి. ఆయా మాటలను వినటం, వాటిని అనుకరించటం ద్వారానే మాటలు నేర్చుకుంటామనే సంగతి చాలామందికి తెలియదు. పుట్టిన వెంటనే ఏడుపుతో పాటు చుట్టుపక్కల శబ్దాలనూ వినటం జరుగుతుంది. తద్వారా పరిసరాలను, ప్రపంచాన్ని అర్థం చేసుకోవటం మొదలెడతాం. తల్లి మాటకు మనసు ఉప్పొంగినా, తండ్రి మాటకు ఒళ్లు పులకించినా అంతా వినికిడి ద్వారానే. మాటలు రావటానికి వినికిడి అత్యంత కీలకం. అన్నింటికీ వినికిడే మూలం. వినికిడి లేకపోతే జీవితమే నిశ్శబ్దంగా మారిపోతుంది. దీన్ని సకాలంలో గుర్తించలేకపోవటం మూలంగానే ఎంతోమంది చెవిటి-మూగ పిల్లలుగా మిగిలిపోతుండటం విషాదం. పిల్లలు తల్లి కడుపులో ఉండగానే 16 వారాల గర్భం సమయంలోనే శబ్దాలను వినగలుగుతారు. పుట్టిన వెంటనే తల్లి గొంతును గుర్తించగలుగుతారు కూడా. అయితే కొందరు పిల్లలకు పుట్టుకతోనే వినికిడి లోపం ఉంటుంది. కొందరికి మాటలు వచ్చిన తర్వాత రకరకాల సమస్యలతో వినికిడి దెబ్బతినొచ్చు. దురదృష్టవశాత్తు మనదేశంలో ప్రతి వెయ్యి శిశువుల్లో 5-6 మంది వినికిడి లోపంతో పుడుతున్నారని, వీరిలో తీవ్ర వినికిడి లోపం గలవారు 1-2 మంది ఉంటున్నారని అంచనా. గర్భిణులు వేసుకొనే కొన్నిరకాల యాంటీబయోటిక్ మందుల తోనూ పిల్లల్లో వినికిడి లోపం తలెత్తొచ్చు. పుట్టిన వెంటనే ఏడ్వకపోవటం వల్ల మెదడుకు తగినంత ఆక్సిజన్ అందక మాటలు, వినికిడికి సంబంధించిన భాగాలు దెబ్బతిన వచ్చు. వినికిడి లోపానికి దారితీయొచ్చు.ప్రపంచ ఆరోగ్యసంస్థ అంచనా ప్రకారం- ప్రపంచవ్యాప్తంగా 46.6 కోట్ల మంది పిల్లలు, పెద్దలు, 110 కోట్లమంది యువత వినికిడి లోపంతో బాధపడుతున్నారు. దీంతో ఎంతోమంది శారీరకంగా, మానసికంగా, సామాజికంగా ఇబ్బందులకు

## వినికిడి పట్ల అవగాహన అవసరం

గురవుతున్నారు. వినికిడి లోపాన్ని సరిదిద్దటానికి ఇప్పుడు మంచి చికిత్సలు, సాధనాలు అందుబాటులో ఉంటున్నాయి. సరైన సమయంలో గుర్తించి చికిత్స తీసుకుంటే చాలావరకు ఇబ్బందుల పాలు కాకుండా చూసుకోవచ్చు. అందువల్ల వినికిడి లోపం గురించి తెలుసుకొని ఉండటం, అవగాహన కలిగుండటం ప్రతి ఒక్కరి బాధ్యత. పుట్టిన వెంటనే శ్రవణ పరీక్ష చేయటం ద్వారా సమస్యను ముందే గుర్తించే వీలుంది. అవసరమైన చికిత్స చేయటానికి వీలుంటుంది. ప్రతి శిశువుకూ పుట్టిన వెంటనే వినికిడి పరీక్ష చేయించాలి. ప్రతి బిడ్డకూ పుట్టగానే ఆటోఎకోస్టిక్ ఎమిషన్ పరీక్ష చేసి, వినికిడి సామర్థ్యాన్ని గుర్తించటం తప్పనిసరి. సమస్య 30 డెసిబెల్స్ కన్నా ఎక్కువ ఉంటే వినికిడిలోపం ముప్పు ఉందనే అర్థం. ఇలాంటి వారికి బ్రెయిన్‌స్టెమ్ ఎవకోడ్ రెస్పాన్స్ ఆడియోమెట్రీ (బెరా) పరీక్ష ద్వారా వినికిడి లోపం ఎంత ఉందని తెలుసుకోవాల్సి ఉంటుంది. తీవ్రతను బట్టి చికిత్స తీరు తెన్నులను నిర్ధారిస్తారు.. వినికిడి లోపాన్ని ముందే గుర్తించి వినికిడి సాధనాలను, కాక్లియార్ ఇంప్లాంట్లను అమర్చగలిగితే వీరిని అందరి పిల్లలా ఎదిగేలా చేయొచ్చు చక్కటి జీవితాన్ని అందించవచ్చు.వినికిడి లోపం ఒక మాదిరిగా ఉన్న పిల్లలకు వినికిడి సాధనాలు బాగా ఉపయోగ పడతాయి. ఇవి శబ్దాలు పెద్దగా వినిపించేలా చేస్తాయి. దీంతో బాగా వినిపిస్తుంది. అనంతరం పిల్లలకు స్పీచ్ థెరపీ చేయటం ద్వారా మాటలు బాగా వచ్చేలా చేయొచ్చు సమస్యను ఎంత త్వరగా గుర్తించి చికిత్స చేస్తే అంత త్వరగా మాటలు వస్తాయి. తీవ్రం, మరీ తీవ్ర సమస్య గలవారికి కాక్లియార్ ఇంప్లాంట్‌ను అమర్చాల్సి ఉంటుంది. వీరికి ఆడిటరీ వెర్బల్ థెరపీ కూడా అవసరం. శబ్దాలు వినిపించటం, అవి మెదడులో నిక్షిప్తమయ్యేలా చూడటం, తిరిగి మాట్లాడేలా చేయటం దీనిలోని ముఖ్యాంశం. దీన్ని కూడా వీలైనంత త్వరగానే చేయాలి. ఆలస్యమైనకొద్దీ మాటల స్పష్టత దెబ్బతినే ప్రమాదముంది. పెద్దవారిలో ఒక మాదిరి నుంచి మధ్యస్థంగా వినికిడి లోపం ఉన్న వారికి వినికిడి సాధనాలు బాగా ఉపయోగ పడతాయి. తీవ్రం నుంచి మరీ తీవ్ర వినికిడిలోపం గలవారికి కాక్లియార్ ఇంప్లాంట్ సర్జరీ ద్వారా వినగలిగేలా చేయవచ్చు. వయసుతో పాటు వచ్చే మార్పుల్లో ఎలాంటి తేడా కనిపించినా వినికిడి లోపాన్ని అనుమానించాల్సి ఉంటుంది. మళ్లీ మళ్లీ చెప్పమని అడుగుతుండటం, టీవీ సౌండ్ పెంచుతుండటం, చదువులో వెనకబడిపోతుండటం, ప్రవర్తన సమస్యలు కనిపిస్తుండటం, చెవిలో చీము కారుతుండటం, చెవి నొప్పితో జ్వరం వంటివి ఉన్నా వినికిడి లోపాన్ని అనుమానించాలి. వయసుతో పాటు వచ్చే చెవుడు (ప్రెస్‌బయోసిస్) 50, 55 ఏళ్ల వయసులో మొదలవుతుంటుంది. వీరికి మంద్ర స్వరాలు (లో టోన్స్) బాగానే వినిపిస్తాయి గానీ ఉచ్చ స్వరాలు (హై టోన్స్) సరిగా వినిపించవు. ప్రశాంత వాతావరణంలో మాటలు బాగానే వినిపిస్తాయి. చుట్టుపక్కల చప్పుళ్లు ఉన్నప్పుడు ఇబ్బంది పడతారు. మాటలు సరిగా వినిపించవు. టీవీ సౌండ్ పెద్దగా పెడుతుంటారు.. కొంచెం దూరం నుంచి కూడా పిలిస్తే పలకలేరు. ఇది కుటుంబ సభ్యులకు ఎక్కువగా ఇబ్బంది కలిగిస్తుంది. దీనికి మందులంటూ ఏవీ ఉండదు. సమస్య తీవ్రంగా ఉంటే వినికిడి సాధనాలు వాడుకోవాల్సి ఉంటుంది. సమస్య మరీ తీవ్రమైతే కాక్లియర్ ఇంప్లాంట్ అమర్చాల్సి ఉంటుంది. చెవిలో చీము, కర్ణభేరికి రంధ్రం పడటం మూలంగా వినికిడి లోపం రావచ్చు .సాయుధ దళాలు, గని కార్మికులు, పోలీసు సిబ్బంది వంటి వారికి ఇలాంటి లోపం రావొచ్చు. ఇది పూర్తిగా నివారించుకో దగిన సమస్య. చెవిలో నూనె వంటివేమీ పోయొద్దు. చెవిలోంచి చీము, నీరు వంటివి వస్తుంటే నిర్లక్ష్యం చేయొద్దు. పనిచేసే చోట, చుట్టుపక్కల పెద్ద శబ్దాలు లేకుండా చూసుకోవాలి. పెద్ద శబ్దాలు వచ్చే చోట పనిచేసే వారు చెవులకు మఫ్స్ ధరించాలి. వినికిడిలోపం ఎక్కువగా గలవారికి వినికిడి సాధనాలు వాడుకోవాల్సి ఉంటుంది. ఎక్కువసేపు డీజేలు, పెద్ద వాల్యూమ్ సంగీతం వంటివి వినవద్దు. ఇయర్ ఫోన్స్ వాడకంతో వినికిడి శక్తి కోల్పోయే ప్రమాదమున్నది. ఒక్క వినికిడి లోపమే కాదు, మానసిక ఇబ్బందులు, అసహనం, జ్ఞాపకశక్తి కోల్పోవడం, నిద్రలేమి, తలనొప్పి వంటి అనేక సమస్యల బారిన పడుతున్నట్లు సర్వేల్లో తేలుతున్నది. భారత ప్రభుత్వం 2000 ఫిబ్రవరి 14న శబ్ద కాలుష్యం (నిబంధనలు- నియంత్రణ) చట్టం తీసుకు వచ్చింది. దాని ప్రకారం పారిశ్రామిక ప్రాంతాల్లో పగటిపూట 75 డెసిబుల్స్, రాత్రి సమయాల్లో 70 డెసిబుల్స్ పరిమితి లోపే శబ్దం ఉండాలి. వాణిజ్య ప్రాంతాల్లో పగటిపూట 65 డీబీ, రాత్రి 55 డీబీకి మించిన శబ్దం ఉండరాదు. నివాస ప్రాంతాల్లో పగలు 55 డీబీ, రాత్రి 45 డీబీ పరిమితిలోపే శబ్దాలు ఉండాలి. నిశబ్ద ప్రాంతాల్లో పగలు 50డీబీ, రాత్రి 40డీబీ పరిమితి ఉండాలి. వైద్యశాలలు, విద్యా సంస్థలు, న్యాయ స్థానాల వద్ద వాటికి వంద మీటర్ల దూరం వరకూ నిశ్శబ్ద జోన్లుగా ప్రభుత్వం తీర్మానించింది. ఇది కచ్చితంగా అమలు చేసే చర్యలు తీసుకోవాలి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :

suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# తెలుగు రాష్ట్రాల నుండి ఓబీసీ ముఖ్యమంత్రులు ఎందుకు కాలేక పోయారు?

టి. చిరంజీవులు (ఐఏఎస్ రిటైర్డ్)
98490 58266

■ కులాల, సామాజిక, ఆర్థిక సర్వే లతో ఒరిగింది శూన్యం ■ ఓబీసీ కుల గణన చేస్తానని హామీ ఇచ్చి వెనక్కి తగ్గిన బిజేపి ■ 10% ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ సరే... 50 శాతం రిజర్వేషన్ నిబంధనలు సడలించరా? ■ ఓబీసీలకు వారి జనాభా నిష్పత్తిలో సీట్లు ఇవ్వని పార్టీలు ■ భూసంస్కరణల అమలు వైఫల్యం వల్లే కొత్త సమస్యలు

ప్రస్తుతం దేశంలో ఎన్నికల వేడి రాజుకుంది. 18వ లోకసభ ఎన్నికలు ఏప్రిల్/మే నెలలో జరగనున్నాయి. ఇప్పుడు అన్ని రాజకీయ పార్టీలు వివిధ వాగ్దానాలు చేస్తూ ఓబీసీల (రాష్ట్ర ప్రభుత్వంలో బీసీలు మాత్రమే) ఓట్లను ఎలా ఆకర్షించాలి అనే ప్రణాళికలతో బిజీగా ఉన్నాయి. అందులో ఒకటి ఓబీసీ కుల గణన, ఒక రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పార్లమెంట్ వేదికగా ఓబీసీ కులాల గణన చేస్తామని హామీ ఇచ్చి, ఆ తర్వాత యూ టర్న్ తీసుకుని నిరర్థకంగా రూ. 5000 కోట్లు ఖర్చు చేసి కులాల సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహించింది. దీని వలన ఒనగూరిన ఫలితం శూన్యం, మళ్ళీ ఇప్పుడు తాము అధికారంలోకి వస్తే ఓబీసీ కులాల గణన చేస్తామని మరోసారి హామీ ఇస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఓబీసీ కుల గణన చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఆ హామీని మరిచిపోయి ఇప్పుడు సాధ్యం కాదు అంటుంది. వారు తమ సొంత అగ్రవర్ణ కులాల వారికి 10% ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ని కోరుకున్నప్పుడు వెంటనే అమలు చేశారు. మరియు 50% రిజర్వేషన్ల సీలింగుని సడలించడం ద్వారా న్యాయస్థానాలు కూడా వారి నిర్ణయాన్ని సమర్థించాయి.

ఓబీసీ కుల గణన నేడు దేశంలో అత్యంత చర్చనీయాంశంగా మారింది. రాజకీయ పార్టీలు అనేక వాగ్దానాలు చేస్తున్నాయి. “గెలుపు గుర్రాలకు” మాత్రమే టిక్కెట్ల పేరుతో ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఓబీసీలకు వారి జనాభా నిష్పత్తిలో సీట్లు ఇవ్వడం లేదు.

మండల్ కమిషన్ నివేదిక ప్రకారం, ఓబీసీలు మొత్తం జనాభాలో దాదాపు 52% ఉన్నారు, తెలంగాణ రాష్ట్రంలో అనధికారిక లెక్కల ప్రకారం 56 శాతం బీసీలున్నారు. అయితే పాలనలో వారి ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉంది. 1980లో మండల్ కమిషన్ సిఫార్సు చేసినప్పటికీ, ఓబీసీలకు 1993 వరకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్లు లభించలేదు. 2006లో 96వ రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు అమలయ్యాయి. చట్ట సభల్లో బీసీ లకు రాజకీయ రిజర్వేషన్లు లేవు. ఎస్సి, ఎస్టీ వలె రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడం వలన చట్ట సభల్లో బీసీల ఉనికి నామమాత్రంగా మారింది.

తెలంగాణలో రాష్ట్ర అసెంబ్లీలో బీసీల సంఖ్య చాలా తక్కువగా ఉంది. స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్ళు గడిచిన బీసీ వర్గాల నుండి ముఖ్యమంత్రులు లేరు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సిల నుండి ఒక ముఖ్యమంత్రి అయ్యాడు కానీ 52% ఉన్న ఓబీసీ జనాభాకు ఆ అవకాశం దక్క లేదు. ఈరోజు దేశంలో ఏపీ, తెలంగాణ మినహా దాదాపు అన్ని రాష్ట్రాలు ఓబీసీ ముఖ్యమంత్రులను చూశాయి. ప్రస్తుతం 7 ప్రధాన రాష్ట్రాల్లో ఓబీసీ ముఖ్యమంత్రులు ఉన్నారు. ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, బీహార్ వంటి రాష్ట్రాలలో బీసీ ముఖ్యమంత్రులు ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 16 మంది ముఖ్యమంత్రులుగా చేసారు. వారిలో 9 మంది రెడ్లు, ముగ్గురు కమ్మలు, 1 వెలమ, 1 బ్రాహ్మణ, 1 వైశ్య, 1 ఎస్సీ, ఇక పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంలో 1 బ్రాహ్మణ, ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో 1 వెలమ, 1 రెడ్డి, అలాగే ఆంధ్ర ప్రదేశ్ రాష్టంలో 1 కమ్మ, 1 రెడ్డి, అలాగు ఏపీ రాష్ట్ర శాసనసభకు

| క్ర. సం. | ఎన్నికల సంవత్సరం | సీట్ల సంఖ్య | రెడ్డి | వెలమ | కమ్మ | బ్రాహ్మణులు | వైశ్య | ఎస్సీ | ST | మైనారిటీ | OBC | ఇతరులు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 1952 | 102 | 25 | 4 | 2 | 31 | 1 (మార్వాడీ) | 19 | 2 | 8 | 9 | 1 (రాజు) |
| 2 | 1957 | 106 | 31 | 6 | 2 | 27 | 2 | 19 | 2 | 7 | 9 | 1 రాజులు |
| 3 | 1962 | 106 | 39 | 8 | 2 | 15 | 3 | 18 | 2 | 7 | 11 | 1 పార్సీ |
| 4 | 1967 | 101 | 37 | 8 | 4 | 8 | 1+1(మార్వాడీ) | 17 | 4 | 7 | 13 | 1 రాజులు |
| 5 | 1972 | 101 | 29 | 8 | 5 | 11 | 1 | 17 | 4 | 7 | 19 | |
| 6 | 1978 | 107 | 31 | 7 | 6 | 4 | 2 | 17 | 7 | 5 | 28 | |
| 7 | 1983 | 107 | 34 | 8 | 8 | 7 | 1 | 17 | 9 | 8 | 15 | |
| 8 | 1985 | 107 | 35 | 10 | 8 | 6 | 3 | 17 | 7 | 7 | 14 | |
| 9 | 1989 | 107 | 39 | 14 | 4 | 4 | 1 | 17 | 8 | 6 | 14 | |
| 10 | 1994 | 107 | 35 | 12 | 6 | 3 | 1 | 17 | 8 | 5 | 20 | |
| 11 | 1999 | 107 | 32 | 11 | 4 | 2 | 1+1(మార్వాడీ) | 17 | 9 | 7 | 23 | |
| 12 | 2004 | 107 | 44 | 10 | 3 | 2 | 0 | 17 | 8 | 6 | 17 | |
| 13 | 2009 | 119 | 41 | 10 | 5 | 2 | 0 | 19 | 12 | 7 | 23 | |
| 14 | 2014 | 119 | 42 | 10 | 5 | 2 | 1 | 19 | 12 | 8 | 20 | |
| 15 | 2018 | 119 | 39 | 10 | 5 | 2 | 1 | 19 | 12 | 8 | 23 | |
| 16 | 2023 | 119 | 43 | 13 | 4 | 1 | 1 | 19 | 12 | 7 | 19 | |



ఎన్నికలు జరగబోతున్న తరుణంలో కమ్మ, రెడ్డి కులాల మధ్య మాత్రమే పోటీ జరగబోతోంది. ఇంకెన్నాళ్లు సిఎం పీఠం కోసం బిసీలు వేచి చూడాలన్నది అర్థం కాని ప్రశ్న. గత 76 ఏళ్లలో తెలంగాణ ప్రాంతంలో రాష్ట్ర అసెంబ్లీకి 16 సార్లు ఎన్నికలు జరిగినాయి. చాలా మంది కొత్త తరం కమ్యూనిటీ నాయకులు తమ మనుగడ కోసం జాతీయ పార్టీలతో పొత్తుపెట్టుకుని వారి పాట పాడుతున్నారు.. ఓబీసీల మధ్య ఐక్యత లేకపోవడంతో అగ్రవర్ణ కులాల రాజకీయ నాయకులు వారిని సాధనాలుగా మలచుకుని, వారిని ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారు.

**బీసీలలో అనైక్యతకు గల కారణాలు:**

**ఏ) చారిత్రక కారణాలు:**

నిజాం రాష్ట్రంలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు అత్యంత నిరాదరణకు, దోపిడికి, అణచివేతకు గురయ్యారు. ఓబీసీ కులాలు శతాబ్దాల పాటు అనేక రకాల నిర్దాక్షిణ్యంగా దోపిడీకి గురయ్యారు అమానవీయ దయనీయ పరిస్థితుల్లో జీవించారు. 1944 నుండి 1948 వరకు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సామాన్య ప్రజలచే నిజాం పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరిగింది, 1948 సెప్టెంబర్ 17వ తేదీన భారత యూనియన్లో హైదరాబాద్ సంస్థానం విలీనం చేయడం జరిగింది. కమ్యూనిస్టులు 'కుల నిర్మూలన కంటే వర్గపోరాటానికి ఎక్కువ ఆసక్తి చూపించారు. వారి నాయకత్వంలో కూడా చాలా మంది నాయకులు అగ్ర కులాల నుండి మాత్రమే వచ్చారు. హైదరాబాద్ రాష్ట్రం 1948లో నిజాం అణచివేత పాలన నుండి విముక్తి పొందినప్పటికీ, నేటి వరకు అణగారిన కులాల ప్రజలకు ఆ భూస్వామ్య ప్రభువుల బారి నుండి/విముక్తి లభించలేదు. తరతరాల పేదరికం మరియు బానిస మనస్తత్వం కారణంగా వివిధ ఓబీసీ కులాలు ఐక్యం కాలేక పోతున్నాయి

బి) ప్రాంతీయవాదం: ఆంధ్ర రాష్ట్రంలో తెలంగాణను విలీనం చేయడం ద్వారా భాషా ప్రాతిపదికన 1956లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. ఈ విలీనంను తెలంగాణ ప్రజలు వ్యతిరేకించారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం మూలంగా ఓబిసి వాదము మరుగున పడింది.

సి. ద్రవిడ తరహా ఉద్యమాలు లేకపోవడం: తమిళనాడులో గొప్ప ద్రావిడ ఉద్యమాలు ఉన్నాయి. పెరియార్, సి. అన్నాదురై, పి.త్యాగరాయ చెట్టి వంటి ప్రముఖులు అణగారిన వర్గాల ప్రజల ఆత్మగౌరవం కోసం ఈ ఉద్యమాలను నడిపారు. తెలుగు రాష్ట్రాల్లో అణగారిన వర్గాలకు విముక్తి కల్పించి, వారిని సంఘటితం చేసేందుకు ఇలాంటి ద్రవిడ తరహా ఉద్యమాలు లేవు. ఈ ఉద్యమాల కారణంగా తమిళనాడులో ప్రభుత్వ ఉద్యోగాలు మరియు విద్య రెండింటిలో 69% రిజర్వేషన్లు కలిగి ఉంది. అనేక మంది ఓబీసీ ముఖ్యమంత్రులు అయ్యారు.

డి) సోషలిస్టు ఉద్యమాలు లేకపోవడం: ఎమర్జెన్సీ తర్వాత మరియు 1980ల ప్రారంభంలో దేశవ్యాప్తంగా ప్రాంతీయ పార్టీలు ఆవిర్భవించాయి. జయ ప్రకాష్ నారాయణ, రామ్ మనోహర్ లోహియా వంటి సోషలిస్టుల ప్రభావంతో బీహార్, ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఒబిసిలు ముఖ్య నాయకులుగా ఎదిగి ముఖ్యమంత్రులు అయ్యారు. వారి నాయకత్వంలో ప్రాంతీయ పార్టీలు ఉనికిలోకి వచ్చాయి. కాన్సీరామ్ దళితులకు మరియు ములాయం సింగ్ యాదవ్, లాలూ ప్రసాద్ యాదవ్ ఓబీసీ కమ్యూనిటీలకు మాస్ లీడర్లుగా ఎదిగారు.

మండల్ కమీషన్ నివేదిక అమలు కోసం డిమాండ్ ఊపందుకుంది, ఓబీసీ ప్రజ ఉద్యమాల ఒత్తిడి కారణంగా కనీసం పాక్షికంగానైన మండల్ కమిషన్ నివేదిక అమలు అయింది.

ఇ. తెలుగుదేశం పార్టీ ఏర్పాటు: 1982లో తెలుగువారి ఆత్మగౌరవమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి 1983లో అధికారంలోకి వచ్చారు నందమూరి తారక రామారావు గారు. అనేక ఓబీసీ సంఘాల నాయకులు పార్టీలో చేరారు కానీ ఇక్కడ కూడా ఓబీసీలకు తగిన ప్రాతినిధ్యం లభించలేదు. నిజానికి వారి పాలనలో వారి స్వంత కుల ప్రజలు మరియు ఇతర అగ్రవర్ణాల వారు సింహభాగం లబ్ది పొందారు. అనేది పై పట్టిక ద్వారా ఇది సుస్పష్టం,

ఎఫ్ . నక్సలిజం - మావోయిజం: భూసంస్కరణల అమలులో వైఫల్యం, 1965 నుండి 1969 మధ్య మొదటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం వైఫల్యం, తీవ్రమైన నిరుద్యోగం, ప్రజలలో నిరాశ, ప్రజా జీవితాలలో ఎటువంటి మార్పు లేకపోవడం ఈ ఉద్యమానికి దారితీసింది.. 1980 నుండి 2010 వరకు, ఓబిసి, ఎస్సి, ఎస్టి ల కు చెందిన అనేక మంది యువకులు ఈ ఉద్యమంలో చేరి తమ ప్రాణాలను సైతం అర్పించారు. అయితే దీని వల్ల బలహీన వర్గాలకు అధికార బదలాయింపు జరగలేదు. ఈ పోరాటాల వలన బీసీ వాదం మరుగున పడింది.

జి. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం: 2001 నుండి, సమాజంలోని అన్ని వర్గాల (సకల జనులు) భాగస్వామ్యంతో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం కొత్త ఉత్సాహంతో, స్ఫూర్తితో తెరపైకి వచ్చింది. చాలా మంది ఓబీసీ యువకులు జీవితాలను త్యాగం చేసారు (శ్రీకాంతా చారి, నల్ల పరంధాములు, సిరిపురం యాదయ్య మొదలైనవారు) ఓబీసీల జీవితాలు కొత్త రాష్ట్రం ఏర్పడితే బాగుపడతాయని, సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం జరుగుతుందని ఆశించి ప్రాణత్యాగం చేశారు. దశాబ్దం క్రితమే 2014లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైనా వారి ఆశలు అడియాసలయ్యాయి, మరోసారి నిరాశే మిగిలింది.

**3) ప్రాంతీయ పార్టీల సుదీర్ఘ పాలన:**

ప్రాంతీయ పార్టీల ఆవిర్భావం ముఖ్యంగా తెలుగుదేశం మరియు భారత రాష్ట్ర సమితి అగ్రవర్ణాల ప్రజల నాయకత్వంలో కొనసాగిన సుదీర్ఘ పాలన ఓబీసీ ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేసింది. ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం 1983 నుండి 1989 వరకు మరియు1994 నుండి 2004 వరకు (మొత్తం 16 సంవత్సరాలు) తరువాత భారత రాష్ట్ర సమితి 2014 నుండి 2024 వరకు (మొత్తం 10 సంవత్సరాలు) పాలించింది. ఇవి కుటుంబ ఆధారిత పార్టీలు కాబట్టి, వారి కుటుంబ సభ్యులను దాటి మరొకరు ముఖ్యమంత్రి కావడం అసాధ్యం. బీసీ నాయకులు వారి స్వంత మనుగడ కోసం ఈ పార్టీలకు మద్దతు ఇచ్చారు. కొంత మంది ఓబీసీ నాయకులు స్థాపించి నడిపిన పార్టీలు ఎటువంటి ప్రభావం చూపలేకపోయాయి మరియు అనతికాలంలోనే కనుమరుగు అయ్యాయి

4) 3 'ఎం' ల పెరుగుదల: 1990 నుండి రాజకీయాలలో మూడు ప్రధాన శక్తులు డబ్బు (మనీ), కండ (మజిల్), మరియు మీడియా (మీడియా) పాత్ర గణనీయంగా పెరిగింది మరియు ఎన్నికలలో గెలవడానికి పైన పేర్కొన్నవి తప్పనిసరిగా మారింది. ఇవి లేని ఓబీసీలు మరింత బలహీనంగా మారారు. మరియు వారి సీట్ల శాతాన్ని వేగంగా కోల్పోవడానికి ఇదో పెద్ద అడ్డంకిగా మారింది. రాజకీయాలు, డబ్బు మరియు నేరాలు కలగలిసి పోయినాయి. ఇలాంటి తరుణంలో న్యాయ వ్యవస్థ ద్వారా కేసులు వేసి పోరాడేందుకు కావలసిన డబ్బు లేదు. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా కేవలం అగ్ర కులస్థుల చేతుల్లో ఉంది. జనాదరణ పొందిన ఓబీసీ రాజకీయ నాయకులు చాలా వరకు చిన్న సమస్యల కారణంగా అగ్రకుల మీడియా ద్వారా నిందారోపణలు చేసి వారి ఎదుగుదలను అడ్డుకున్నారు. సోషల్ మీడియా రోజురోజుకు పెరుగుతోంది, కానీ సామూహిక నిరక్షరాస్యత మరియు అజ్ఞానం కారణంగా ఓబీసీలు ఈ మాధ్యమాన్ని ఎంత శక్తి వంతముగ ఉపయోగించుకుంటారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న.

(మిగతా రేపటి సంచికలో)


# ఐక్య రాజ్య సమితి వ్యవహారశైలిపై భారత్ ఆక్షేపణ

యేచన్ చంద్ర శేఖర్
8885050822

■ అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడడానికి సమితి ఏర్పాటు ■ ఆర్థిక, సామాజిక , మానవతా సమస్యలపై దేశాల నడుమ సహకారానికి యత్నం ■ సమితి లో 193 సభ్య దేశాలకు జనరల్ అసెంబ్లీలో ప్రాతినిధ్యం ■ “ఓపెన్ హ్యామ్ అంతర్జాతీయ న్యాయ సూత్రం” ప్రకారం శాశ్వత సభ్యత్వం ■ వార్షిక సమావేశంలో ఏడాది కాల పరిమితి గల అధ్యక్ష పదవికి అభ్యర్థి ఎన్నిక ■ ప్రపంచంలో ఐదవ ఆర్థిక దేశంగా భారత్ ఎదగడాన్ని ఓర్వలేని చైనా

మొదటి ప్రపంచ యుద్ధం అనంతరం ఏర్పడిన సంస్థ లీగ్ ఆఫ్ నేషన్స్ కు కొనసాగింపుగా 1945 లో రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత, అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడడానికి, ఆర్థిక, సామాజిక మరియు మానవతా సమస్యలపై దేశాల మధ్య సహకారాన్ని సాధించే ప్రయత్నంలో భాగంగా ఐక్య రాజ్య సమితి స్థాపించబడింది. ఐక్యరాజ్యసమితి చార్టర్ క్రింద జనవరి 17, 1946న స్థాపించబడిన ఆరు ప్రధాన విభాగాలలో ఒకటైన “భద్రతా మండలి” లో ఐదు శాశ్వత సభ్య దేశాలైన అమెరికా, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్, చైనా మరియు ఫ్రాన్స్ లు “వీటో” అధికారం కలిగి ఉండగా రొటేషన్ పద్ధతిలో రెండు సంవత్సరాల కాల పరిమితితో ఎంపిక కాబడే మరో 10 దేశాలు అశాశ్వత సభ్య దేశాలుగా ఉంటాయి. లండన్‌లోని చర్చ్ హౌస్, వెస్ట్ మినిస్టర్ లో తొలి సమావేశం తరువాత అమెరికా లోని న్యూయార్క్ లో ఐక్య రాజ్య సమితి శాశ్వత కార్యాలయం ఏర్పాటయ్యింది. ఆరు విభాగాలలోనే మరొకటైన “జనరల్ అసెంబ్లీ” అనేది ఐక్య రాజ్య సమితి యొక్క ప్రధాన విధాన రూపకల్పన సంస్థ. సమితి లోని మొత్తం 193 సభ్య దేశాలు జనరల్ అసెంబ్లీలో ప్రాతినిధ్యం వహిస్తాయి. ప్రతి సంవత్సరం సెప్టెంబరులో న్యూయార్క్‌లో జరిగే జనరల్ అసెంబ్లీ వార్షిక సమావేశాలకు అనేక మంది దేశాధినేతలు హాజరై ప్రసంగిస్తారు. శాంతి భద్రతలు, కొత్త సభ్యుల ప్రవేశం మరియు బడ్జెట్ విషయాల వంటి ముఖ్యమైన విధానపరమైన నిర్ణయాలకు సాధారణ అసెంబ్లీలో మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం. ఇతర అంశాలపై సాధారణ మెజారిటీతో నిర్ణయాలు తీసుకోబడతాయి. జనరల్ అసెంబ్లీ వార్షిక సమావేశంలో ఒక సంవత్సరం పాటు కాల పరిమితి గల అధ్యక్ష పదవికి అభ్యర్థిని ఎన్నుకుంటారు.

**శాశ్వత సభ్యత్వం:** రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత వాటి ప్రాముఖ్యత ఆధారంగా కొన్నిసార్లు పి5గా పిలువబడే ఐదు దేశా లకు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం మంజూరు చేయబడింది. భద్రతా మండలిలో ఇతర సభ్యులకు లేని “వీటో విశేష అధికారం” శాశ్వత సభ్యులకు సంక్రమింపబడింది. ఐక్య రాజ్య సమితి యొక్క “ఓపెన్ హ్యామ్ అంతర్జాతీయ న్యాయ సూత్రం” ప్రకారం, రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత వాటి ప్రాముఖ్యత ఆధారంగా కొన్నిసార్లు పి5 గా పిలువబడే ఐదు దేశాలకు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం మంజూరు చేయబడింది. 1945 నాటి పరిస్థితుల ఆధారంగా “శాశ్వత సభ్యత్వం” కట్టబెట్టిన ఐదు దేశాలతోనే భద్రతా మండలి వ్యవహారాలను కొనసాగిస్తూ ప్రపంచంలోనే ఐదవ ఆర్థిక వ్యవస్థగా, నూట నలభై కోట్ల పై చిలుకు జనాభాతో అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా పరిఢవిల్లుతున్న భారతదేశానికి ఇంకా ప్రాతినిధ్యం కల్పించకపోవడం అత్యంత ఆక్షేపణీయం. 1950 లో అమెరికా మరియు 1955 లో భారత్ కు ఐక్య రాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వజూపగా అప్పటి ప్రధాని నెహ్రూ అందుకు నిరాకరించి భారత్ కు పక్కలో బల్లెంలా నిరంతరం కాలు దువ్వే చైనా కు శాశ్వత సభ్యత్వం




కట్టబెట్టేలా సహకరించారన్న అంశం అప్పుడప్పుడు చర్చకు రావడం మనకు తెలుసు. 1986లో రాజీవ్ గాంధీ మరియు భారతదేశాన్ని అణ్వాయుధ దేశంగా మార్చిన తరువాత వాజ్‌పేయిలు ఈ అంశాన్ని ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో లేవనెట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.

**భద్రతా మండలిపై పెల్లుబుకుతున్న అసంతృప్తి:** యు ఎన్ చార్టర్ ప్రకారం అంతర్జాతీయ శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన బాధ్యత ఐక్య రాజ్య సమితి భద్రతా మండలి భుజస్కంధాలపై ఉంది. మండలి లోని ప్రతి సభ్య దేశానికి ఒక ఓటు ఉంటుంది. చార్టర్ ప్రకారం, అన్ని సభ్య దేశాలు కౌన్సిల్ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలి. అంతర్జాతీయంగా శాంతి భద్రతల సమస్య తలెత్తినప్పుడు వాటి ఉనికిని గుర్తించడంలో భద్రతా మండలి ఎల్లప్పుడూ ముందుంటుంది. ఇరు పక్షాలను గుర్తించి శాంతియుత మార్గాల ద్వారా సమస్య పరిష్కరించు కునేందుకు సిఫార్సులను అందిస్తుంది. పరిస్థితులు విషమించిన సందర్భాలలో శాంతి పునరుద్ధరణకు భద్రతా మండలి ఆంక్షలు విధించడంతో పాటు అవసరమైతే తన నేతృత్వంలో పనిచేసే శాంతి భద్రతా బలగాలను వినియోగించి విధ్వంసాన్ని అరికట్టవచ్చు. అయితే అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడే ప్రాథమిక బాధ్యతతో ఏర్పాటైన భద్రతా మండలి సమర్థతపై సంవత్సరం పైగా కొనసాగుతున్న రష్యా-యుక్రెయిన్ యుద్ధం, పాలస్తీనా స్వయంప్రతిపత్తి కోసం ఇజ్రాయిల్-హమాస్ ల మధ్య గాజాలో జరుగుతున్న యుద్ధం, లెబనాన్ స్థావరంగా ఇజ్రాయిల్ పై జరుగుతున్న హెజ్బుల్లా తీవ్రవాద దాడులు, గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు, యెమెన్ లోని హౌతి తీవ్రవాదులు సూయెజ్ కాలువ గుండా ప్రయాణించే సరుకు రవాణా నౌకలపై చేస్తున్న దాడులను అరికట్టడంలో ఐక్య రాజ్య సమితి వైఫల్యంచెందడం, నానాటికీ తీవ్రమవుతున్న ప్రపంచ ఉష్ణోగ్రతలను తగ్గించడానికి చేపట్టాల్సిన కార్యాచరణపై ప్రపంచ దేశాలను ఏకతాటిపై తీసుకురావడంలో చొరవ చూపకపోవడం నేపథ్యంలో సందేహాలు పెల్లుబుకుతున్నాయి. ఏప్రిల్ 2023 నాటికి 120 సభ్య దేశాల నుండి 97 వేల కంటే ఎక్కువ మంది సిబ్బంది ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక కార్యక్రమాలకు సేవలందిస్తుండగా గత 70 సంవత్సరాలలో భారతదేశం రెండు లక్షల సైనిక మరియు పోలీసు సిబ్బందిని అందించింది. నవంబర్ 30, 2023 నాటికి, 6,247 మంది సిబ్బందితో నేపాల్ మరియు 6,197 మంది సైనికులతో బంగ్లాదేశ్ తరువాత 6,073 మంది సిబ్బందితో ప్రపంచవ్యాప్తంగా ఐక్య రాజ్య సమితి శాంతి పరిరక్షక ప్రయత్నాలకు అత్యధిక దళాల సహకారాన్ని అందించిన మూడవ దేశంగా భారత్ నిలిచింది. 1948 నుండి ప్రపంచవ్యాప్తంగా ఐక్య రాజ్య సమితి నిర్వహించిన 71 శాంతి పరిరక్షక కార్యకలాపాలకు గాను 49 లో భారత దళాలు పాల్గొనడం భారత చిత్తశుద్ధికి నిదర్శనం. ఇదిలా ఉంటే, 2019 సంవత్సరాంతంలో చైనాలో ఉనికిలోకి వచ్చిన కరోనా వైరస్ అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలను కుదేలు చేయడంతో పాటు లక్షలాది మందిని పొట్టనబెట్టుకుని ప్రపంచాన్నే వల్లకాడుగా మార్చిన సందర్భంలో సైతం నిర్లిప్త ధోరణి ప్రదర్శించడం, వివిధ దేశాలలో కొనసాగుతున్న విధ్వంసాలను అరికట్టడంలో విఫలం చెందడంపై ఐక్య రాజ్య సమితి భద్రతా మండలిపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలోనే భారత్ తన అసంతృప్తిని వెల్లడించే క్రమంలో భాగంగా ఐక్య రాజ్య సమితికి ప్రతి సంవత్సరం తాను చెల్లించే సొమ్ములో యాభై శాతం కోత విధించడంతో పాటు తన బలగాలలో సైతం యాభై శాతం కోత విధించింది.

**పుంజుకుంటున్న జి-4 దేశాలు:** జపాన్ కొత్త విదేశాంగ మంత్రిగా నియమించబడిన యోకో కమికావాతో సహా జి4 (భారతదేశం, జర్మనీ, జపాన్, బ్రెజిల్) విదేశాంగ మంత్రుల సమావేశం న్యూయార్క్ లో సెప్టెంబర్ 21,2023న న్యూయార్క్‌లోజరిగింది. భద్రతా మండలి లో శాశ్వత సభ్యత్వం కోసం పరస్పరం సహకరించుకుంటున్న ఈ దేశాలు సమావేశం తరువాత చేసిన సంయుక్త ప్రకటనలో “సమకాలీన భౌగోళిక రాజకీయ వాస్తవాలను మెరుగ్గా ప్రతిబింబించేలా భద్రతా మండలి శాశ్వత మరియు అశాశ్వత సభ్యుల సంఖ్యను పెంచడంతో పాటు సమగ్ర సంస్కరణలను చేపట్టాల్సిన తక్షణ తరుణం ఆసన్నమైంది” అని ప్రకటించాయి. నిర్ణీత కాల వ్యవధిలో ఖచ్చితమైన ఫలితాలను సాధించే లక్ష్యంతో రాబోయే జనరల్ అసెంబ్లీలో సమస్యను లేవనెత్తడమే కాక దాని పరిష్కారానికి కూడా కట్టుబడి ఉన్నామని ప్రకటించడం గమనార్హం.

(మిగతా రేపటి సంచికలో)

## వరుస లాభాలకు బ్రేక్

### సెన్సెక్స్ 195, నిఫ్టీ 49 పాయింట్లు చొప్పున నష్టం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల వరుస లాభాలకు బ్రేక్ పడింది. ఇటీవల జీవనకాల గరిష్ఠాల వద్ద ట్రేడయిన సూచీలు.. మదుపరుల అప్రమత్తత కారణంగా నష్టాలు ఎదుర్కొన్నాయి. వడ్డీ రేట్లపై అమెరికా ఫెడ్ చీఫ్ జెరోమ్పావెల్ కాంగ్రెస్ ముందు కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది. వచ్చే వారం అమెరికా జాబ్ డేటా రానుంది. ఈక్రమంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. దీంతో అంతర్జాతీయ మార్కెట్లు సహా దేశీయ మార్కెట్ సూచీలూ నష్టాలు చవిచూశాయి. సెన్సెక్స్ ఉదయం 73,767 వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. చివరికి 195.16 పాయింట్ల నష్టంతో 73,677.13 వద్ద ముగిసింది.

నిఫ్టీ 49.30 పాయింట్ల నష్టంతో 22,356 పాయింట్ల వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ -30 సూచీలో బజాజ్ ఫిన్సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫీ, నెస్లే ఇండియా, టీసీఎస్ షేర్లు నష్టపోయాయి. టాటా మోటార్స్, భారతీ ఎయిర్టెల్, ఎస్బీఐ, సన్ఫార్మా, ఎన్టీపీసీ షేర్లు లాభపడ్డాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 82.89గా ఉంది. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ చమురు ధర 82.53 వద్ద ట్రేడవుతోంది. ఔన్సు బంగారం ధర 2,134 డాలర్ల వద్ద మూడు నెలల గరిష్ఠానికి చేరింది.




## లుబ్రిజోల్ ఇండియా,మిడిల్ ఈస్ట్ ఆఫ్రికా మేనేజింగ్ డైరెక్టర్‌గా భావన బింద్రా



ఇండియా , మిడిల్ ఈస్ట్ ఆఫ్రికా మేనేజింగ్ డైరెక్టర్గా భావన బింద్రా ను నియమించినట్లు లుబ్రిజోల్ కార్పొరేషన్ వెల్లడించింది. లుబ్రిజోల్ యొక్క దూకుడైన వృఎద్ధి లక్ష్యాలకు మరియు ప్రాంతం పట్ల కొనసాగుతున్న నిబద్ధతకు కొత్తగా సృఎష్టించబడిన ఈ బాధ్యతలు మద్దతు ఇవ్వనున్నాయి. తయారీ పరిశ్రమలో రెండు దశాబ్దాల అనుభవం మరియు రెహ మరియు కమ్మిన్స్ ఇండియా వంటి ప్రసిద్ధ కంపెనీలతో కలిసి పని చేయడంతో, భావన తన నాయకత్వ పటిమ మరియు పరిశ్రమ నైపుణ్యాన్ని ఈ ప్రాంతంలో లుబ్రిజోల్ వృఎద్ధిని నడపడానికి ఉపయోగించనున్నారు. లుబ్రిజోల్ ఐఎంఈఏ మేనేజింగ్ డైరెక్టర్గా, స్థానికం కోసం స్థానిక విధానం ఆధారంగా లూబ్రిజోల్ మరియు దాని కస్టమర్లకు ప్రాంతీయ వృఎద్ధిని అందించడానికి కంపెనీ ఐఎంఈఏబ్రాఎండానికి నాయకత్వం వహించే బాధ్యతను భావన కలిగి వుంటారు. స్థానికీకరించిన మార్కెట్ అవకాశాలకు మద్దతు ఇవ్వడానికి మరియు ప్రాంతంలోని కస్టమర్లు, సరఫరాదారులు మరియు వాటాదారులతో సంబంధాలను బలోపేతం చేయడానికి కంపెనీ అంతటా లుబ్రిజోల్ లీడర్ షిప్ టీం తో కలిసి భావన పని చేస్తారు. ఆమె భారతదేశంలోని పూణేలో కొత్త గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ను కూడా పర్యవేక్షించనున్నారు. ఇది ప్రాంతీయ వృఎద్ధికి లుబ్రిజోల్ సామర్థ్యాలను పెంచే ప్రాంతీయ కేంద్రంగా పనిచేస్తుంది. లుబ్రిజోల్లోని హై గ్రోత్ రీజియన్స్ ఎస్ వి పి , జెటి జోన్స్ మాట్లాడుతూ భారతదేశం, మధ్యప్రాచ్యం మరియు ఆఫ్రికా అంతటా విజయవంతమైన సుదీర్ఘ చరిత్రను లుబ్రిజోల్ కలిగి ఉంది మరియు ఈ ప్రాంతాలలో మా కస్టమర్లు మరియు భాగస్వాములకు మా మద్దతును మరింతగా పెంచడానికి మరియు బలోపేతం చేయడానికి మేము ఎదురుచూస్తున్నాము అని అన్నారు. మేము ఈ ప్రాంతం అంతటా అద్భుతమైన ప్రతిభను కలిగి ఉన్నాము మరియు మా బ్రాఎండాన్ని మరియు మా కార్యకలాపాలను ఈ ప్రాంతం అంతటా విస్తరించడానికి ఎదురుచూస్తున్నాము అని అన్నారు.

## వెన్యూ ఎగ్జిక్యూటివ్ టర్బోను పరిచయం చేసిన హ్యుందాయ్



గురుగ్రామ్, : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ హ్యుందాయ్ వెన్యూ ఎగ్జిక్యూటివ్ వేరి యంట్ను పరిచయం చేసింది. ఆకర్షణీయమైన ఎక్స్-షోరూమ్ ధర ఛ 9 99 990తో ప్రారంభమై, హ్యుందాయ్ వెన్యూ ఎగ్జిక్యూటివ్ టర్బో వేరియంట్ నేటి కొనుగోలు దారుల ధైర్యమైన ఆకాంక్షలను దృఎష్టిలో ఉంచుకుని అభివృఎద్ధి చేయబడింది. హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ యొక్క సిఓఓ తరుణ్ గార్గ్ మాట్లాడ9త- మేం ఎల్లప్పుడూ భారతదేశాన్ని లివ్ ది ఎస్యువి లైఫ్‌గా మార్చింది. మేము ఎస్యువిలను ప్రజాస్వామ్యీకరించే మార్గంలో ముందుకు సాగుతున్నప్పుడు, హ్యుందాయ్ వెన్యూ ఎగ్జిక్యూటివ్ టర్బో వేరియంట్ను ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ వేరియంట్ విలువ స్పృఎహ ఉన్న కొత్త-వయస్సు కొనుగోలుదారుల కోసం థ్రిల్లింగ్ పనితీరు మెరుగైన సౌలభ్యం ఫీచర్ల యొక్క వాంఛనీయ కలయికను అందించడానికి సిద్ధంగా ఉంది. హ్యుందాయ్ వెన్యూ ఎగ్జిక్యూటివ్ వేరియంట్ జోడింపు భారతదేశానికి లపై ఉన్న ప్రేమను మరింత పెంచుతుందని మేము విశ్వసిస్తున్నాము. అని అన్నారు.

## లావా ఇంటర్నేషనల్ బ్లేజ్ కర్వ్ 5జి విడుదల





కొత్త ఢిల్లీ, : భారతదేశపు ప్రముఖ స్మార్ట్ ఫోన్ బ్రాండ్, లావా ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఈరోజు మిడ్-రేంజ్ స్మార్ట్‌ఫోన్ విభాగాన్ని పునర్నిర్వచించటానికి రూపొందించబడిన విప్లవాత్మక స్మార్ట్‌ఫోన్ అయిన బ్లేజ్ కర్వ్ 5జి ని ప్రవేశపెట్టింది. ఇందులో అపరిమితమైన మల్టీటాస్కింగ్ కొరకు ఈ విభాగపు ఉత్తమమైన 8జిబి ఎల్పిడిడి ఆర్ఎస్ ర్యాం మరియు విభాగము మొట్ట మొదటి యూఎఫ్ఎస్ 3.1 128జిబి /256జిబి ఇంటర్నల్ స్టోరేజ్ ఉంది. ఈ కలయిక 100% వరకు వేగవంతమైన యాప్ ఓపెనింగ్ రేట్స్ కు దారితీస్తుంది. ఇది మెరువు-వేగం కలిగిన మీడియాటెక్ డిమెన్సిటి 7050 ప్రాసెసర్ ద్వారా ఆధారితమైనది మరియు అసమానమైన వేగము మరియు సామర్థ్యము అందిస్తుంది. ఈ పరికరము విభాగములో ఉత్తమమైన 570కే+ అంటుటు స్కోర్ పెంచుతుంది, తద్వారా తన ధరల విభాగములో గేమింగ్ మరియు యాప్ అనుభవాలను కొత్త ప్రమాణాలను ఏర్పరచింది. బ్లేజ్ కర్వ్ 5జి రూ. 17,999 నుండి ప్రారంభమై భారతీయ వినియోగదారులకు అసాధారణమైన విలువ మరియు పనితీరును అందించుటకు లావా యొక్క నిబద్ధతను సూచిస్తుంది. , మేనేజింగ్ డైరెక్టర్, లావా ఇంటర్నేషనల్, సునీల్ రైనా మాట్లాడుతూ , బ్లేజ్ కర్వ్ 5జి స్మార్ట్‌ఫోన్ పరిశ్రమలో భారతదేశపు ఇంజనీరింగ్ శక్తిని ప్రదర్శిస్తుంది. సబ్-20కే ధరల శ్రేణిలో భారతీయ వినియోగదారుల ఆకాంక్షలను పూర్తి చేయుటకు రూపొందించబడిన ఈ బ్లేజ్ సీరీస్ తో మా వినియోగదారులకు ప్రపంచ స్థాయి అనుభవాన్ని అందించడం మా లక్ష్యమన్నారు.

## కెఎస్‌బి లిమిటెడ్ 2247 కోట్ల బకాయి అమ్మకాల ఆదాయం

ఎఫ్ఎం ప్యాకేజీ ఫైర్ ఫైటింగ్ పంపుసెట్ లు మరియు స్వదేశీకరించిన కెఆర్టి పంపుల యొక్క మొదటి ఆర్డర్ అందుకున్నారు. మహారాష్ట్రలో పిఎమ్-కుసుమ్ పథకం కింద సోలార్ పంపింగ్ సిస్టమ్ కొరకు ఎంఎస్ఈడిఎస్ఈఎల్ నుంచి ఎల్ఓఈ అందుకున్నారు మరియు హర్యానా రాష్ట్రంలో పిఎమ్-కుసుమ్ స్కీమ్ లో మొదటి 43 నంబర్ల సోలార్ సిస్టమ్ ని విజయవంతంగా ఇన్ స్టాల్ చేశారు. కేఎస్ బీ లిమిటెడ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ.. ఈ ఏడాది 23.3 శాతం వృఎద్ధితో అసాధారణ అమ్మకాల ఆదాయాన్ని నమోదు చేశామన్నారు. ఎనర్జీ, సోలార్, వాల్వ్స్, జనరల్ ఇండస్ట్రీ, వాటర్ వేస్ట్ వాటర్ మరియు బిల్డింగ్ సర్వీసెస్ తో సహా అన్ని విభాగాల నుండి ఆర్డర్ ఇన్ ఫ్లోలో పెరుగుదలను మేము గమనించాము. మా విజయవంతమైన విధానంతో, రాబోయే సంవత్సరంలో మా అన్ని విభాగాల్లో మరింత లోతుగా చొచ్చుకుపోవడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఎగుమతి వ్యాపారంలో మా ఎగువ ధోరణిని కొనసాగిస్తూ మేము స్థిరమైన మరియు పెరుగుతున్న ప్రపంచ ఉనికిని కొనసాగిస్తున్నాము. సమీప భవిష్యత్తులో రక్షణ రంగంలో ప్రగతిశీల వ్యాపార అవకాశాలను అన్వేషిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ శ్రీ మహేష్ భావే మాట్లాడుతూ, మార్కెట్ అనిశ్చితులు కొనసాగుతున్నప్పటికీ కంపెనీ మంచి పనితీరును కనబరిచిందని అన్నారు. అమ్మకాల ఆదాయంలో 23.3% పెరుగుదలతో, రూ 207 కోట్ల మొత్తం సమగ్ర ఆదాయంలో కంపెనీ 20.00% వృఎద్ధిని సాధించగలదు.ప్రతికూల పరిస్థితులను విజయవంతంగా ఎదుర్కొన్న మా జట్టు అంకితభావం, చురుకుదనానికి ఈ ఫలితాలు నిదర్శనం.

## వండర్ లా లో మహిళల దినోత్సవ వేడుకలకు ఒన్ + ఒన్ ఆఫర్

హైదరాబాద్ : భారతదేశంలోని అతిపెద్ద అమ్యూజ్మెంట్ పార్క్ లలో ఒకటైన వండర్ లా హాలిడేస్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళలందరికీ ప్రత్యేక ఆఫర్ను ప్రకటించింది. మహిళల కోసం ప్రత్యేకమైన వినోదం మరియు సాహసాలను అందించటం కోసం వండర్ లా సిద్ధంగా ఉంది. ఒన్ + ఒన్ ఆఫర్ తో ప్రవేశ టిక్కెట్ల ధర ను రూ. 1609/- (జిఎస్టితో సహా) గా నిర్ణయించారు. మహిళలు తమ గర్ల్ గ్యాంగ్తో సరదాగా మరియు ఉల్లాసంగా గడిపేందుకు ఈ ప్రత్యేకమైన రోజు కోసం ప్లాన్ చేసుకోవచ్చు మరియు హైదరాబాద్ పార్క్లో ప్రపంచ స్థాయి రైడ్లు మరియు ఆకర్షణలను ఆస్వాదించవచ్చు. ఈ ఆఫర్ ప్రత్యేకంగా ఆన్లైన్ బుకింగ్పై మాత్రమే అందుబాటులో ఉంది మరియు 8 మార్చి 2024న అమ్మకానికి అందుబాటులో ఉండదు. మహిళలకు సౌకర్యవంతమైన వాతావరణాన్ని నిర్ధారించడానికి, మార్చి 8న 10 ఏళ్లు పైబడిన పురుష సందర్శకులను పార్క్ లోపలకు అనుమతించరు. మార్చి 8న సందర్శన కోసం ఇప్పటికే పురుషులు బుక్ చేసుకున్న యెడల ఆ టిక్కెట్ రద్దు చేయబడుతుంది. ప్రయాణ సౌలభ్యం కోసం, వండర్ లా పెయిడ్ పిక్ అప్ మరియు డ్రాప్ సేవను ఏర్పాటు చేసింది, ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటల వరకు +91 91000 60336కు కాల్ చేయడం ద్వారా ఈ సేవలను పొందవచ్చు. ఈ సేవలు కేవలం రూ. 250/- కు లభ్యమవుతాయి. అలాగే, హైదరాబాద్లోని అన్ని ప్రాంతాల నుండి వండర్ లా హైదరాబాద్కు బస్సులు తరచుగా నడుస్తాయి. ఈ కార్యక్రమం గురించి వండర్ లా హాలిడేస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అరుణ్ కె చిట్టిలప్పిల్లి మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వేడుక జరుపుకోవడమంటే గతాన్ని గౌరవించటానికి, వర్తమానాన్ని జరుపుకోవడానికి మరియు మహిళలందరికీ సమానత్వం యొక్క భవిష్యత్తును ఊహించే తరుణం. వండర్ లా వద్ద ప్రతి మహిళకూ మరవురాని అనుభూతిని అందించడం, సంతోషకరమైన క్షణాలు మరియు ప్రియమైనవారితో అనుబంధాన్ని




పెంపొందించడం మా లక్ష్యం. మధురమైన జ్ఞాపకాలను సృఎష్టించే దిశగా మా ప్రయత్నం ఈ ప్రత్యేకమైన ఆఫర్, అందరికీ భద్రత మరియు సౌకర్యాన్ని కల్పిస్తున్నామనే భరోసా అందిస్తున్నాము. అమ్యూజ్మెంట్ పార్క్ థ్రిల్ ను ఆస్వాదించేందుకు మరింత మంది మహిళలకు ఈ ఆఫర్ స్ఫూర్తి కలిగిస్తుందని మరియు తమ ప్రత్యేక రోజును మాతో కలిసి వేడుక జరుపుకునేందుకు తోడ్పడుతుందని నమ్ముతున్నాము అని అన్నారు.

### ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లో...

## ఫిన్‌కేర్ విలీనానికి ఆర్బీఐ ఆమోదం

AU SMALL FINANCE BANK
SCHEDULED COMMERCIAL BANK
AU 0101
fincare Small Finance Bank

ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్లో, ఫిన్కేర్ విలీనానికి ఆర్బీఐ ఆమోదం

ముంబై, : ఫిన్కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ని ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ లో విలీనం చేయటానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపింది. ఈ విలీనం భారతీయ బ్యాంకింగ్ రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ సమ్మిళిత సంస్థ ఇప్పుడు 1 కోటి కంటే ఎక్కువ కస్టమర్ బేస్, 43,500 కంటే ఎక్కువ మంది ఉద్యోగులు మరియు 25 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో 2,350 ఫిజికల్ టచ్పాయింట్ల నెట్వర్క్తో, డిసెంబర్ 31, 2023 నాటికి డిపాజిట్ బేస్ రూ. 89,854 కోట్లు మరియు బ్యాలెన్స్ షీట్ పరిమాణం రూ. 1,16,695 కోట్లు కలిగి ఉంటుంది. ఇప్పటికే . జనవరి 23, 2024న, కాంపిటీషన్ యాక్ట్, 2002లోని సెక్షన్ 31(1)లోని నిబంధనల ప్రకారం కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా ప్రతిపాదిత విలీన ఆలోచనకు ఆమోదం తెలిపింది. ఈ విలీనంపై ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ వ్యవస్థాపకుడు, ఎండి సీఈఓ శ్రీ సంజయ్ అగర్వాల్ మాట్లాడుతూ, మాపై విశ్వాసం ఉంచినందుకు భారత ప్రభుత్వానికి మరియు భారతీయ రిజర్వ్ బ్యాంక్కు మేము చాలా కృతజ్ఞతలు తెలుపుతున్నాము.

ఈ విలీనం 2047 నాటికి 'అమృత్ కాల్' మరియు భారతదేశం యొక్క కల 'వికసిత్ భారత్' కోసం మన గౌరవనీయ ప్రధాన మంత్రి యొక్క విజన్లో మేము పాలుపంచుకునేందుకు అనుమతిస్తుంది. ఈ ఆమోదం ప్రజల విశ్వాసానికి సంరక్షకులుగా మాపై మరింత బాధ్యతను జోడిస్తుంది . సుస్థిరమైన మరియు సమ్మిళిత బ్యాంక్ నిర్మాణాన్ని కొనసాగించడానికి మేము కట్టుబడి ఉన్నాము. భారతదేశ ఆర్థిక వృఎద్ధిలో పాలుపంచుకోవడానికి, సమాజంలో బ్యాంకింగ్ సేవలను పొందని మరియు వెనుకబడిన వర్గాలకు తగిన అవకాశాలను ఇస్తుంది. రెండు బ్యాంకుల యొక్క సంపూర్ణ ఉత్పత్తులు మరియు భౌగోళిక కార్యకలాపాలను కలపడం వలన మేము నిజమైన పాన్-ఇండియా డిపాజిట్ మరియు ఆస్తుల ఫ్రాంచైజీగా మారగలము, ఆర్థిక సమ్మిళిత పట్ల మా నిబద్ధతను నొక్కి చెబుతుంది. వృఎద్ధి మరియు ఆవిష్కరణల కోసం ఇది అందించే అవకాశాల గురించి మేము సంతోషిస్తున్నాము మరియు మా కస్టమర్లు , వాటాదారులకు మెరుగైన విలువ మరియు సేవలను అందించడానికి కట్టుబడి ఉన్నాము అని అన్నారు.

## సెయిల్‌తో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ అవగాహన ఒప్పందం

భారతదేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్డీఎఫ్సీ బ్యాంక్, కార్పొరేట్ వేతన రిలేషన్షిప్ కోసం స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్)తో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. ఒప్పందం ప్రకారం, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్)లోని 60,000 మంది ఆన్-రోల్, 65,000 మంది ఒప్పంద ఉద్యోగులు ఇప్పుడు హెచ్డీఎఫ్సీ బ్యాంక్ కార్పొరేట్ స్యాలరీ ఖాతా కి మారేందుకు అవకాశం ఉంటుంది. హెచ్డీఎఫ్సీ బ్యాంకు సీనియరు వైస్ ప్రెసిడెంట్ మరియు ఈబీఎఫ్ఎస్ జోనల్ హెడ్ మనోజ్ మెహతా మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం ద్వారా 1,20,000 మంది బలమైన ఉద్యోగుల బేస్ కలిగిన సంస్థ బ్యాంకింగ్ అవసరాలను తీర్చేందుకు మేము వేచి చూస్తున్నాము. స్యాలరీ ఖాతాతో అనుబంధంగా ఉన్న ప్రయోజనాలు వివిధ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందించబడి ఉండడంతో వారు మెరుగైన, విభిన్నమైన అనుభవాల ప్రయోజనాన్ని పొందుతారు అని వివరించారు. సెయిల్లో ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ప్రవీణ్ నిగమ్, హెచ్డీఎఫ్సీ బ్యాంకు సీనియరు వైస్ ప్రెసిడెంట్ మరియు ఈబీఎఫ్ఎస్ జోనల్ హెడ్ మనోజ్ మెహతాలు ఒప్పందాలపై సంతకాలు చేశారు. సెయిల్ హెచ్ఆర్ విభాగం సీజీఎం మానస్ రంజన్ రథ్, ఫైనాన్స్ విభాగం జనరల్ మేనేజర్ మాధవి వశిష్ట్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ పీఎస్యుకు సీనియరు ఉపాధ్యక్షుడు మరియు




ప్రాంతీయ అధికారి అశుతోష్ కుమార్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, పీఎస్యూ నేషనల్ అకౌంట్ మేనేజర్ మయాంక్ శ్రీవత్సవ, హెచ్డీఎఫ్సీ బ్యాంకు క్లస్టర్ హెడ్ యతిన్ సెహగల్, హెచ్డీఎఫ్సీ బ్యాంకు ఏరియా అక్విజిషన్ హెడ్ అషతోశ్ సిన్హా, హెచ్డీఎఫ్సీ బ్యాంకు పీఎస్యూ రీజినల్ మేనేజరు (కార్పొరేట్ బ్యాంకింగ్ గ్రూపు) రాధికా సిన్హా తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బెస్ట్ ఆగ్రోలైఫ్ మెగా ఫీల్డ్ డే

వ్యవసాయ రసాయన పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్ ఇటీవల ఆంధ్రప్రదేశ్లోని జెగన్నాధపురం గ్రామంలో మెగా ఫీల్డ్ డే మరియు రైతుల సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి 110 మందికి పైగా ప్రగతిశీల రైతులు హాజరై ఆకట్టుకున్నారు. ఈ ఈవెంట్ బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్ యొక్క ఉత్తమ వరి పోర్ట్ఫోలియోను హైలైట్ చేసింది, ఇందులో సిటిజెన్, వార్డెన్, ఫైమాక్స్, యాక్సెమాన్, ట్రైకలర్ మరియు ఇతర అత్యాధునిక ఉత్పత్తుల వంటి ప్రసిద్ధ రకాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలోని వ్యవసాయ రంగంలో ఉత్పాదకత మరియు స్థిరత్వాన్ని పెంపొందించడానికి ఈ వినూత్న పంట పరిష్కారాలను ఉపయోగించుకోవడంపై కీలక చర్చలు కేంద్రీకృఎతమై ఉన్నాయి. మేము ఈ ఈవెంట్ యొక్క విజయాన్ని ప్రతిబింబిస్తున్నప్పుడు, వ్యవసాయ రంగం యొక్క పురోగతి మరియు శ్రేయస్సును నడపడానికి రైతులు, వాటాదారులు మరియు స్థానిక సంఘాలతో సహకరించడానికి బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్ తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. కలిసికట్టుగా, నూతన ఆవిష్కరణలు మరియు స్థిరమైన పద్ధతులను ఉపయోగించడం కొనసాగిద్దాం.

వ్యవసాయంలో ఉజ్వల భవిష్యత్తు అని బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్ నేషనల్ మార్కెటింగ్ మేనేజర్ సారా నర్సయ్య అన్నారు. బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్ తరపున పశ్చిమగోదావరి ప్రాంతీయ సేల్స్ మేనేజర్ శ్రీ సత్యనారాయణ రాజు (వర్మ) ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తిరుగులేని



మద్దతు మరియు సహకారం అందించిన తాడేపల్లిగూడెం జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారులు (గ్రా) అందరికీ ధన్యవాదాలు తెలిపారు. .మెరుగైన దిగుబడులు మరియు లాభదాయకత కోసం కొత్త పద్ధతులు మరియు సాంకేతికతలను అవలంబించాలనే ఆసక్తిని ప్రదర్శిస్తూ రైతులు చర్చలలో చురుకుగా నిమగ్నమయ్యారు.




## ఓలా ఎస్1 ప్రోకు పిఎల్ఐ సర్టిఫికేషన్

బెంగళూరు : ఓలా ఎలక్ట్రిక్ తన ఫ్లాగ్షిప్ ఉత్పత్తి,ఎస్1 ప్రోతో మరో ముఖ్యమైన మైలురాయిని సాధించింది, ఆటోమొబైల్ మరియు ఆటో కాంపోనెంట్ పరిశ్రమ కోసం ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ప థకం కింద ప్రతిష్టాత్మకమైన డొమెస్టిక్ వాల్యూ అడిషన్ సర్టిఫికేషన్ను అందుకుంది. భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ నిర్దేశించిన 50% కఠినమైన కనీస స్థానికీకరణ ప్రమాణాలను ఎస్1 ప్రో స్కూటర్ విజయవంతంగా చేరుకుంది. దీనితో, ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఉత్పత్తులకు డివిఏ సర్టిఫికేషన్ పొందిన ఏకైక 2 డబ్ల్యూ మరియు ప్యూర్-ప్లే ఈవి తయారీదారుగా ఓలాఎలక్ట్రిక్ మారింది. జనవరి 2024లో నిర్వహించిన ఆటో పిఎల్ఐ కాంక్లేవ్లో ఎస్1 ఎయిర్ కోసం కంపెనీ ఇంతకు ముందు డివిఏ సర్టిఫికేట్ను అందుకుంది.


ఈవిషయమై ఓలా ఎలక్ట్రిక్ ప్రతినిధి మాట్లాడుతూ, రెండవ ఉత్పత్తికి పెల్ఐ ధృఎవీకరణ పొందడం భారతదేశ ఈవి విజన్ను అభివృఎద్ధి చేయడంలో గణనీయమైన విజయాన్ని నమోదు చేస్తూ మా నిలువుగా సమీకృఎత ఉత్పాదక శక్తిని ధృఎవీకరిస్తుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఆటో పిఎల్ఐ పథకం స్థానిక సరఫరా గొలుసులను మెరుగుపరచడానికి, దేశీయ తయారీని ప్రోత్సహించడానికి మరియు ఆర్థిక స్థాయిని సాధించడంలో కంపెనీలకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉంది. అన్నారు.

## అమెజాన్ బిజినెస్‌లో విమెన్స్ డే గిఫ్టింగ్ స్టోర్




బెంగళూరు, : అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8, 2024న సంబరం చేయబడుతోంది, పూర్తి సంవత్సరం అంతటా నిరంతరంగా శ్రమించిన మహిళా ఉద్యోగులు అందరికీ ఏదైనా ప్రత్యేకమైన బహుమానం అందచేసే సమయం ఇది. మీ సంస్థలో మహిళా ఉద్యోగుల ప్రయత్నాలను సంబరం చేయడానికి మరియు ఈ రోజును ప్రత్యేకం చేయడానికి, ఉత్తమైన ధరల్లో మరియు పెద్ద మొత్తంలో మీ మహిళా ఉద్యోగుల కోసం బహుమతులు కొనుగోలు చేయడంలో సహాయపడటానికి మీరు ఇప్పుడు విమెన్స్ డే గిఫ్టింగ్ స్టోర్ ఫ్రంట్ ను అమేజాన్ బిజినెస్ పై సందర్శించవచ్చు. విస్తృఎత శ్రేణిలో రూ. 199 నుండి ఆరంభమయ్యే బహుమతుల ఆప్షన్స్ స్టోర్ ఫ్రంట్ లో అందుబాటులో ఉన్నాయి. బిజినెస్ కస్టమర్స్ కిరాణా, హ్యాంపర్స్ గోర్మెట్ బహుమతులు, పర్సనల్ కేర్, ఎలక్ట్రానిక్స్ మరియు యాక్ససరీస్, పెద్ద ఉపకరణాలు, హోమ్ మరియు కిచెన్ ఉపకరణాలు, ఫర్నిషింగ్ మరియు డెకార్, ఇతర వస్తువులు వంటి శ్రేణుల్లో ఉత్పత్తులను పెద్ద మొత్తంలో కొనవచ్చు. అదనంగా, గిఫ్టింగ్ స్టోర్ అవసరాలకు అనుగుణమైన బహుమతులను సౌకర్యవంతమైన మరియు పారదర్శకమైన షాపింగ్ అనుభవంతో ఆకర్షణీయమైన ధరల్లో కొనడానికి అవకాశం ఇస్తుంది.

## బైస్పెసిఫిక్ యాంటీబాడీ వాబిస్మో (ఫారిసిమాబ్)ను ఆవిష్కరించిన రోష్




హైదరాబాద్ : నియోవాస్కులర్ లేదా వెట్ ఏజ్-సంబంధిత మచ్చల క్షీణత మరియు డయాబెటిక్ మాక్యులర్ ఎడెమా చికిత్స కోసం వాబిస్మో (ఫారిసిమాబ్) ను ఆవిష్కరిం చడం ద్వారా రోష్ ఫార్మా ఇండియా నేత్ర వైద్య రంగంలో తన ముందడుగు వేసింది. నియోవాస్కులర్ ఏఎండి మరియు డిఎంఈ అనేవి ప్రపంచవ్యాప్తంగా దృఎష్టి నష్టానికి రెండు ప్రధాన కారణాలు. వాబిస్మో అనేది మొదటి మరియు ఏకైక డ్యూయల్ పాత్ వే నిరోధకం. ఇది రెటీనా పరిస్థితులకు ముప్పు కలిగించే అనేక దృఎష్టి అనుసంధానిత సమస్యలతో ముడిపడిన రెండు వ్యాధి మార్గాలను ప్రత్యేకంగా లక్ష్యం గా చేసుకుంటుంది, నిరోధిస్తుంది. కంటిలోని రక్తనాళాలను అస్థిరపరచడం ద్వారా దృఎష్టి నష్టానికి దోహదపడే రెటీనా పరిస్థితుల అభివృఎద్ధి, పురోగమనంలో కీలకమైన ప్రోటీన్లు అయిన యాంజియో పోయిటిన్-2 వాస్కులర్ ఎండోథెలియల్ గ్రోత్ ఫ్యాక్టర్-ఏరెండింటినీ తటస్థీకరిస్తుంది. ఈ ఆవిష్కరణ గురించి రోష్ ఫార్మా ఇండియా సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ వి సింప్సన్ ఇమ్మాన్యు యేల్ మాట్లాడుతూ, రెటీనా కండీషన్స్ తో నివసించే వ్యక్తుల అవసరాలను తీర్చడానికి, దృఎష్టిని కాపాడుకోవడానికి మరింత కృఎషి చేయాలని మేం విశ్వసిస్తున్నాం. అయితే కంటిశుక్లం, ఇతర ఫ్రంట ల్ కంటి లోపాలు లాంటివాటిపై ప్రజల్లో విస్తృఎత అవగాహన ఉంది, వాటికి సంబంధించి తగు చర్యలు తీసుకుంటున్నారు. రెటీనా కండీషన్స్ ను మాత్రం తరచుగా ఆలస్యంగా గుర్తిస్తున్నారు.

లేదా అవి నిర్లక్ష్యం చేయబడి, దృఎష్టిని కోల్పోవడానికి దారి తీస్తుంది. వాబిస్మో ఆవిష్కరణ భారత దేశంలో నేత్ర వైద్య రంగంలోకి మా ప్రవేశాన్ని సూచిస్తుంది, అత్యుత్తమ-తరగతి ఆవిష్కరణలను తీసుకురావడాని కి మా నిబద్ధతను నొక్కి చెబుతుంది. కాలక్రమేణా తక్కువ కంటి ఇంజెక్షన్లతో, దృఎష్టి, శరీర నిర్మాణ శాస్త్రాన్ని మెరుగుపరచడం,నిర్వహించడంతో రోగులకు, వారి సంరక్షకులకు, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలకు మరింత అనుకూలమైన, సమర్థవంతమైన చికిత్స షెడ్యూల్ను వాబిస్మో అందిస్తుంది అని అన్నారు. ఒక వ్యక్తి చదవడం, డ్రైవ్ చేయడం మరియు ముఖాలను గుర్తించగల సామర్థ్యాన్ని పరిమితం చేయగలవు. వ్యాధి పెరుగుతున్న కొద్దీ సాధారణ రోజువారీ కార్యకలాపాలు కూడా సవాలుగా మారవచ్చు. రోగులకు 'తాజా' (ప్రపంచంలోని మొట్టమొదటి ద్వంద్వ మార్గ నిరోధం), 'వేగవంతమైన' (వేగవంతమైన డ్రైయింగ్ సమర్థవంతమైన వ్యాధి నియంత్రణ) మరియు 'పొడవైన' (4 నెలల వరకు పొడిగించిన మన్నిక) చికిత్స ఎంపికను వాబిస్మో అందిస్తుంది అని రోష్ ఫార్మా ఇండియా చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విరాజ్ సువర్ణ చెప్పారు.

## సచివాలయం తాకట్టు తప్పుడు కథనం

370 కోట్ల రూపాయల రుణం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ సచివాలయ భవనాన్ని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌లో తనఖా పెట్టిందని పేర్కొంటూ ఓ మీడియా లో వచ్చిన కథనం తప్పుడు ప్రచారమని, ప్రజలను తప్పుడు మార్గంలోకి నెట్టడమేనంటూ హెచ్‌డిఎఫ్‌సి ప్రకటించింది. సోమవారం బ్యాంకు మీడియా ప్రతినిధి ఓ ప్రకటన విడుదల చేస్తూ.... ఈ వార్తలకు వివరణ ఇవ్వవలసిన అవసరం ఉంది ఈ సమాచారం పూర్తిగా సరికాదని, తప్పుదారి పట్టించేదని మేము తెలియజేయాలనుకుంటున్నామని పేర్కొన్నారు.

## డీకే శివకుమార్‌కు సుప్రీంకోర్టులో భారీ ఊరట



ఢిల్లీ... : లోక్సభ ఎన్నికలకు ముందు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్కు భారీ ఊరట లభించింది. ఆయనపై 2018లో నమోదైన మనీ లాండరింగ్ కేసును సుప్రీం కోర్టు కొట్టివేసింది. పన్ను ఎగవేత, హవాలా లావాదేవీల ఆరోపణలతో ఆయనపై మోపిన అభియోగాలు మనీలాండరింగ్ నిరోధక చట్టం నిబంధనలకు అనుగుణంగా లేవని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించి సెప్టెంబర్ 2019లో డీకేను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.కాంగ్రెస్ సీనియర్ నేత డీకే శివకుమార్ ( తోపాటు ఆయన సన్నిహితుల నివాసాలపై 2017లో ఆదాయపన్ను శాఖ దాడులు జరిపింది. దేశవ్యాప్తంగా చేసిన ఆ దాడుల్లో భారీ నగదును ఐటీ శాఖ గుర్తించింది. దీంతో రంగంలోకి దిగిన ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ఆయనపై కేసు నమోదు చేసింది. ఈక్రమంలో ఈడీ ఇచ్చిన సమన్లు కొట్టివేయాలని కోరుతూ కర్ణాటక హైకోర్టును డీకే ఆశ్రయించారు. అక్కడ ఆయనకు ఊరట లభించకపోవడంతో 2019లో సుప్రీంకోర్టు తలుపు తట్టారు. ఈ కేసును విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కేవీ విశ్వనాథన్లతో కూడిన ధర్మాసనం.. రికవరీ చేసిన నగదు మనీలాండరింగ్కు సంబంధించిందని నిరూపించడంలో దర్యాప్తు సంస్థ విఫలమైందని పేర్కొంటూ ఈ కేసును కొట్టివేసింది.ఈ కేసును ఈడీ విచారణ చేస్తోన్న సమయంలోనే డీకేపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు అనుమతించాలని కోరుతూ సీబీఐ గతంలో కర్ణాటక ప్రభుత్వాన్ని కోరింది. అందుకు అప్పటి ప్రభుత్వం సమ్మతి తెలిపింది. అయితే, కర్ణాటకలో ఇటీవల ఏర్పడిన సిద్ధరామయ్య ప్రభుత్వం.. ఈ కేసును సీబీఐకి అప్పగించే నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది. ఇలా తనపై నమోదైన కేసుపై గతంలో పలుమార్లు స్పందించిన శివకుమార్.. తప్పుడు అభియోగాలు మోపారని, ఇది భాజపా ప్రతీకార రాజకీయాల్లో భాగమేనని ఆరోపించారు.

# దక్షిణ భారతానికి తెలంగాణ రాష్ట్రమే గేట్‌వే

● కుటుంబ పార్టీలతో అభివృద్ధి కంటే నష్టం ఎక్కువ ● కుటుంబ పార్టీ వ్యక్తులే బాగుపడతారు అభివృద్ధి క్షీణిస్తుంది ● మూడోసారి భారత ప్రధాని మోడీనే ● బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఓపెన్ టాప్ జీప్‌ను పూలదండలతో అలంకరించి మోదీని అందులో తోడ్కొని వెళ్లారు. ప్రధాని మోదీతో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ కిషన్ రెడ్డి వాహనంలో వేదికపైకి చేరుకున్నారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అనేక రకాల అభివృఎద్ధి కార్యక్రమాలు చేపట్టిందని స్పష్టం చేశారు.జాతీయ రహదారుల కోసం రూ. 1.20 లక్షల కోట్లు, ఎరువుల సబ్సిడీ కోసం రూ. 33 వేల కోట్లు, రైల్వేల అభివృఎద్ధి కోసం రూ. 35 వేల కోట్లు. రేషన్ సబ్సిడీపై రూ. 30 వేల కోట్లు, ఉపాధి హామీ పథకం కింద రూ. 26,728 కోట్లు, రామగుండం ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల పవర్ ప్రాజెక్టు కోసం రూ. 10,998 కోట్లు భారత ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ కేంద్రం తెలంగాణకు ఏం ఇవ్వడం లేదంటూ బురదజల్లుతోందని ఆరోపిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ కుటుంబ పాలనతో తెలంగాణ సంపద దోచుకున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బిల్డర్స్ ను బెదిరించి రాహుల్ గాంధీ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతి పార్టీలే. దీనికి తోడుగా ఎంఐఎం పార్టీ కలిసిందని, కుహనాలౌకికవాదం, ఓటుబ్యాంకు రాజకీయాలతో తెలంగాణ ప్రజలను దోచుకున్నారని ఆరోపించారు.బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం కలిసి పోటీ చేసి, అధికారం పంచుకున్న పార్టీలే. ఈ మూడు పార్టీలు ఒకేతానుముక్కలే. తెలంగాణలో నిజమైన ప్రజాస్వామ్య వ్యవస్థ రావాలంటే కుటుంబ పార్టీలకు చరమగీతం పాడాలన్నారు. కేసీఆర్ .. తన కుమారుడిని ముఖ్యమంత్రి చేయాలని చూస్తారు. కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని చూస్తుందన్నారు. భారతీయ జనతా పార్టీ దేశం కోసం, ప్రజల కోసం, దేశ అభివృఎద్ధి కోసం పనిచేసే పార్టీ భారతీయ జనతా పార్టీ అని పేర్కొన్నారు. బిజెపి జాతీయ ఓబీసీ సెల్ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోదీ హ్యాట్రిక్ ప్రధానిగా విజయం సాధించబోతున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత నరేంద్ర మోదీ ఏనాడు మాట తప్పలేదని,. ఇచ్చిన హామీలు తూ.చ తప్పకుండా అమలు చేసి చూపించారు. మోదీ గ్యారంటీ ఇచ్చారంటే జరిగి తీరుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారు. తెలంగాణలో 17కు 17 సీట్లు భారతీయ జనతా పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు.ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అప్ కీ బార్ చార్ సౌ పార్.. మోదీ మా కుటుంబ సభ్యుడే.. మేరా మోదీ.. మేరా పరివార్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ బీవీ పాటిల్, బిజెపి రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్, అధికార ప్రతినిధి ఎం రఘునందన్ రావు బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహంకాళీ ఆలయ సందర్శన : మంగళవారం ఉదయం సికింద్రాబాద్ లోని ఉజ్జయినీ మహంకాళి ఆలయాన్ని ప్రధాని మోదీ సందర్శించారు. ఆలయ పూజారులు, అధికారులు ప్రధానికి ఘన స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం చేయించి, ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి వస్త్రం, ఫొటో ఫ్రేమ్, తీర్థప్రసాదాలను మోదీకి అందజేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో
# బిహార్ సిఎం నామినేషన్

నితీష్ వెంట హాజరయిన ఎన్డీయేకు చెందిన పలువురు సీనియర్ నేతలు



పాట్నా: బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్మ రోసారి రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ కు పోటీ చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన నామినేషన్ పత్రాలను మంగళవారంనాడు ఆయన దాఖలు చేశారు. ఉప ముఖ్యమంత్రులు సమ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా, రాజీవ్ సింగ్ లలన్ సహా పలువురు అధికార ఎన్డీయేకు చెందిన సీనియర్ నేతలు నితీష్ వెంట ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. నితీష్ కుమార్తో పాటు జేడీయూకు చెందిన ఖలీద్ అన్వర్, జితిన్ రామ్ మాంఝీ (హెచ్ఏఎం) కుమారుడు సంతోష్ సుమన్ సైతం శాసనమండలికి నామినేషన్లు దాఖలు చేశారు. జితిన్ రామ్ మాంఝీ సైతం ఈ నామినేషన్ల దాఖలు కార్యక్రమానికి హాజరయ్యరు.

నితీష్ కుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి 2006లో శాసన మండలికి ఎన్నికయ్యారు. అప్పట్నించి ఆయన వరుసగా శాసనమండలికి పోటీ చేస్తూ వస్తున్నారు. ప్రస్తుతం ఆయన నాలుగోసారి ఎన్నికల బరిలో ఉన్నారు. శాసన మండలికి ఆయన తాజా సభ్యత్వం మేతో ముగియనుంది. ఈ క్రమంలో బీహార్ విధాన పరిషత్కు చెందిన 11 స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలను ఎన్నికల కమిషన్ ప్రకటించింది.

**బీజేపీ 4 సీట్లలో... :** ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న 11 స్థానాల్లో నాలుగు సీట్లు బీజేపీకి కేటాయించగా, భాగస్వామ్య పార్టీ హిందుస్థానీ అవామీ మోర్చాకు ఒక సీటు కేటాయించారు. రెండు స్థానాల్లో జేడీయూ పోటీ చేస్తోంది. ఎన్డీయే కనీసం 7 సీట్లలో పోటీ చేస్తోందని, అవసరమైతే మరిన్ని సీట్లలో పోటీ చేస్తుందని ఉప ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి తెలిపారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నుంచి పలువురు బీజేపీలో చేరవచ్చనే ఊహాగానాల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా, ఎమ్మెల్సీ ఎన్నికలకు నామినేషన్ల గడువు మార్చి 11న ముగియనుండగా, నామినేషన్ల ఉపసంహరణ గడువు 14వ తేదీతో ముగుస్తుంది. మార్చి 21న ఓటింగ్ జరుగుతుంది.

# కవితక్కా... చర్చకు నేను సిద్ధం...

● ధర్నా చౌక్‌కు రమ్మంటే వస్తా: బల్మూరి వెంకట్ సవాల్ ● జీవో నెంబర్ 3తో ఎవరికీ అన్యాయం జరగదన్న బల్మూరి వెంకట్ ● బీఆర్ఎస్ హయాంలో మహిళలు ఇబ్బందిపడితే కవిత ఎప్పుడూ మాట్లాడలేదని ఆరోపణ ● మహిళలను, నిరుద్యోగులను ఎవరు మోసం చేశారో తేల్చుకుందాం రండి అంటూ సవాల్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కవితక్కా... జీవో నెంబర్ 3పై చర్చకు నేను సిద్ధంగా ఉన్నాను... ధర్నా చౌక్కు రమ్మంటే వస్తానంటూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సవాల్ చేశారు. జీవో నెంబర్ 3తో మహిళలకు అన్యాయం జరుగుతోందని, దీనిని రద్దు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. 8న ధర్నా చౌక్లో నిరసన తెలుపుతామని ఆమె హెచ్చరించారు. ఈ నేపథ్యంలో మంగళవారం అసెంబ్లీ మీడియా హాలులో బల్మూరి వెంకట్ స్పందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తూ వస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం నిరుద్యోగులకు అన్యాయం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం చేస్తోందన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తున్నామని తెలిపారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు తాము అమలు చేస్తున్నప్పటికీ తమపై కుట్రపూరిత, అసత్య ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలో తొమ్మిదిన్నరేళ్లు మహిళలు ఇబ్బందిపడినా కవిత ఎప్పుడూ మాట్లాడలేదని ఆరోపించారు లీగల్ పాయింట్స్ అంటూ రోస్టర్ విధానాన్ని తెరపైకి తీసుకువచ్చి నిరుద్యోగులను కన్ఫ్యూజ్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 3 వలన నిరుద్యోగులకు, మహిళలకు ఎలాంటి అన్యాయం జరగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ మూడు రోజుల్లోనే టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేశామన్నారు. జాబ్ క్యాలెండర్ను త్వరలో విడుదల చేస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు, మహిళలకు మీరేం చేశారో చర్చించేందుకు మేం సిద్ధమంటూ సవాల్ చేశారు. బీఆర్ఎస్లో మహిళ అంటే కవిత మాత్రమే కనిపించేదని... కానీ కాంగ్రెస్లో సీతక్క, కొండా సురేఖ, దీపా దాస్ మున్షీ ఇలా ఎంతోమంది కనిపిస్తున్నారన్నారు. జీవో నెంబర్ 3పై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని బహిరంగ చర్చ కు రెడీ..మీ ఇష్టం ధర్నా చౌక్ కు రమ్మంటే వస్తానన్నారు. మహిళలను, నిరుద్యోగులను ఎవరు మోసం చేశారో తేల్చుకుందాం రండి అన్నారు.

నిరుద్యోగులను, మహిళలను తప్పుదోవ పట్టించవద్దని విజ్ఞప్తి చేశారు. మీ ప్రభుత్వం ధర్నా చౌక్ని ఎత్తివేసి కనీసం ప్రజా సమస్యలను తెలుసుకునే అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రతి సమస్య తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తోందన్నారు.

# బీఆర్ఎస్‌కు షాక్

● సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన చేవెళ్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలె యాదయ్య
● సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే
● లోక్ సభ ఎన్నికలకు ముందు కలవడంతో ప్రాధాన్యత
● వరుసగా మూడుసార్లు చేవెళ్ల నుంచి గెలిచిన కాలె యాదయ్య



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ నేత, చేవెళ్ల శాసన సభ్యుడు కాలె యాదయ్య మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. తెలంగాణ సచివాలయంలో మర్యాదపూర్వకంగా సీఎంను కలిశారు. త్వరలో లోక్ సభ ఎన్నికలు ఉన్న సమయంలో సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల పలువురు నేతలు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్, బీజేపీలలో చేరుతున్నారు. కాగా, యాదయ్య చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వరుసగా మూడుసార్లు గెలుపొందారు. 2014లో కాంగ్రెస్ నుంచి గెలిచి ఆ తర్వాత బీఆర్ఎస్లో చేరారు. 2018, 2023లలో బీఆర్ఎస్ నుంచి గెలిచారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 268 ఓట్ల స్వల్ప మెజార్టీతో గెలిచారు.

# కేసీఆర్‌పై సమగ్ర విచారణ జరపాలి

● సీఎం రేవంత్ రెడ్డిని కోరిన టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్
● జనం ఛీకొట్టినా కనువిప్పు కలగలేదు అంటూ మండిపాటు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:తెలంగాణలో ఐదారు నెలల తర్వాత కాంగ్రెస్ సర్కారు ఉండదని బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడటం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటిదని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ ఖండించారు. హైదరాబాద్ లో మంగళవారం అయన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని పడగొట్టే ఆలోచనలు చేస్తున్న కేసీఆర్ పై సమగ్ర విచారణ జరపాలని కోరారు. ఇప్పటికే బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో చాలామంది కాంగ్రెస్ తో టచ్ లో ఉన్నారన్న సంగతి తెలుసుకొని, వారు పార్టీ నుంచి వెళ్లిపోతారనే భయంతోనే, నిస్సహాయ పరిస్థితుల్లోనే కేసీఆర్ పైపైకి బీరాలు పలుకుతున్నాడని సుధాకర్ గౌడ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజా తీర్పు మాత్రమే ఫైనల్ అనే విషయాన్ని మాజీ సీఎం కేసీఆర్ మరిచిపోతే ఎలా? అని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా పూర్తి మెజారిటీతో ఏర్పాటై, ప్రజా రంజకంగా పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేసీఆర్ ఎలా పడగొడతారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ కు ఉన్న సంఖ్యాబలం, ప్రజాబలం చూస్తే, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ ఏమీ చేయలేరని గుర్తు చేశారు.అయితే, కేసీఆర్ ఇంకా తానే సీఎం అనే భ్రమల్లో ఉన్నాడని, తమ కుటుంబం అక్రమంగా సంపాదించిన డబ్బుతో కేసీఆర్ ఓ సినిమా తీసి, అందులోనైతే తానే సీఎం పాత్రలో నటించవచ్చు కదా.. అని ఎద్దేవా చేశారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే కేసీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. ప్రభుత్వాన్ని పడగొడతా మంటున్న కేసీఆర్ పై సమగ్ర విచారణ జరపాలని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి కూడా పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవులపై కొనసాగుతున్న కసరత్తు

● ఉద్యమకారులు, విద్యావేత్తలు, మేధావులకు సైతం అవకాశం ఇవ్వనున్న రేవంత్ రెడ్డి
● రేసులో తెలంగాణ ఉద్యమ నాయకురాలు, విద్యావేత్త డాక్టర్ రుక్మిణి కుమారి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఒకవైపు పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధమవు తూనే, మరోవైపు నామినేటెడ్ పదవుల నియామకం విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీగా గడుపుతున్నారు. ఇప్పటికే రాజ్యసభ, శాసనమండలి పదవులకు పలువురిని ఎంపిక చేశారు. ఎన్నికలు కూడా జరిగాయి. పది కార్పొరేషన్లకు పైగా పాలకవర్గాలను నియమించారు. నామినేటెడ్ పదవులకు సంబంధించి పార్టీ కోసం పనిచేసిన వారికి ప్రాధాన్యతను ఇస్తున్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర బహుముఖ అభివృఎద్ధికి అవసరం అయ్యే మేధావి వర్గాలను, విద్యావేత్తలను, ఉద్యమ కారులను కూడా కలుపుకొని ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ విద్యావేత్త, తెలంగాణ ఉద్యమ నాయకురాలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బాగా పరిచయస్తులు అయిన రాజకీయ కుటుంబానికి చెందిన డాక్టర్ కోనపల్లి రుక్మిణి కుమారి ని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ హోదాలో నియమించనున్నట్టు తెలుస్తోంది. స్వాతంత్ర సమరయోధుల కుటుంబానికి చెందిన రుక్మిణి కుమా రి గత మూడు దశాబ్దాలుగా సామాజిక సేవ , విద్య రంగాలలో అప్రతిహతంగా దూసుకు పోతున్నారు. విద్యారంగంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పిన ఆమె అభినవ రచయితగ్రా కూడా ఖ్యాతి గడించారు. అదేవిధంగా సమాజ రుగ్మతల అంతానికి, సమకాలీన రాజకీయాల్లో ఆదర్శంగా ,ప్రమాణాల సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఎంఏ లో లిటరేచర్ మరియు డాక్టరేట్ చేసిన డాక్టర్ రుక్మిణి కుమారి పదవుల కోసం ఆశ పడిన సందర్భాలు లేవు.సేవాభావం నానుడి ప్రాతిపదికగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యకు సంబంధించి జాబ్ కోఆర్డినేటర్ గా ఆమెకు పేరున్నది.ఆమె తల్లిదండ్రులు కోనపల్లి నారాయణ, కోనపల్లి శారదా దేవి సైతం స్వాతంత్ర సమర పోరాటంలో చురుకుగా పాల్గొన్నారు. రాజమండ్ర జైలుకు వెళ్లారు. వరంగల్ జిల్లా పరిషత్ చైర్పర్శన్ నెమురుగొమ్ముల విమలాదేవి, ఎమ్మెల్సీగా పనిచేసిన కనకరత్నమ్మ, ప్రముఖ విద్యావేత్త మరియు ఆంధ్ర సారస్వత పరిషత్ కార్యదర్శి ఇటుకల అనసూయదేవి వంటి వారితో డాక్టర్ రుక్మిణి దేవి తల్లి కోనపల్లి శారదా దేవి కలిసి పనిచేశారు. డాక్టర్ రుక్మిణి తల్లిదండ్రులు పెన్షన్ నిరాకరించిన ఆదర్శప్రాయులు కావడం విశేషం. డాక్టర్ రుక్మిణి సోదరుడు కోనపల్లి వెంకటరమణ సైతం 1969 ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. అనేక ఉద్యమ ఆందోళన కార్యక్రమాలలో పాల్గొన్నారు. డాక్టర్ సోదరి కూడా కాంగ్రెస్ పార్టీతో అనుబంధం కలిగి ఉండడం మరో విశేషం.లాటీ దెబ్బలు సైతం తిని గాయాలపాలయ్యారు.డాక్టర్ రుక్మిణి కుమారి కూడా వరంగల్ మేయర్ వంటి పదవులను తృా ఎణప్రాయ ంగా భావించారు. కాంగ్రెస్ తరవున ఎన్నికల అవకాశం ఉన్నప్పటికీ సున్నితంగా తిరస్కరించి న నిరాడంబరురాలు కావడం విశేషం. కాంగ్రెస్ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనక్షేత్రంలో విస్తృఎతంగా ప్రచారం చేస్తూ పార్టీ పటిష్టత కోసం నిరంతరం పనిచేస్తున్నారు డాక్టర్ రుక్మిణి కుమారి. జన్మభూమి, జేఏసీల వంటి వాటి అనేక అభ్యుదయ ఉద్యమ ప్రస్థానానికి ఆమె ఊపిరి పోశారు. ఒకవైపు ఉద్యోగం బాధ్యతలు , మరో వైపు కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందారు . ఉమ్మడి రాష్ట్రంలో కూడా అన్ని జిల్లాలలో ఆమె పర్యటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డాక్టర్ రుక్మిణి కుమారి వంటి మేధావి విద్యావేత్తకు మహిళా కమిషన్ చైర్ పర్సన్ గా అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ వాదులు కోరుతున్నారు. ఎమ్మెల్సీ లేదా ఇతర కార్పొరేషన్ పదవికి అయినా ఇచ్చి డాక్టర్ రుక్మిణి కుమారి సేవ లను వినియోగించుకోవాలని, మొదటి నుంచి కాంగ్రెస్ వాదిగా ఉన్న తెలంగాణ ఉద్యమ నాయకురాలికి సముచితమైన గౌరవం ఇవ్వాలని వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నాను.

## ప్రజాపాలనలో ధర్నాచౌక్ దగ్గర ధర్నాకు అనుమతి లేదా!: ప్రజాసంఘాల ఆగ్రహం




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భువనగిరి హాస్టల్ విద్యార్థులు భవ్య, వైష్ణవి మరణాలపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలని కోరుతూ మంగళవారం ఉదయం ఇందిరాపార్క్ ధర్నాచౌక్ లో భవ్య, వైష్ణవి న్యాయ పోరాట కమిటి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలు ధర్నా నిర్వహించాయి. అయితే..ధర్నాచౌక్ దగ్గర ధర్నాకు అనుమతి లేదంటూ అరెస్ట్ చేసిన పోలీసులు దోమలగూడ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా దోమలగూడ సీఐ దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి లేపెస్త పిచ్చి పిచ్చి ఈశాలు దెంగితే తొక్కి చంపుత కొడకా అంటు నన్ను తీవ్ర దుర్భాష లాడారని వాసు కె యాదవ్ ,బాధిత కుటుంబాలు చెప్పాయి. కన్న బిడ్డలను పోగొట్టుకొని పుట్టెడు దుఃఖంలో ఉన్న తమని సీఐ శ్రీనివాస్ రెడ్డి దూషించారంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. భవ్య కుటుంబ సభ్యులను. మరియు కమిటీ బాధ్యులు వాసు కే యాదవ్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది.తమ బిడ్డల హత్యకు కారకులైన వారిని గుర్తించి, కఠినంగా శిక్షించేంత వరకు తమ న్యాయ పోరాటం ఆగదని అన్నారు. కావాలనే ప్రభుత్వంలోని కొందరు పెద్దలు ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని భవ్య, వైష్ణవి కుటుంబాలు ఆరోపించాయి. బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు వాసు కె యాదవ్ మాట్లాడుతూ...రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని చెప్పుకుంటున్న ప్రభుత్వం.. పర్మిషన్ కోసం దరఖాస్తు చేసినా ధర్నాకు అనుమతించకపోవడం దుర్మార్గమని అన్నారు. కొందరు ప్రభుత్వ పెద్దల హస్తం ఉండటం వల్లనే... పోలీసులు కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భవ్య, వైష్ణవిల మరణాలకు కారణమైన వార్డెన్ శైలజా, ఆటో డ్రైవర్ ఆంజనేయులను అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించేంత వరకు తమ న్యాయ పోరాటం ఆగదని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో భవ్య వైష్ణవి కుటుంబ సభ్యులు ,మహిళా సంఘాలు, కుల నిర్మూలనా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అభినవ్ భూరం బిసి మహిళ రాజ్యాధికార సంఘం సంక్షేమ సంఘం అధ్యక్షులు రోజ్ నేత,ధనక్క, దరం మధు,సురేష్,పిడికిలి రాజు నాయకులు పాల్గొన్నారు.

### పొన్నం ప్రభాకర్‌ను కలిసిన తూము వినయ్ కుమార్

కూకట్ పల్లి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్ లోనీ కార్యాలయంలో మర్యాదగాపురం గా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకేను ఇచ్చి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ, ఓబిసి వర్కింగ్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తూము వినయ్ కుమార్ వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అదేవిధంగా వీరితో పాటు జూబ్లీహిల్స్ కాంటెస్ట్ నవీన్ యాదవ్, బల్కంపేట్ ఎల్లమ్మ దేవాలయం సందర్శించి అమ్మ వారి విశేష పూజా కార్యక్రమాలను చేసి ఆ అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని తదుపరి కార్యాచరణను మొదలు పెట్టాలని నిర్ణయించారు, ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నేషనల్ ఓబీసీ చైర్మన్ అజయ్ సింగ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబిసి వర్కింగ్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినందుకు అభినందనలు శుభా కాంక్షలు తెలియజేశారు, రేవు రాబోయే ఎన్నికల సందర్భంగా రాష్ట్రం లోని అన్ని జిల్లాలలో నియోజకవర్గాలలో డివిజన్ వారీగా కమిటీలు ఏర్పాటు చేయాలని వారు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బీసీ సంఘం అధ్యక్షులు తేళ్ల హరికృష్ణ పాల్గొనడం జరిగింది.

# బహుముఖ వ్యూహాలకు కేసీఆర్ పదును

● పట్టు కోసం పకడ్బందీ కార్యాచరణ ● పార్లమెంట్ ఎన్నికలపై ఫోకస్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన భారత రాష్ట్ర సమితి పార్లమెంట్ ఎన్నికల్లో పట్టు నిలుపుకునేందుకు బహుముఖ వ్యూహాలకు పదును పెడుతున్నది. ఈ పరిణామాల క్రమంలోనే ఆరోగ్యంపరంగా సంపూర్ణంగా కోలుకోనప్పటికీ కెసిఆర్ క్షేత్రస్థాయి కసరత్తు కు శ్రీకారం చుట్టారు.లోక్సభ ఎన్నికల ప్రచారాన్ని కరీంనగర్ నుండి భారత రాష్ట్ర సమితి ప్రారంభించనుంది. తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని ఆ పార్టీ కోల్పోయింది. అయితే పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ సీట్లను దక్కించుకోవాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ వ్యూహరచన చేస్తుంది.కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ కు మంచి పట్టుంది. తెలంగాణ ఉద్యమం సాగే సమయంలో ఈ జిల్లా బీఆర్ఎస్ కు పెట్టని కోటగా ఉండేది. కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుండి గతంలో కేసీఆర్ ఎంపీగా ప్రాతినిథ్యం వహించారు.తమ పార్టీకి మంచిపట్టున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండే ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాలని బీఆర్ఎస్ నిర్ణయం తీసుకుంది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీలు ముగ్గురు ఆ పార్టీని వీడారు. లోక్ సభ ఎన్నికల్లో గెలువు గుర్రాలను బరిలోకి దింపాలని ఆ పార్టీ వ్యూహరచన చేస్తుంది.ఈ క్రమంలోనే సర్వే నివేదికల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తున్నది. అయితే రాష్ట్రంలో చోటు చేసుకున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ముగ్గురు సిట్టింగ్ ఎంపీలు బీఆర్ఎస్ ను వీడారు. ఈ పరిణామం రాజకీయంగా ఆ పార్టీకి నష్టం చేకూర్చే అవకాశం లేకపోలేదనే అభిప్రాయాలను రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు.కరీంనగర్ లో నిర్వహించనున్న బహిరంగ సభ విషయమై పార్టీ నేతలతో కేసీఆర్ చర్చించారు. లోక్ సభ ఎన్నికల్లో విజయం కోసం పార్టీ నేతలంతా కృా ఎషి చేయాలని కేసీఆర్ పార్టీ నేతలకు సూచించారు. 2019 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోని 17 ఎంపీ స్థానాల్లో 9 స్థానాల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ మూడు స్థానాల్లో గెలువు దక్కించుకుంది. బీజేపీ నాలుగు స్థానాల్లో గెలిచింది.అయితే గత ఎన్నికల్లో గెలిచిన స్థానాల కంటే ఎక్కువ స్థానాల్లో విజయం సాధించాలని బీఆర్ఎస్ ప్లాన్ చేస్తుంది.అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ఏ మేరకు అమలు చేసింది. హామీల అమలులో ఆ పార్టీ ఏ రకంగా వైఫల్యం చెందిందనే విషయాలపై ప్రజల్లో విస్తృఎతంగా ప్రచారం చేయాలని బీఆర్ఎస్ భావిస్తుంది. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ప్రజలకు అమలు చేసిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ సర్కార్ ఏ రకంగా తూట్లు పొడిచిందో వివరించాలని ఆ పార్టీ భావిస్తుంది. కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగించడాన్ని నిరసిస్తూ ఈ ఏడాది ఫిబ్రవరి 13న నల్గొండ వేదికగానే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసింది.ఈ సభ నిర్వహించి నెల రోజులు కాకముందే కరీంనగర్ వేదికగా మరో బహిరంగ సభను ఆ పార్టీ నిర్వహించనుంది.

## మహిళలు రాజకీయాల్లో రాణించాలి : మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య



తిరుపతి: మహిళలు రాజకీయాల్లో కూడా రాణించాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. మంగళవారం నాడు తిరుపతిలో పర్యటించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో మహిళలు ముందుకొస్తారని.. వురుషులు వెనక్కి వెళ్తారని చెప్పారు. మనం ఇప్పటి దాక వురుషాధిక్య సమాజాన్ని చూశామని... రానున్న రోజుల్లో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తారని తెలిపారు. 1983 నుంచి ప్రముఖ గాంధీయే వాది..రాస్ మునిరత్నం తనకు ఎంతో ఆప్తుడని ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరమని చెప్పారు. మహిళా సాధికారత.. స్త్రీ సంక్షేమానికి రాస సంస్థ పెద్దపీట వేసిందని అన్నారు. నిస్వార్థ సంఘ సేవ కార్యక్రమాల్లో మునిరత్నం ముఖ్యులు అని చెప్పారు. దేశవ్యాప్తంగా 18% నిరక్షరాస్యత ఉందని..ఇప్పటికీ లింగ వివక్ష భేదం ఉందని అన్నారు. మహిళలను తక్కువగా చూడడం..స్త్రీ..వురుషుల మధ్య తేడా చూస్తున్నారని చెప్పారు. వ్యక్తిగత విలువలు, విశ్వాసాలు మహిళా సాధికారతకు వునాదులు వేస్తాయన్నారు. గ్రామాల్లో 50% ఉన్న మహిళలకు ఎలాంటి అభివృాఎద్ధి లేదని చెప్పారు. మహిళలకు అన్ని రకాలు సమాన హక్కులు రావాలని తెలిపారు. స్వేచ్ఛ, స్వతంత్రంతో పాటు ఆర్థిక సుసంపద కూడా మహిళలకు ముఖ్యమని వివరించారు. వురుషులతో సమానంగా మహిళలకు ఆస్తిలో వాటా ఇవ్వాలని.. అప్పుడే స్త్రీ అన్నింటిలో రాణించగలదని చెప్పారు.
భేటీ బచావో..భేటి పడావో.. భేటి బడావ్..ఆడపిల్లలను రక్షించుకో..ఆడపిల్లను చదివించుకో..ఆడపిల్లలను ముందుకు తీసుకెళ్లడం చాలా అవసరం అని పేర్కొన్నారు. మహిళా బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందింది..త్వరలోనే అది కార్యరూపం దాల్చాలని కోరారు. భారతదేశాన్ని పిత్ృాఎభూమి అని పిలవమని.. మాత్ృాఎభూమి అంటామని అన్నారు. మూర్తికి కూడా తగినటువంటి గౌరవాన్ని, స్థానాన్ని.. సమాజంలో రాజకీయ, ఆర్థిక వ్యవస్థలో కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. స్త్రీ చదువుకుంటే.. కుటుంబమంతా చదువుకుంటుందని చెప్పారు.

# సైకిలెక్కిన మంత్రి గుమ్మనూరు

- గుంతకల్లు నుంచి పోటీకి అవకాశం
- బోయ సామాజిక వర్గానికి చెందిన వారు కలసి వస్తారని నమ్మకం
- ఇంకా ఎటూ తేల్చి చెప్పని తెలుగుదేశం అధిష్టానం
- అయితే ముందస్తు హామీతోనే వైసిపిని వీడారన్న అనుచర గణం



విజయవాడ : ఎట్టకేలకు మంత్రి గుమ్మనూరు జయరాం వైసిపి విడుతున్నట్టు ప్రకటించారు. వైసిపి పార్టీకి మంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఇన్ని రోజులు మంత్రి గుమ్మనూరు జయరాం టిడిపిలోకి వస్తున్నారంటూ వస్తున్న ఊహాగానాలకు మంత్రి గుమ్మనూరు జయరాం ముగింవు పలుకుతూ తాను టిడిపిలో చేరనున్నట్లు మీడియా ముఖంగా ప్రకటించారు. . విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ మేరకు ఆయన ప్రకటించారు. వైకాపా ప్రాథమిక సభ్యత్వంతో పాటు ఎమ్మెల్యే, మంత్రి పదవులకీ రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. నేడు మంగళగిరిలో తెదేపా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జయహో బీసీ సభలో ఆ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. సీఎం జగన్ విధానాలతో విసుగుచెందానని గుమ్మనూరు విమర్శించారు.కర్నూలు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయాలని జగన్ అడిగారు. నాకు అది ఇష్టం లేదు. తెదేపా తరవున గుంతకల్లు నుంచి పోటీ చేస్తా. తాడేపల్లిలో ఇద్దరు వూజారులు ఉన్నారు. గుడిలో శిల్పం మాదిరిగా జగన్ తయారయ్యారు. సజ్జల రామకృాఎష్ణారెడ్డి, ధనుంజయరెడ్డి చెప్పిందే ఆయన చేస్తున్నారు అని ఆరోపించారు. అంతా బాగానే ఉంది అసలు రాజకీయం ఇప్పుడే మొదలు కాబోతుందా.. అసలు గుమ్మనూరు జయరాం కర్నూలు జిల్లాలోని సొంత నియోజకవర్గ ఆలూరు నుంచి పోటీ చేస్తారా లేక అనంతవురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారా.
మంత్రి గుమ్మనూరు జయరాం వ్యవహారం కర్నూలు జిల్లా వైసీపీలో హాట్ టాపిక్గా మారిపోయింది. కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్న జయరాం గత కొంతకాలంగా వైస్సార్సీపీకి దూరం అవుతున్నారని జిల్లాలో గట్టిగా వినిపించింది. ఎట్టకేలకు ఆ ప్రచారం నిజమైంది.. వైసీపీ నీ వీడి సైకిల్ ఎక్కుతున్నారు తనే స్వయంగా ప్రకటించాడు. కర్నూలు జిల్లా ఆలూరు వైసీపీ టికెట్ లేదని అధిష్టానం చెప్పడంతో సైలెంట్గా ఉన్న గుమ్మానూర్ జయరాం కొన్ని రోజులు కాంగ్రెస్ పార్టీ మరికొన్ని రోజులు అనంత జిల్లాల్లో రాయదుర్గం టికెట్ కావాలని ఇలా రకరకాల ప్రచారాలు జరిగాయి.. ఫైనల్ గా గుమ్మనూరు జయరాం గుంతకల్లు నియోజకవర్గాన్ని ఎంచుకున్నారు. ఇంతకీ గుంతకల్ నియోజకవర్గాన్ని ఎంచుకివటానికి ప్రధానంగా గుంతకల్ ప్రాంతం తన సొంత ఊరు గుమ్మనూరు సరిహద్దులో ఉండడం.. అదీకాక బళ్లారికి అత్యంత సమీపంగా ఉండడం.. అదేవిధంగా గుంతకల్లులో ఆయన బంధు వర్గం, సామాజిక వర్గం బలంగా ఉంది.

కుమారుడు టీడీపీలోకి వస్తారని ఊహాగానాలు

దీంతో మంత్రి గుమ్మనూరు జయరాం గుంతకల్లు టిడిపి టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి గత కొద్ది రోజులుగా గుమ్మనూరు జయరాం కుమారుడు ఈశ్వర్ గుంతకల్లు టిడిపి నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. తన కుమారుడు కాకుండ ఏకంగా తనే బరిలోకి దిగి అందరికీ షాక్ ఇచ్చాడు గుమ్మనూరు. అది కాకుండా గుంతకల్ లో టీడిపి లో ఇప్పటివరకు జితేంద్ర గౌడ్ నియోజకవర్గం ఇన్చార్జిగా కొనసాగుతున్నాడు. 2014 ఎన్నికల్లో గుంతకల్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. గతంలో కూడా ఆయన కుటుంబ సభ్యులే గుంతకల్లు నియోజకవర్గం. ప్రస్తుతం జితేంద్ర గౌడ్ వయోభారంతో ఉన్నప్పటికీ సరైన వారసత్వం లేక జితేంద్ర గౌడ్ ఇబ్బంది పడుతున్న పరిస్థితి. మరోవైవు గుంతకల్లు నియోజకవర్గం పై ఆయుర్వేదం బిసి నేతలు చూవు కూడా ఉంది. పార్టీని నడిపించే అంత కెపాసిటీ లేదని బహిరంగ రహస్యం. టీడిపి కూడా గట్టి నాయకుడి కోసం చాన్నల్లు గా వేతుకులాట చేస్తూనే ఉంది. కానీ ఇన్నాళ్లకు ఒక నాయకుడు దొరికాడ అన్న ప్రచారం సాగుతోంది. అందులోనూ గుంతకల్లు నియోజకవర్గంలో గెలుపోటములు నిర్ణయించేది బీసీ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లే. ప్రధానంగా 25% ఓటు బ్యాంకు బోయ సామాజిక వర్గానికి చెందిన వారే ఉన్నారు. గుమ్మనూరు జయరాం గుంతకల్లు నుండి పోటీ చేస్తే తనకు కలిసి వస్తుంది అన్న కోణంలో పోటీకి సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ ప్రచారానికి బలం చేకూర్చే విధంగా అటు గుమ్మనూరు జయరాం సోదరుడు నారాయణ గుంతకల్లు వచ్చి కొంతమంది సన్నిహితులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు.. అదేవిధంగా గుంతకల్లు నియోజకవర్గానికి ప్రక్కనే ఆలూరు నియోజకవర్గం ఉండడం.. ఆలూరు నియోజకవర్గానికి చెందిన నాయకులు, ప్రజలు గుంతకల్లుతో ఎక్కువగా సంబంధ బాంధవ్యాలు కలిగి ఉండడం కూడా గుమ్మనూరు జయరాంను గుంతకల్లు వైవు చూసేలా చేస్తుంది. గుంతకల్లు నుండి గుమ్మనూరు జయరాం తెలుగుదేశం అభ్యర్థిగా బరిలో దిగడం ఖాయం కావడంతో.. ఇప్పటివరకు ఉన్న తెలుగుదేశం నాయకులు గానీ, కేదర్ గాని అతనికి ఎంతవరకు సహకరిస్తారు అన్నది ప్రశ్నగా మారింది. ఎందుకంటే గుంతకల్ లో డజను మంది టీడిపి నాయకులు ఉన్నారు ... ఆయన రాకను ఎంతవరకు సహరిస్తారు అనేది క్వశ్చన్ మార్క్.. అలాగే నిన్నటి వరకు టిడిపి నాయకులు గుమ్మనూరు జయరాంను బెంజి మంత్రి.. బెంజి మంత్రి అంటూ విమర్శించారు. ఇవాళ అదే బెంజ్ మంత్రిని టిడిపిలోకి ఆహ్వానించి టికెట్ ఎలా ఇస్తారు? అని ప్రశ్నించే అవకాశం ఉంది. పైగా అధికార పక్షం కూడ కూడా టీడీపీని విమర్శలతో ఇరకాటంలో పడేసే అవకాశం ఉంది.... మరి ఎన్ని అనుకూలతలు ఉన్నాయో అన్నే ప్రతికూలతలు కూడ ఉండడంతో మంత్రి గుమ్మనూరు జయరాం ఎలా జయిస్తాడో అనేది వేచి చూడాలి.

## బీసీలు అంటేనే భరోసా.. బాధ్యత..



బీసీలు అంటేనే భరోసా.. బాధ్యత.. భవిష్యత్తు అని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో జరిగిన జయహో బీసీ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. బీసీలంటే బలహీనవర్గాలు కాదని.. బలమైన వర్గాలుగా మార్చింది ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. చంద్రబాబు వచ్చాక బీసీలను మరింత ప్రోత్సహించారని చెప్పారు. ఇప్పుడు వారిలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తామన్నారు. తెదేపా హయాంలో బీసీ సాధికార కమిటీలు ఏర్పాటు చేశాం. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు ఇచ్చాం. ఆదరణ పథకానికి రూ. వెయ్యి కోట్లు కేటాయించాం. వారికోసం కేంద్రంలో ప్రత్యేక శాఖ ఉండాలని తెదేపానే తీర్మానం చేసింది. జగన్ వచ్చాక స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు తగ్గించారు. బీసీ సబ్ప్లాన్ నిధులు రూ.75వేల కోట్లు పక్కదారి పట్టించారు. బీసీలంటే అతనికి చిన్నచూవు.. వారికి అపాయింట్మెంట్ కూడా ఇవ్వరు. బీసీలకు రాష్ట్రంలో, దేశంలో అనేక పదువులు ఇచ్చిన ఘనత తెదేపాదే. వారి పట్ల తెదేపాకు చిత్తశుద్ధి ఉంది. మంగళగిరిలో నేను ఓడినా.. అనేక అభివృాఎద్ధి కార్యక్రమాలు చేపట్టాఅని వివరించారు.

బిసిలను చట్టసభలకు పంపిన ఘనత టిడిపిదే...

టీడీపీ ఎంపీ కింజరావు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ దేశంలో ప్రతి రోజు బీసీలు కష్టపడితేనే దేశం ముందుకు సాగుతుందన్నారు. బట్టలు శుభ్రపర్చాలన్నా, జుట్టు సరిచేయాలన్నా, గుడి తలువులు తెరవాలన్నా బీసీలే మనకి కనిపిస్తారు. స్వాతంత్రం వచ్చాక బీసీలు ఎంతో మందివి పల్లకీలు మోశారు కానీ ఎన్టీఆర్ పార్టీ స్థాపించి బీసీలను పల్లకి ఎక్కించారని బీసీలను చట్ట సభలకు పంపిన ఘనత ఎన్టీఆర్ దే అన్నారు. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు నాయుడు వేల కోట్లతో బీసీలకు సంక్షేమ పథకాలు అందించారు. కార్పోరేషన్లు, ఆధరణ పనిముట్లు వంటి వాటితో బీసీలు స్వయం ఉపాధి కల్పించారని తెలిపారు. వైసీపీ పాలనలో అత్యధికంగా నష్టపోయింది బీసీలే రూ. 74 వేల కోట్ల బీసీ సభ్ ప్లాన్ నిధులు మళ్లించిన దుర్మార్గుడు జగన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు.

బీసీ అనే పదానికి గుర్తింవు దేశం హయాంలోనే

పొలిట్ బ్యూరో సభ్యులు కిమిడి కళా వెంకట్రావు, మాట్లాడుతూ బీసీ అనే పదానికి గుర్తింవు వచ్చింది తెలుగుదేశం పార్టీలేనన్నారు. ప్రతి బీసీని నాయకుడిగా తీర్చిదిద్దిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అనటంలో సందేహం లేదన్నారు. ఉమ్మడి 13 జిల్లాల్లో ఎక్కడ బీసీలున్నారని గుర్తించి సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం చేసిన వ్యక్తి చంద్రబాబు. బీసీలకు రాజ్యాధికారం ఇవ్వాలంటే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెట్టిన వ్యక్తి చంద్రబాబు అని ప్రశంసించారు.ఈ సందర్భంగా వైసిపిలో మంత్రి పదవికి, సభ్యత్వానికి రాజీనామా చేసిన గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ చిన్నప్పుడే పిల్లోడు తప్పిపోయి తిరిగి సొంత ఇంటికి వచ్చిన విధంగా ఉందని ఆనందం వ్యక్తం చేసారు. తిరిగి టీడీపీలో చేరటం నాకెంతో సంతోషంగా ఉంది- వైసీపీలో స్వాతంత్ర్యం లేదు - చంద్రబాబు ఆధ్వర్యంలో ఘన విజయం సాధిస్తాం అని ధీమా వ్యక్తం చేసారు.

# 50 ఏళ్లకే పింఛను



- బీసీ డిక్లరేషన్ విడుదల చేసిన చంద్రబాబు, పవన్
- జయహో బీసీ సభకు పోటెత్తిన ఇరు పార్టీల నేతలు, కార్యకర్తలు
- కులవృత్తులకు పునర్వైభవం
- జనాభా ప్రాతిపదికన అన్ని కులాలకు నిధులు
- అందరినీ ఆర్థికంగా పైకి తీసుకు వస్తాం
- తెలుగుదేశం అధినేత చంద్రబాబు హామీ
- బిసీల ఐక్యతతో జగన్ని ఇంటికి పంపడం ఖాయం
- జనసేన అధినేత పవన్ కళ్యాణ్



మంగళగిరి ... బీసీలను ఎమ్మెల్సీలుగా, ఛైర్మన్లుగా నియమిస్తామని చంద్రబాబు అన్నారు. స్థానిక సంస్థలలో పిల్లలు ఎక్కువున్నాసరే పోటీకి ఇబ్బందులు లేకుండా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. మంగళగిరిలో జరిగిన జయహో బిసి సభలో మాట్లాడుతూ బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకువస్తామని. వైసిపి ఆది నుంచి అణరుచి వేసే ధోరణి వల్ల చాలా మంది బీసీలు ఇబ్బందులు పడ్డారన్నారు. ఆర్థిక అభివృాఎద్ధి కోసం, జనాభా ప్రాతి పదికన నిధులు అందేలా చూస్తాం. కులగనను చేపట్టి బిసీలలో ఏఏ కులం ఎంతమంది ఉన్నారో తేలుస్తామన్నారు. వైసిపి రద్దు చేసిన బిసీలకు సంబంధించిన ప్రతి పథకం ప్రారంభిస్తామన్నారు. పెళ్లి కానుకను లక్షగా అందజేస్తామన్నారు. ప్రతి ఏటా కుల ధృాఎవీకరణ కావాలన్న అధికారుల పని పడతామని ఇంతవరకు ఉన్న ప్రతి బిసికి శాశ్వత సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. ఇప్పటికే బిసి భవనాలు నిర్మానాలు వూర్తి కాకుండా పడకేసాయని వాటిని వూర్తి చేసే పని జనసేన - టిడిపిలదన్నారు. 153 కులలకు అండగా ఉంటామని బిసీలు నాగరికతకు, సంస్కృాఎతికి సంప్రదాయాలకు చిహ్నంగా ఉన్నారన్నారు. రజకులను ఎస్సీ జాబితాలో పెట్టేలా కేంద్రంపై వత్తిడి తెస్తామన్నారు. టిటిడి , దేవాలయ కాంట్రాక్టులు, దోభీఘట్లు నిర్మిస్తామన్నారు. 559 జిఓ ద్వారా పశువుల మేతకు యాదవులకు హక్కులిస్తే ప్రభుత్వం అమలు చేసింది. చివరిక రాళ్లు కొట్టుకునే వడ్ర కులాన్ని కూడా ఇబ్బంది పెట్టారు వారిని ఎస్టీలలో చేరుస్తామన్నారు. మత్సకారులకు సంబంధించిన 217 జిఓ మళ్లీ అమలు చేస్తామన్నారు. చేనేత కార్మికులు జివస్టీ వల్ల ఇబ్బంది వుతున్నారని దానిని రద్దు చేస్తామన్నారు.

బిసీల ఐక్యతతోనే జగన్ ఇంటికి

అన్ని కులాలలో ఐక్యత చాలా అవసరం 153 బిసీ కులాలంటే జనాభాలో 53 శాతం ఉన్నాం కానీ అణగదొక్కబడుతున్నామంటే అందుకు ప్రధాన కారన ఐక్యత లేక పోవటమే . ప్రభుత్వ ఓటు చీలకుండా ఉండాలనే లక్ష్యంతోనే ఈ బిసీ వేదికను ఏర్పాటు చేసి ప్రత్యేక డిక్లరేషన్ ఉమ్మడిగా ప్రకటించాం. అని జనసేనాని పవన్ కళ్యాణ్ అన్నారు. జగన్ అధికారంలోకి రాగానే బీసీలకు అండగా ఉంటామని చెప్పి పెద్ద ఎత్తున వెన్నటిం ఉన్న అందరినీ దెబ్బకొట్టారు. ఇసుక రీచ్లని ఒక కంపెనీకి కట్టి బెట్టడంతో ఇసుక అందుబాటు లేకుండా పోయింది. దీంతో బహుజనులు ఎక్కువగా ఉండే భవన నిర్మాణ కార్మికులలో పలువురు ఆత్మహత్యలకు కారణమయ్యాడని ఆగ్రహం వ్యక్తం చేసారు. బిసీ గర్జన పేరుతో పెట్టిన సభలో ఇచ్చిన హామీలన్నీ తుంగలోకి తొక్కారని, 56 కార్పొరేషన్లుగా బిసి కార్పొరేషన్ విడగొట్టి అనునాయిలకు పదవులు ఇచ్చుకున్నారు తప్ప వాటికి పైసా విదల్చలేదు. కానీసం ఆ కార్పొరేషన్ ఎక్కడుందో, ఉంటే తనకు కనీసం కుర్చీ కుడా ఉందో లేదో ఆ ఛైర్మన్కు తెలిదన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలు నిలువుకోని జగన్ని గద్దె దింపాల్సిన అవసరం ప్రజలు గుర్తించారన్నారు. డిక్లరేషన్లో ఇచ్చిన ప్రతి హామీ అమలుకు నాది భరోసా అని తెలిపారు. మంగళగిరి ...బీసీల సమగ్రాభివృాఎద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా తెలుగుదేశం - జనసేన పార్టీలు ఉమ్మడిగా బీసీ డిక్లరేషన్ ను ప్రకటించాయి. మంగళగిరిలో జయహో బీసీ పేరుతో నిర్వహించిన వేదికపై చంద్రబాబు, పవన్ కల్యాణ్ డిక్లరేషన్ ఆవిష్కరించారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టబోయే వివిధ అంశాలను ప్రస్తావిస్తూ బీసీ డిక్లరేషన్ రూపొందించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంవు, కార్పొరేషన్, నామినేటెడ్ పదవులు, సబ్ప్లాన్ నిధులకు సంబంధించి స్పష్టమైన ప్రకటన చేశారు.

బీసీ డిక్లరేషన్లోని అంశాలు

1. బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు చేస్తాం. 5 పెన్షనను నెలకు రూ.4 వేలకు పెంచుతాం.
2. ప్రత్యేక రక్షణ చట్టం: జగన్ పాలనలో 300 మందికి పైగా బీసీలను క్రూరంగా హత్యకు గురయ్యారు. బీసీలపై దాడులు, దౌర్జన్యాల నుండి రక్షణ కోసం 'ప్రత్యేక రక్షణ చట్టం' తీసుకొస్తాం. ఎ) సామాజిక న్యాయ పరిశీలన కమిటీ ఏర్పాటు చేసి హక్కులు కాపాడుతాం.
3. బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ. లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తాం.
ఎ) వైసీపీ ప్రభుత్వం రూ.75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించింది. అధికారంలోకి వచ్చాక బీసీ సబ్ ప్లాన్ నిధులు బీసీల కోనమే వినియోగించేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.
4. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ను వైసీపీ ప్రభుత్వం 34 శాతం నుండి 24 శాతానికి తగ్గించి, 16,800 పదవులు దూరం చేశారు. అధికారంలోకి వచ్చాక 34 శాతం రిజర్వేషన్లు వునరుద్ధరిస్తాం.
ఎ) చట్ట సభల్లో బీసీలకు 33శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తాం.
బి) అన్ని సంస్థలు. నామినేటెడ్ పదవుల్లో 34% రిజర్వేషన్
సి) తక్కువ జనాభాతో, ఎన్నికల్లో పోటీ చేయలేని వర్గాలకు కో ఆప్షన్ సభ్యులుగా అవకాశం.
. ఆర్థికాభివృాఎద్ధి, ఉపాధికి ప్రోత్సాహకాలు వునరుద్ధరిస్తాం
ఎ) జనాభా ప్రాతిపదికన కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తాం.
బి) దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తాం.
సి) స్వయం ఉపాధికి ఐదేళ్లలో రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తాం.
డి) జగన్రెడ్డి 'ఆదరణ' లాంటి 30 పథకాలు రద్దు చేశారు. రూ.5000 కోట్లతో 'ఆదరణ' పరికరాలిస్తాం.
ఈ) మండల/నియోజకవర్గ కేంద్రాల్లో కామన్ వర్క్ షెడ్స్, ఫెసిలిటేషన్ సెంటర్స్ ఏర్పాటు చేస్తాం. ఎఫ్) జగన్ రెడ్డి రద్దు చేసిన పారిశ్రామిక ప్రోత్సాహకాలు వునరుద్ధరిస్తాం.
6 . చట్టబద్ధంగా కుల గణన నిర్వహిస్తాం
7. చంద్రన్న బీమా రూ.10 లక్షలతో వునరుద్ధరిస్తాం. పెళ్లి కానుకలు రూ.లక్షకు పెంవు
8. శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తాం.
9. విద్యా పథకాలు అన్నీ వునరుద్ధరిస్తాం
ఎ) నియోజకవర్గాల్లోని రెసిడెన్షియల్ స్కూళ్లను జూనియర్ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేస్తాం.
బి) షరతులు లేకుండా విదేశీ విద్య అమలు చేస్తాం.
సి) పీజీ విద్యార్థులకు కూడా ఫీజు రీయింబర్స్ మెంట్ వునరుద్ధరిస్తాం.
డి) స్టడీ సర్కిల్, విద్యోన్నతి పథకాలు వునఃప్రారంబిస్తాం. 10.బీసీ భవనాలు, కమ్యూనిటీహాళ్ల నిర్మాణాలను ఏడాదిలో వూర్తి చేస్తాం.
బీసీలు అంటే బ్యాక్ వర్డ్ క్లాసెస్ కాదు... బ్యాక్ బోన్ క్లాసెస్



## మార్చి 25న చంద్రగ్రహణం..



హైదరాబాద్... 2024 సంవత్సరంలో మొదటి చంద్రగ్రహణం మార్చి 25న హోలీ రోజున ఏర్పడుతుంది. ఖగోళ శాస్త్ర ఘటన ఈ సంవత్సరం హోలీ వేడుకలను ప్రభావితం చేస్తుందో లేదో తెలుసుకుందాం. సాధారణంగా మూడు రకాల చంద్రగ్రహణాలు ఉంటాయి. సంవూర్ణ చంద్రగ్రహణం, పాక్షిక చంద్రగ్రహణం, పెనుంబ్రల్ గ్రహణం. 2024 సంవత్సరంలో మొదటి చంద్రగ్రహణం మార్చి 25 ఏర్పడుతుంది. అదే రోజు భారతదేశంలో హోలీ పండుగ జరువుకోనున్నారు. రంగుల వేడుక దేశంలోని అతిపెద్ద పండుగల్లో ఒకటి. సంవత్సరంలో మొదటి చంద్రగ్రహణం హోలీ రోజునే వస్తుంది .భూమి నీడలోకి వెళ్లినప్పుడు చంద్రుడు చీకటిగా మారడంతో చంద్రగ్రహణం ఏర్పడుతుంది. చంద్రుడు, సూర్యుని మధ్య భూమి వచ్చినప్పుడు భూమి నీడ చంద్రుని ఉపరితలంపై పడుతుంది. అప్పుడు చంద్రుడు మసకబారతాడు. కొన్ని గంటల వ్యవధిలో చంద్రుని ఉపరితలం ఎరువు రంగులోకి మారుతుంది. ప్రతి చంద్రగ్రహణం భూమి సగం నుంచి కనిపిస్తుందని నాసా పేర్కొంది.చంద్రగ్రహణం పౌర్ణమి రోజు ఏర్పడుతుంది.మార్చి 25 ఏర్పడేది పెనుంబ్రల్ చంద్రగ్రహణం. చంద్రుడు భూమి పెనుంబ్రా లేదా దాని నీడ మందమైన బయటి భాగం గుండా ప్రయాణిస్తాడు. చంద్రుడు కొద్దిగా మాత్రమే మసకబారతాడు. 2024 మొదటి చంద్రగ్రహణం మార్చి 25న ఏర్పడుతుంది. ఆరోజు ఉదయం 10:23 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం 3:02 గంటలకు ముగుస్తుంది.చంద్ర గ్రహణం భారతదేశంలో కనిపించదు. కాబట్టి ఈసారి సూతక్ కాలం వర్తించదు. ఐర్లాండ్, బెల్జియం, స్పెయిన్, ఇంగ్లాండ్, దక్షిణ నార్వే, ఇటలీ, పోర్చుగల్, రష్యా, జర్మనీ, అమెరికా, జపాన్, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్, ఫ్రాన్స్ దేశాల్లో చంద్రగ్రహణం కనిపిస్తుంది.భారతీయ సంప్రదాయం ప్రకారం చంద్రగ్రహణానికి ముందు తొమ్మిది గంటల వ్యవధిని సూతక్ కాలం అంటారు. ఈ సమయంలో ప్రతికూల శక్తులు ఆధిపత్యం చెలాయిస్తాయని నమ్ముతారు. ఈ కాలంలో శుభకార్యాలు సాధారణంగా చేయరు. కాబట్టి ఈ సంవత్సరం హోలీ వేడుకలపై సూతక్ కాలం ప్రభావం చూవుతుందా? అంటే లేదనే చెప్పాలి. మార్చి 25 నాటి చంద్రగ్రహణం భారతదేశంలో కనిపించదు కాబట్టి సూతక్ కాలం చెల్లదు. అందువల్ల హోలీ వూజ , వేడుకలు యథావిధిగా ఎలాంటి అడ్డంకులు లేకుండా చేసుకోవచ్చు.

## విద్యుత్ పథకం అమలులో అర్హులకు అన్యాయం

- సర్కారు అనాలోచిత విధానాలతో జేబుకు చిల్లు
- ముఖ్యమంత్రికి హరీష్ రావు లేఖాస్త్రం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: నిరుపేదలకు 200 యూనిట్ల లోవు ఉచిత విద్యుత్ పథకం అమలు చేసే విషయంలో అర్హులకు జరుగుతున్న అన్యాయంను సరిదిద్దాలని మాజీ మంత్రి హరీష్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో 200 యూనిట్ల లోవు విద్యుత్ వాడుకునే వినియోగదారులకు ఎలాంటి బిల్లు వసూలు చేయవద్దనే ప్రభుత్వ పథకంలో జరుగుతున్న పొరపాటు వల్ల లక్షలాది మంది అర్హులకు అన్యాయం జరుగుతున్న విషయాన్ని మీ దృాఎష్టికి తెస్తున్నాను అని ఆయన మంగళవారం ఇక్కడ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేవలం 200 యూనిట్ల వరకు వినియోగించిన వారికి అధికారులు జీరో బిల్ ఇస్తున్నారు. కానీ ఒక్క యూనిట్ ఎక్కువ వచ్చినా సరే, మొత్తం 201 యూనిట్లకు బిల్ వసూలు చేస్తున్నారు. వినియోగదారులు ప్రతీ రోజు పొద్దున లేచి తాము ఎంత కరెంటు కాలుస్తున్నాము? మీటర్ ఎంత తిరుగుతుంది? అనేది గమనించుకోవాల్సిన పరిస్థితి తెచ్చారు. తానివ్వాల ఫ్యాన్ వేసుకోవాలా? వద్దా? లైట్ వేసుకోవాలా? వద్దా? అనేది మీటర్ రీడింగ్ చూసి నిర్ణయించుకోవాల్సిన దుస్థితికి పేదలను నెట్టడం బాధాకరం. కాబట్టి 200 యూనిట్ల కన్నా ఎక్కువ కరెంటు వాడినప్పటికీ, పై యూనిట్లకు మాత్రమే బిల్లు వేసే విధంగా నిబంధనలు రూపొందించాలని కోరుతున్నాను. 200 యూనిట్లు దాటితే, 200 యూనిట్ల వరకు అయ్యే భారాన్ని ప్రభుత్వమే భరించి, మిగతా యూనిట్ల ధరను వినియోగదారుడు చెల్లించే విధంగా బిల్లింగ్ వ్యవస్థలో మార్పులు చేయాలని విన్నవించుకుంటున్నాను. తెలంగాణ రాష్ట్రంలో 90 లక్షల మంది తెల్లరేషన్ కార్డులుంటే, ప్రభుత్వం కేవలం 30 లక్షల మందికి మాత్రమే ఈ పథకాన్ని అమలు చేస్తున్నది. మిగతా 60 లక్షల మందికి తీవ్ర అన్యాయం జరుగుతున్నది. హైదరాబాద్ నగరంలో కూడా 30 లక్షల మంది పేదలుంటే, కేవలం 10 లక్షల మందికే పథకం అమలు చేయాలని నిర్ణయించారు. మిగతా వారికి నష్టం కలుగుతుంది. మొత్తంగా కేవలం మూడో వంతు పేదలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తున్నది. రెండు వంతుల పేదలను విస్మరిస్తున్నారు. ఇది సరైంది కాదు. ఇక ఒక రేషన్ కార్డు కింద ఒక కుటుంబాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకుంటున్నారు. ఒక రేషన్ కార్డులో పేర్లున్న వారు రెండు మూడు కుటుంబాలుగా కూడా విడిపోయి బతుకుతున్నారు. వారు ఒకే ఇంట్లో వేర్వేరు పోర్షన్లలో, వేర్వేరు అంతస్తుల్లో ఉంటున్నారు. కానీ ప్రభుత్వం వారందరినీ ఒకే కుటుంబంగా లెక్క కట్టి ఒక్కరికే పథకం వర్తింప చేస్తున్నది. ఇది కూడా సరైన పద్ధతి కాదు. ఎన్ని కుటుంబాలుంటే అన్ని కుటుంబాలకు ఈ పథకాన్ని వర్తింప చేయాలని కోరుతున్నానుహరీష్ రావు ముఖ్యమంత్రి దృాఎష్టికి తెచ్చారు.



# మోడీ వారసుడు ఎవరు?

## తెరపైకి పలుగురి పేర్లు

## ప్రధానంగా వినిపించేది 'షా' న్




**బీజేపీలో వారసత్వ రాజకీయాలు ఉండవు. కాషాయ పార్టీ కుటుంబ రాజకీయాలకు దూరంగా ఉంటుంది. ఈ పార్టీకి సంబంధించినంత వరకు నా తరువాత నా కొడుకు సీఎం, పీఎం అనే కాన్సెప్ట్‌లు ఉండవు. కుటుంబ రాజకీయాలు చేస్తాయని తరుచూ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై బీజేపీ నేతలు విమర్శలు చేస్తుంటారు. అయినా సరే దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడు ప్రధాని మోదీ అనడంలో సందేహం లేదు. అయితే బీజేపీ వ్యూహాలు, విజయాల వెనుక అమిత్ షా కూడా ఉన్నారు. అందుకే ఆయనను బీజేపీ చాణక్యగా పిలుస్తుంటారు. ఇక ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా రెండవ పర్యాయం బాధ్యతలు నిర్వర్తిస్తున్న యోగి ఆదిథ్యనాథ్ అనతికాలంలోనే బీజేపీలో విశేష ఆదరణ పొందారు. పార్టీ శ్రేణుల్లో తన ఇమేజ్‌ను పెంచుకున్నారు.**

**కార్యకర్తల్లో గౌరవాన్ని పొందారు. హిందుత్వ నాయకుడు కావడం, వివాదాలు ఉన్నప్పటికీ నేరస్థుల అణిచివేతకు ఆయన అవలంబిస్తున్న విధానాలు ప్రజాదరణకు కారణవుతున్నాయి. ఈ క్రమంలో మరికొందరి నేతల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. వారి గురించి ఓ సారి చర్చిద్దాం.**

ప్రస్తుతం మన దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా పాపులారిటీ ఉన్న నేతగా ప్రధాని మోడీ నిలిచారు. ఇప్పటికే తనకున్న చర్మిష్మాతో రెండు సార్లు కాషాయ పార్టీని ఎవరు ఊహించని విధంగా అత్యధిక లోక్ సభ స్థానాలు తీసుకువచ్చి అధికారంలో నిలిపారు. అత్యంత శక్తిమంతమైన పార్టీగా బీజేపీని నిలిపారు మోడీ. ఒకటి కాదు రెండు కాదు మోడీ గొప్పతనం గురించి చెప్పుకుంటూ పోతే చాలానే ఉంటాయి. ఒక్కసారి ఆయన మాట్లాడం వింటే ఎవరైనా సైలెంట్ గా వినాల్సిందే. బీజేపీలోఆయనే మోస్ట్ పవర్ ఫుల్ లీడర్. ఎంతంటి పెద్ద నిర్ణయమైనా మోడీ తీసుకోగలరు అంతేకాకుండా దానిని గట్టిగా అమలు చేస్తారు కూడా. డీమోనిటైజేషన్, సర్జికల్ స్ట్రైక్స్ లాంటి ఎన్నో పెద్ద నిర్ణయాలను తీసుకొని ఇప్పటి వరకు ఎవరు సాహసం చేయని వాటిని కూడా మోడీ చేసి చూపించారు. బీజేపీలో డెబ్బై అయిదేళ్ళు నిండిన వారు ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకోవాలని ఒక నిబంధనను కూడా మోడీ షాలు గతంలో అమలు చేశారు. అలా చూస్తే కనుక 2024 సెప్టెంబర్ 17 నాటికి మోడీకి 75 ఏళ్ళు నిండుతాయి. అంటే 2024 మేలో మోడీ ప్రధాని పదవి చేపట్టినా ఆయన ఏణ్ణర్ధం వ్యవధిలో ఆ పదవి నుంచి దిగిపోతారు అని అంటున్నారు. అంటే నిజంగా 75 ఏళ్లకే రాజకీయాల నుంచి తప్పుకోవాలి అన్న నిబంధనను పక్కాగా అమలు చేస్తేనే. దీంతో అయితే ఇంత స్ట్రాంగ్ లీడర్ అయిన మోడీ వారసుడు ఎవరు అనే చర్చ ప్రస్తుతం కొనసాగుతుంది. మోడీ తరువాత బీజేపీలో ఎవరు ప్రధానిగా ఉండాలి అని ప్రశ్న కొనసాగుతుంది. . అయితే మోడీ తరువాత ప్రధాని పదవికి బీజేపీ ఆశావహులు ఎవరు అన్నది కూడా ఒక ఆసక్తికరమైన విషయం. మోడీ ప్రధాని కుర్చీని కనుక వదిలిపెడితే ఆ సీటులోకి రావాలని బీజేపీలో కీలక నేతలే ప్రయత్నం చేస్తున్నారు. సూటిగా చెప్పుకోవాలి అంటే మోడీ వారసుడు ఎవరు? అనే అంశంపై చర్చ జరుగుతుంది.

### అమిత్ షా



ఇక బీజేపీలో చూస్తే మోడీ తరువాత ప్లేస్ అమిత్ షాదే అంటున్నారు. ఆయన తరువాత బీజేపీలో ప్రధాన మంత్రి అవదగ్గ వ్యక్తి ఎవరు అంటే అమిత్ షాకు 29 శాతం ఓట్లు ల భిం చా య్ ని ఇండియా సీ ఓటర్ సర్వే వెల్లడించింది. అంటే నరేంద్ర మోడీ వారసుడిగా మొదటి పేరు అమిత్ షా దే అని మూడ్ ఆఫ్ ది నేషన్ పేరుతో నిర్వహించిన ఈ సర్వే తెలియచేసింది అన్న మాట. మోడీ షాలుగా ఇప్పటి బీజేపీ మారిపోయింది.

దాంతో మోడీ తరువాత ఎవరూ అంటే అమిత్ షా పేరునే చెబుతారు. అదే మూడ్ ఆఫ్ ది నేషన్ లో వెల్లడి అయింది అని అంటున్నారు. మరో వైపు ఆయన బీజేపీ పార్టీ మొత్తం వ్యవహారాలను చక్కబెడుతున్నారు. మోడీ తరువాత కేంద్రంలో ప్రధాని కావాలని అమిత్ షాకు ఉందని కూడా అంటారు. బీజేపీ వ్యూహాలు, విజయాల వెనుక అమిత్ షా కూడా ఉన్నారు. అందుకే ఆయనను బీజేపీ చాణక్యగా పిలుస్తుంటారు బిజేపిలో మాత్రం అవుడు మోడీ వారసుడిగా అమిత్ షా వస్తారు అని అంటున్నారు. ఈ సర్వేను చూసినా అదే కనిపిస్తోంది. మరి మోడీ అయిదేళ్ల పాటు ప్రధానిగా ఉంటూ 2029 లో అమిత్ షా రంగ ప్రవేశం చేస్తారా లేక మధ్యలోనే ఆయన వస్తారా అన్నది చూడాలి. కానీ ఈ సర్వే ప్రకారం చూస్తే మాత్రం మోడీ వారసుడు అమిత్ షా అనే జనాలు నమ్ముతున్నట్లుగా ఉంది మరి.

### సీఎం యోగీ ఆదిత్యనాధ్




ఆ తరువాత వరసలో యూపీ సీఎం యోగీ ఆదిత్యానాధ్ ఉన్నారు. ఆయనకు 25 శాతం మంది మోడీ వారసుడిగా ఓటేశారు. ఆయన మోడీ గద్దె దిగితే ప్రధాని కావలసిన వారు అని పేర్కొన్నారు అ హిందూ మతం కోసం టార్చ్ బేరర్గా యోగి 'విహాద్ హిందూ' కార్డును కూడా ఆడాడు, స్వూ ఎహతో, ప్రధాన హిందూ ఓటర్లలో మాత్రమే కాకుండా, దాదావు ఓటు హక్కు లేని దళిత సమాజానికి కూడా తన ప్రజాదరణను విస్తరించడానికి ప్రయత్నించాడు. మహర్జంజ్ జిల్లాలో జరిగిన 'పచ్రుఖియా' సంఘటన తర్వాత అతని హిందూ కరడుగట్టిన వ్యక్తి ఇమేజ్ బలపడింది. గోరఖ్పూర్ మే రెహనా హైతో యోగి యోగి కెహనా హై అంటూ నినాదాలు చేయడం ప్రారంభించారు.

2002లో, అతను హిందూ యువ వాహిని, ఒక సామాజిక-సాంస్కృతిక సంస్థను స్థాపించాడు, 2005లో, యోగి ఒక శుద్ధీకరణ డ్రైవ్కు నాయకత్వం వహించారు - ఘర్ వాపసి - దీని కింద చాలా మంది హిందూ మతంలోకి 'తిరిగి' వచ్చారు.

హిందుత్వ రాజకీయాల కారణంగానే ఆయన సీఎం పదవికి ఎంపికయ్యారనేది నిజమే కానీ సీఎం అయిన తర్వాత రాష్ట్రంలో కొన్ని కఠిన చర్యలు తీసుకుని తన పరిపాలనా సామర్థ్యాన్ని చాటుకున్నారు. 2019 లోక్సభ ఎన్నికల్లో ఎస్పీ-బీఎస్పీ పొత్తు పెట్టుకున్నప్పటికీ బీజేపీ 60కి పైగా సీట్లు గెలుచుకోగలిగింది. మోడీ, షా తర్వాత దేశవ్యాప్తంగా ఆయనకు భారీ ఫాలోయింగ్ ఉంది.


### నితిన్ గడ్కరీ



ఇక నితిన్ గడ్కరీకి 16 శాతం మంది ఓటేశారు. రాజకీయ వర్గాల్లో ప్రశంసలు అందుకుంటున్న అగ్రనేత నితిన్ గడ్కరీ ప్రధానమంత్రి అయితే బావుంటుందని 16 శాతం మంది కోరుకుం టున్నారు.

సమస్యలకు పరిష్కారం చూపగల వ్యక్తిగా పేరు పొందిన ఆయనను ప్రతిపక్ష నాయకులు సైతం ప్రశంసిస్తుంటారు. నితిన్ గడ్కరీ ప్రస్తుతం కేంద్ర రవాణా శాఖ మంత్రిగా సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే. ఆయన మంచి నాయకుడని పరిపాలనా దక్షుడని ఈ ఓటింగ్ లో చెప్పుకొచ్చారు. అతను ప్రతిపక్షాల నుండి చాలా గౌరవం పొందుతు న్నాడు, రేపు వారు ఎన్నికల లాభం కోసం కూడా అతని విధానాలపై దాడి చేయవచ్చు. చాలా మంది ప్రధానిగాఔమ్యుడైన నితిన్ గడ్కరీని కోరుకుంటున్నారు.

### రాజ్‌నాథ్ సింగ్



రక్షణ మంత్రి శ్రీ రాజ్నాథ్ సింగ్ దేశంలోని అత్యంత సీనియర్ రాజకీయ నాయకులలో ఒకరు. ప్రస్తుతం మోడీ రాజకీయాల నుంచి పార్టీ ఆదేశాల మేరకు విరమించుకుంటే రాజ్నాథ్ సింగ్ పేరు కూడా తెరపైకి వచ్చే ఆస్కారం ఉంది. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్‌తో విద్యార్థి కార్యకర్తగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి భారతీయ జనతా పార్టీ ( జాతీయ అధ్యక్షుడిగా ఎదిగారు.

1988లో ఉత్తరప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్కు ఎన్నికయ్యాక 1991లో ఉత్తరప్రదేశ్ విద్యా మంత్రి పనిచేసి యూపీలో విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో, సిలబస్లో కాపీయింగ్ నిరోధక చట్టం మరియు వేద గణితాన్ని ప్రవేశపెట్టడం మరియు చరిత్ర పాఠ్యపుస్తకాలలోని వివిధ వక్రీకరించిన భాగాలను సరిదిద్దడం వంటి కొన్ని మైలురాయి నిర్ణయాలు తీసుకున్నారు.

మార్చి 1997లో ఉత్తరప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు, పార్టీ పునాదిని విస్తరించడంలో మరియు సంస్థను బలోపేతం చేయడంలో ఆదర్శవంతమైన నాయకత్వాన్ని అందించారు. రాజకీయ సంక్షోభం సమయంలో రెండుసార్లు బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వాన్ని రక్షించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అక్టోబర్ 2000లో, అతను భారతదేశంలో అత్యధిక జనాభా కలిగిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యాడు.

అంతకు ముందు, నవంబర్ 1999లో శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి ప్రభుత్వంలో కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రిగా పనిచేశారు. 2003లో,అటల్ బిహారీ వాజ్పేయి క్యాబినెట్లో వ్యవసాయ మంత్రి గా ప్రస్తుతం మోడీ ప్రభుత్వంలో రక్షణ మంత్రిగా పనిచేస్తున్నారు.

### ఎస్. జైశంకర్



మోదీ కేబినెట్లోని ఎస్. జైశంకర్ కు ఉన్న కుటుంబ నేపథ్యం ఏ మంత్రికీ లేదు. జైశంకర్ ప్రసిద్ధ పండిత కుటుంబానికి చెందినవారు. ఆయన తండ్రి భారత మాజీ రాయబారి కె.సుబ్రహ్మణ్యం ఆయన ని దౌత్య రంగంలో భీష్మ పితామహుడిగా చాలామంది పేర్కొంటారు. సుబ్రహ్మణ్యాన్ని అనేక ప్రభుత్వాలు పద్మ అవార్డులకు ఎంపిక చేశాయి. కానీ ఆయన వాటిని ఎప్పుడూ తీసుకోలేదు. బ్యూరోక్రాట్లు, జర్నలిస్టులు ప్రభుత్వం నుంచి ఇలాంటి గౌరవం తీసుకోవడం మానుకోవాలని ఆయన అనేవారు. కానీ మార్చి 2019లో, ఆయన కుమారుడు, ప్రస్తుత భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ బ్యూరోక్రాట్గా ఉన్నసమయంలోనే పద్మశ్రీ ని అందుకున్నారు. సుబ్రమణ్యం భారత అణు విధానానికి రూపశిల్పిగా కూడా పరిగణిస్తారు.'భారత్ మొదట అణ్వాయుధాలను ఉపయోగించదు' అనే సూత్రాన్ని అందించింది కూడా సుబ్రహ్మణ్యమే. ఎస్.జైశంకర్ వేగవంతమైన దౌత్యవేత్తగా కూడా గుర్తింపు పొందారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా ఎన్నికైనప్పుడు ఎస్.జైశంకర్ అమెరికాలో భారత రాయబారిగా ఉన్నారు. అప్పట్లో మోదీ పర్యటనకు జైశంకర్ ప్లాన్ చేసిన తీరు బాగా ఆకట్టుకుందని అంటారు. మోదీ రెండవసారి ప్రధాని అయ్యాక, ఎస్.జైశంకర్ విదేశాంగ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడే ఆయనకు ఈ బాధ్యతలు అప్పజెప్పిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే భారత ప్రధాని పదవికి జై శంకర్ కూడా అర్హుడేనని వాదనలు వినిపిస్తున్నాయి.



# తీసుకున్న చెత్త నిర్ణయమది- ఆకాశ్ చోప్రా

ఐపీఎల్-2024 సీజన్కు సన్రైజర్స్ హైదరాబాద్ కొత్త కెప్టెన్ను నియమించిన సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్కు సారథి బాధ్యతలు ఎస్ఆర్హెచ్ అప్పగించింది. మార్చి 22 నుంచి ప్రారంభం కానున్న ఐపీఎల్ 17వ సీజన్లో హైదరాబాద్ జట్టును కమిన్స్ నడిపించనున్నాడు. వేలంలో కమిన్స్ కోసం రూ.20.50 కోట్లు సన్రైజర్స్ వెచ్చించింది. అయితే కెప్టెన్సీ విషయంలో సన్రైజర్స్ తీసుకున్న నిర్ణయం పేలవమైనదని భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా అన్నాడు. తుదిజట్టులో ఉంటాడో లేడో అని చెప్పలేని ప్లేయర్ను కెప్టెన్గా నియమించారని చోప్రా విమర్శించాడు. కమిన్స్ ఐపీఎల్ గణాంకాలను పరిశీలించి కెప్టెన్గా ఎంపికచేశారా? అని ప్రశ్నించాడు. "ప్యాట్ కమిన్స్ను కెప్టెన్గా నియమించారు. అతడు ధారాళంగా పరుగులు సమర్పించుకున్నాడు. అంతేగాక బ్యాటుతోనూ మెరవలేకపోయాడు. జట్టులో ఆడేది నలుగురు విదేశీ ప్లేయర్లు మాత్రమే. కమిన్స్ కనీసం పవర్ప్లేలో, డెత్ ఓవర్లలో కూడా బౌలింగ్ చేయలేడు" "మీరు నిర్దేశించిన బాధ్యతలు కమిన్స్ నిర్వర్తించలేకపోతే పరిస్థితేంటి? విదేశీ ప్లేయర్లపై ఖర్చు చేయాల్సిన మొత్తంలో 25శాతం అతనొక్కడి కోసమే వెచ్చించారు. వన్డే వరల్డ్ కప్పు సాధించాడు. కానీ టీ20ల్లో అతను సత్తాచాటలేదు" అని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు.



## ఆఖరి టెస్ట్లో భారత్ గెలవాలంటే..

# ఆ ఇద్దరిని పక్కనపెట్టాలి

### టీమిండియా మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్

ఇంగ్లండ్తో చివరి టెస్టో భారత్ విజయం సాధించాలంటే తుది జట్టులో రెండు మార్పులు చేయాలని టీమిండియా మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ సూచించాడు. ఐదు మ్యాచ్ల సిరీస్లో ఇప్పటికే 3-1తో సిరీస్ కైవసం చేసుకున్న టీమిండియా.. మార్చి 7 నుంచి ధర్మశాల వేదికగా ప్రారంభమయ్యే ఆఖరి టెస్టో విజయమే లక్ష్యంగా సిద్ధమవుతోంది. ఈ గెలుపుతో డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్లో తమ అగ్రస్థానాన్ని పదిలం చేసుకోవాలని భావిస్తోంది. మరోవైపు ఆఖరి మ్యాచ్లోనైనా విజయం సాధించి గెలువుతో భారత పర్యటనను ముగించాలనే పట్టుదలతో ఇంగ్లండ్ ఉంది. తొడ కండరాల నొప్పితో ఈ సిరీస్ మధ్యలోనే తప్పుకున్న టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఆఖరి టెస్టు కూడా దూరమయ్యాడు. వర్క్లోడ్మేనేజ్మెంట్లో భాగంగా నాలుగో టెస్టు దూరంగా ఉన్న జస్ప్రీత్ బుమ్రా ఈ మ్యాచ్తోనే రీఎంట్రి ఇవ్వనున్నాడు. కుల్దీప్ యాదవ్ స్థానంలో అతను తుది జట్టులోకి రానున్నాడు. అయితే ధర్మశాల పిచ్ కండిషన్స్ నేపథ్యంలో టీమిండియా తుది జట్టులో రెండు మార్పులు చేసే అవకాశం ఉందని సంజయ్ బంగర్ అభిప్రాయపడ్డాడు. స్టార్ స్పోర్ట్స్ షోలో మాట్లాడిన అతను పిచ్ కండిషన్స్ నేపథ్యంలో టీమిండియా ఎక్స్ట్రా పేసర్తో బరిలోకి దిగాలని చెప్పాడు. 'భారత్ వర్సెస్ ఇంగ్లండ్ చివరి టెస్ట్ ధర్మశాలలో జరగనుంది.

ఎత్తులో ఉన్న ప్రదేశం కావడంతో అక్కడ వాతావరణం కాస్త చల్లగా ఉంటుంది. కాబట్టి బంతి స్వింగ్ అయ్యే అవకాశం ఉంది. అక్కడి మైదానం సహజ స్వభావం కూడా అదే. కండిషన్స్కు తగ్గట్లు టీమిండియాలో మార్పు ఉంటుంది. కుల్దీప్ యాదవ్ స్థానంలో జస్ప్రీత్ బుమ్రా బరిలోకి దిగనున్నాడు. టీమిండియా ముగ్గురు పేసర్లు సిరాజ్, బుమ్రా, ఆకాశ్దీప్లతో కలిసి ఆడుతోంది. అలాగే గత మూడు టెస్టో విఫలమైన రజత్ పటీదార్ స్థానంలో మరో యువ ప్లేయర్ అరంగేట్రం చేసే అవకాశం ఉంది. దేవదత్ పడిక్కల్కు టీమిండియా మేనేజ్మెంట్ అవకాశం ఇవ్వనుంది. చివరి టెస్టు టీమిండియా రెండు మార్పులతో బరిలోకి దిగనుంది. భారత్లో టెస్ట్ క్రికెట్ అనగానే విదేశీ ఆటగాళ్లు పిచ్ల గురించి ఎక్కువగా మాట్లాడుతుంటారు. ముఖ్యంగా ఇంగ్లండ్, సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా ఆటగాళ్లు ఎక్కువగా పిచ్ల గురించే చర్చిస్తుంటారు. పిచ్లు కాస్త స్పిన్కు అనుకూలంగా ఉంటే స్పిన్నర్లే ఎక్కువ వికెట్లు తీస్తారని అనుకుంటారు. కానీ ఈ సిరీస్లో భారత పేసర్లు అద్భుత ప్రదర్శన కనబర్చారు. రెండో టెస్టో బుమ్రా.. నాలుగో టెస్టో ఆకాశ్దీప్ వేసిన స్పెల్స్ అద్భుతం. ఈ రెండు మ్యాచ్లో భారత్ గెలవడానికి మఖ్య కారణం ఫాస్ట్ బౌలర్ల ప్రదర్శనే.'అని సంజయ్ బంగర్ అభిప్రాయపడ్డాడు.

# రింకూకు బీసీసీఐ ప్రమోషన్

### ధర్మశాలలో హ్యాపీగా నయా ఫినిషర్




ఇంగ్లండ్తో టెస్టు సిరీస్లో టీమిండియా ఆఖరి మ్యాచ్కు సిద్ధమవుతోంది. ఇప్పటికే 3-1తో సిరీస్ కైవసం చేసుకున్న భారత్ చివరి టెస్టులోనూ విజయం సాధించాలని పట్టుదలతో ఉంది. ప్రపంచ టెస్టు ఛాంపియనషిప్ ఫైనల్ బెర్తు సంపాదించాలంటే ప్రతి టెస్టు ఎంతో కీలకం. ఈ నేపథ్యంలో ప్రత్యర్థి ఇంగ్లండ్కు ఆఖరి పంచ్ స్ట్రాంగ్గా ఇవ్వాలని రోహిత్సేన భావిస్తోంది. గురువారం నుంచి ధర్మశాల వేదికగా భారత్-ఇంగ్లండ్ మధ్య చివరి టెస్టు జరగనుంది.

పిచ్, వాతావరణ పరిస్థితులు భారత్కు కంటే ఇంగ్లండ్కు అనుకూలంగా ఉండనున్నాయి. అయితే బీసీసీఐ ఆదేశాలతో ధర్మశాలకు టీమిండియా నయా ఫినిషర్ రింకూ సింగ్ చేరుకున్నాడు. టెస్టు జట్టులో రింకూ భాగం కానప్పటికీ భారత జట్టుతో కలిసి సందడి చేశాడు. ఫొటోలకు ఫోజులు ఇచ్చాడు. భారత జట్టు సోమవారం ప్రాక్టీస్కు కాస్త దూరంగా ఉంది. ఫొటోలతోనే బిజీగా ఉంది. జూన్లో జరగనున్న టీ20 ప్రపంచ కప్ కోసం ఈ ఫొటో సెషన్ జరిగినట్లు తెలుస్తోంది. వరల్డ్ కప్కు ఎంపికయ్యే ప్రాబబుల్స్తో ఫొటో సెషన్ను బీసీసీఐ నిర్వహించింది. ఐపీఎల్తో పాటు ఇటీవల జరిగిన దక్షిణాఫ్రికా, అఫ్గానిస్థాన్ టీ20 సిరీస్లో రింకూ సత్తాచాటిన విషయం తెలిసిందే.

ప్రశాంతతో ఉంటూ మ్యాచ్లను ముగించే సత్తా ఉన్న రింకూ టాలెంట్కు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ రాహుల్ ద్రవిడ్ ఫిదా అయ్యారు. మెగాటోర్నీలో రింకూ స్థానం ఖరారైందని గతంలోనే పరోక్షంగా వెల్లడించారు. ప్రపంచకప్ జట్టులో దాదాపు 9 నుంచి 10 మంది ఆటగాళ్లు ఎంపిక ఫిక్స్ అయిపోయిందని అఫ్గానిస్థాన్ సిరీస్ ముగిసిన అనంతరం రోహిత్ పేర్కొన్న విషయం తెలిసిందే. తాజా ఫొటో సెషన్తో టీ20 వరల్డ్ కప్ జట్టు ఎంపికకు ఐపీఎల్ ప్రదర్శనను పరిగణన నామమాత్రమే అని స్పష్టమవుతోంది. రింకూ ఎంపిక ఖరారైందని తెలుస్తోంది. ఇంగ్లండ్ టెస్టు సిరీస్ ముగిసిన అనంతరం మార్చి 22 నుంచి జరగనున్న ఐపీఎల్లో భారత ఆటగాళ్లు పాల్గొననున్నారు. ఐపీఎల్ ముగిసిన తర్వాత వరల్డ్ కప్ కోసం అమెరికా, వెస్టిండీస్కు టీమిండియా పయనమవుతోంది. జూన్లో జరగనున్న ఈ పోట్టి కప్కు అమెరికా-వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న సంగతి తెలిసిందే.

# చరిత్ర సృష్టించిన భారత జట్లు





భారత టేబుల్ టెన్నిస్ జట్లు చరిత్ర సృష్టించాయి. తొలిసారి ఒలింపిక్స్కు అర్హత సాధించాయి. గతంలో ఒలింపిక్స్కు పురుషుల, మహిళల సింగిల్స్ విభాగంలో ఆటగాళ్లు అర్హత సాధించినప్పటికీ, టీమ్ విభాగంలో జట్టుగా పోటీపడటం ఇదే తొలిసారి. ప్రపంచ ర్యాంకింగ్స్ ఆధారంగా మన టేబుల్ టెన్నిస్ జట్లు మెగా ఈవెంట్లో బరిలోకి దిగనున్నాయి. ఈ ఏడాది పారిస్లో ఒలింపిక్స్ జరగనున్న విషయం తెలిసిందే. ఇటీవల దక్షిణ కొరియాలో ప్రపంచ టీమ్ ఛాంపియన్షిప్ జరిగింది. ఈ ఈవెంట్లో క్వార్టర్ ఫైనల్కు చేరిన ఎనిమిది జట్లు ఒలింపిక్స్కు నేరుగా అర్హత సాధించాయి.

మిగిలిన ఒలింపిక్ బెర్తులకు ర్యాంకింగ్ ఆధారంగా అర్హత సాధించిన జట్లను సోమవారం ప్రకటించారు. టాప్-16 ర్యాంకింగ్స్లోవు ఉన్న జట్లను ఎంపిక చేశారు.దీంతో ప్రిక్వార్టర్ ఫైనల్కు చేరి ర్యాంకింగ్ను మెరుగుపరుచుకున్న మన జట్లు మెగా ఈవెంట్లో పోటీపడే ఛాన్స్ దక్కించుకుంది.

ఉమెన్స్ టీమ్ 13వ ర్యాంక్, పరుషుల జట్టు 15వ ర్యాంక్కు చేరాయి. భారత్తో పాటు మహిళల ఈవెంట్లో పోలెండ్ (12), స్వీడన్ (15), థాయ్లాండ్; పురుషుల విభాగంలో క్రొయేషియా (12), భారత్ (15), స్లొవేనియా (11) పారిస్ ఒలింపిక్స్కు అర్హత సాధించాయి. ప్రపంచ టీమ్ ఛాంపియన్షిప్లో మహిళల జట్టులో ఆకుల శ్రీజ, మనిక బత్రా, ఐహిక ముఖర్జీ, దియా, అర్చన్ కామత్ గొప్పగా పోరాడిన విషయం తెలిసిందే. అలాగే మెన్స్ టీమ్లో అచంట శరత్ కమల్, సత్యన్ జ్ఞానశేఖరన్, మానవ్ ఠక్కర్, హర్మీత్ దేశాయ్, మనుషా సత్తాచాటారు. కాగా, టేబుల్ టెన్నిస్ స్టార్ ప్లేయర్ శరత్ కమల్ అయిదోసారి ఒలింపిక్స్ ఆడనున్నాడు. గతంలో జట్టుగా కాకుండా వ్యక్తిగతంగా బరిలోకి దిగాడు.

# అంధుల క్రికెట్ కోసం...

# హ్యుందాయ్ మోటార్ ఇండియా సమర్థ్ ఛాంపియన్షిప్



గురుగ్రామ్, : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ జు తన కార్పొరేట్ చొరవ కింద అంతర్జాతీయ ద్వైపాక్షిక అంధుల పురుషుల క్రికెట్ సిరీస్ను ప్రకటించింది - హ్యుందాయ్ చేత సమర్థ్. హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ దాతృత్వ విభాగం హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఇది వికలాంగులకు అవగాహన కల్పించడానికి మరియు వారికి వీలు కల్పించే ప్రయత్నం. ఈ క్రికెట్ సిరీస్ను ఎన్జీగస్వామి, 'సమర్థనం ట్రస్ట్ ఫర్ ది డిసేబుల్డ్', 'క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్ ఇన్ ఇండియా' సహకారంతో నిర్వహిస్తోంది. 5 మ్యాచ్ల సిరీస్లో భారత పురుషుల అంధుల క్రికెట్ జట్టు తలపడనుంది. శ్రీలంక పురుషుల అంధుల క్రికెట్ జట్టు. 2024 మార్చి 11 నుంచి 15 వరకు న్యూఢిల్లీలోని కర్నైల్ సింగ్ స్టేడియంలో మ్యాచ్లు జరగనున్నాయి. హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ కార్పోరేట్ వ్యవహారాల ఏవిపి వర్టికల్ హెడ్ పునీత్ ఆనంద్ మాట్లాడుతూమానవత్వం కోసం ప్రోగ్రెస్ అనే మా ప్రపంచ దృష్టితో మార్గనిర్దేశం చేస్తూ, హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ నవంబర్ 2023లో సమర్థ్ చొరవను ప్రారంభించింది. వైకల్యాలున్న వ్యక్తుల కోసం అవగాహన, చైతన్యం మరియు మరింత సమగ్ర సమాజాన్ని సృష్టించడం ఈ చొరవ. హ్యుందాయ్ యొక్క 'క్రియేటింగ్ షేర్డ్ వాల్యూస్' డైరెక్షన్లో 'కొనసాగింపు' కింద, హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్ దృష్టి లోపం ఉన్న క్రికెటర్లకు మద్దతుగా 'సమర్థనం ట్రస్ట్ ఫర్ ది డిసేబుల్డ్'తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. భారతదేశంలో క్రికెట్ కేవలం క్రీడను మించిపోయింది; అది మనల్ని ఏకం చేసే సాంస్కృతిక మూలస్తంభం. అందువల్ల, వికలాంగులకు సమాజంలో సమానత్వాన్ని మరింత బలోపేతం చేయడానికి మరియు ప్రోత్సహించడానికి మేము బ్లైండ్ క్రికెట్ని ఎంచుకున్నాము. భారతదేశం మరియు శ్రీలంక మధ్య ప్రారంభ అంతర్జాతీయ ద్వైపాక్షిక అంధుల పురుషుల క్రికెట్ సిరీస్ను ప్రకటించినందుకు మేము సంతోషిస్తున్నాము. హ్యుందాయ్ మోటార్ ఇండియాలో, మేము భారతదేశం యొక్క సమగ్ర వృద్ధికి కట్టుబడి ఉన్నాము మరియు మా సామాజిక కార్యక్రమాల ద్వారా మరింత సానుభూతిగల సమాజాన్ని నిర్మించాలని ఆకాంక్షిస్తున్నాము, 'ఎర్త్,' 'మొబిలిటీ,' మరియు 'ఆశ.' మేము వినోదభరితమైన సిరీస్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాము మరియు మైదానంలో కొన్ని అసాధారణమైన ప్రదర్శనలను చూడటానికి ఎదురుచూస్తున్నామన్నారు.

సిఏబిఐ చైర్మన్, డాక్టర్ మహంతేష్ కివాదాసన్నవర్ మాట్లాడుతూ, ఢిల్లీలో 'సమర్త్' చొరవ కింద అంతర్జాతీయ ద్వైపాక్షిక అంధుల క్రికెట్ సిరీస్ను నిర్వహించడానికి హ్యుందాయ్ మోటార్ ఇండియాతో భాగస్వామ్యం కావడం మాకు గౌరవంగా ఉంది. ఇది మా ఆటగాళ్లకు చాలా అవసరమైన అవకాశాలను అందించడానికి ముఖ్యమైన దశ. అంధుల క్రికెట్ను ప్రోత్సహించే ఈ సహకారాన్ని కలిగి ఉన్నందుకు మేము చాలా సంతోషంగా ఉన్నాము. ఇటీవల దుబాయ్లో జరిగిన క్రికెట్ సిరీస్లో మేము సిరీస్ను గెలుచుకోవడం ద్వారా బాగా చేసాము మరియు రాబోయే కాలంలో జట్టు మరింత మెరుగ్గా రాణిస్తుంది టోర్నమెంట్. అని వివరించారు. ద్వైపాక్షిక క్రికెట్ సిరీస్పై వ్యాఖ్యానిస్తూ, భారత పురుషుల అంధుల క్రికెట్ జట్టు కెప్టెన్ దుర్గారావు టొంపకి మాట్లాడుతూ, ప్రపంచంలోని అత్యుత్తమ జట్లతో అనేక క్రికెట్ టోర్నమెంట్లను నిర్వహించాలని మా ఆటగాళ్లందరూ కలలు కంటున్నారు. మేము విజయవంతమైన సిరీస్ని కలిగి ఉన్నాము. దుబాయ్లో, అనేక ఒడిదుడుకుల తర్వాత మేము సిరీస్ను సునాయాసంగా గెలుచుకున్నాము. రాబోయే రోజుల్లో పాకిస్తాన్పై విజయం మరింత సానుకూల శక్తిని తెచ్చిపెట్టింది. ఈ మ్యాచ్లు ఈ ఏడాది నవంబర్లో జరగనున్న 4వ 20 ప్రపంచకప్కు సిద్ధం కావడానికి మాకు సహాయపడతాయి. హ్యుందాయ్ మోటార్ ఇండియా, క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్ ఇన్ ఇండియా మరియు సమర్థనమ్ ట్రస్ట్ ఫర్ ది డిసేబుల్డ్ దేశం కోసం ఆడే అవకాశాన్ని నిరంతరం అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అని తెలిపారు.

# టీమిండియాలో అతడు చాలా డేంజర్ : జో రూట్




అయిదు టెస్టుల సిరీస్లో భాగంగా గురువారం నుంచి భారత్-ఇంగ్లండ్ ఆఖరి టెస్టు ఆడనుంది. ఇప్పటికే సిరీస్ను టీమిండియా 3-1తో కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ధర్మశాల వేదిక జరగనున్న ఆఖరి టెస్టు నామమాత్రమైనప్పటికీ ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్కు అవకాశాలు మెరుగుపర్చుకోవడానికి ఇరుజట్లకు ఇది కీలకమే కానుంది. అయితే భారత జట్టులో సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ను ఎదుర్కోవడం చాలా కష్టతరమని ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ పేర్కొన్నాడు. యాష్ సంధించే బంతులు బ్యాటర్లకు సవాలుగా ఉంటాయని తెలిపాడు. ఇటీవల టెస్టుల్లో అశ్విన్ 500 వికెట్లు సాధించిన సంగతి తెలిసిందే. ఈ ఘనత సాధించిన రెండో భారత బౌలర్ అశ్విన్. అంతకుముందు అనిల్ కుంబ్లే 500 వికెట్లు మార్కు అందుకున్నాడు.

"ప్రత్యర్థిని ఔట్ చేయడానికి అశ్విన్ ఎప్పటికప్పుడు కొత్తమార్గాలను అన్వేషిస్తూ ఉంటాడు. సంప్రదాయ ఆఫ్ స్పిన్నర్లకు భిన్నంగా అశ్విన్ క్రీజును ఉపయోగిస్తాడు. ఓవర్ స్పిన్, సైడ్ స్పిన్, స్టంప్స్ను టార్గెట్ చేసే బాల్స్, క్యారమ్ బాల్స్, వైడర్గా బౌలింగ్ చేయడం.. ఇలా అన్నిరకాలుగా అశ్విన్ బంతులు సంధిస్తుంటాడు" "అశ్విన్ నుంచి వచ్చే ప్రమాదాలకు సిద్ధంగా ఉండాలి. అతడిపై పైచేయి సాధించాలంటే అద్భుతమైన నైపుణ్యాలు ఉండాలి. అంతేగాక అశ్విన్ మునపటి బంతిలా తర్వాత బంతిని విడుదల చేయడు. ఒక బంతిని ఆడకుండా వదిలిస్తే, తర్వాత బంతిని కచ్చితండా ఆడేలా బౌలింగ్ చేస్తాడు. బ్యాటుకు ఎడ్జ్ తీసుకునేలా బంతులు విసురుతాడు" అని జో రూట్ పేర్కొన్నాడు. ఆఖరి మ్యాచ్ జరగనున్న ధర్మశాల టెస్టు అశ్విన్కు ఎంతో స్పెషల్ కానుంది. తన కెరీర్లో అశ్విన్ 100వ టెస్టు ఆడుతున్నాడు. ఈ నేపథ్యంలో అందరి చూపు అశ్విన్పై నెలకొంది. సాధారణంగానే ప్రత్యర్థిపై రెచ్చిపోయే అశ్విన్ తనకు ప్రత్యేకమైన టెస్టులో ఎలాంటి ప్రదర్శన చేస్తాడనే ఆసక్తి అందరిలోనూ పెరిగింది. మరోవైపు ఇంగ్లండ్ ప్లేయర్ జానీ బెయిర్స్టో కూడా 100 టెస్టు మ్యాచ్ ఆడనుండటం విశేషం.


# అతనిదే తప్పు

### జట్టు మొత్తాన్ని నూతిలో తోసేశాడు




రంజీ ట్రోఫీలో సెమీఫైనల్లో ముంబై చేతిలో తమిళనాడు ఘోర పరాజయాన్ని చవిచూసిన సంగతి తెలిసిందే. ఇన్నింగ్స్ 70 పరుగుల తేడాతో తమిళనాడు ఓటమిపాలైంది. అయితే ఓటమికి ప్రధాన కారణం తమిళనాడు కెప్టెన్ సాయి కిశోర్ అని ఆ జట్టు కోచ్ సులక్షన్ కులకర్ణి సంచలన వ్యాఖ్యలు చేశాడు. తొలి రోజు ఆటలో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నప్పుడే తమిళనాడు ఓడిపోయిందని పేర్కొన్నాడు. గుర్రాన్ని నీటి వద్దకు తీసుకెళ్లగలమని, కానీ గుర్రమే నీళ్లు తాగాలని ఎద్దేవా చేశాడు. కెప్టెన్, జట్టుపై కోచ్ చేసిన ఈ వ్యతిరేక వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న తమిళనాడు తొలి ఇన్నింగ్స్లో 146 పరుగులకు ఆలౌటైంది. అనంతరం ముంబై 378 పరుగుల భారీ స్కోరు సాధించింది. కెప్టెన్ సాయి కిశోర్ చెలరేగడంతో ఓ సందర్భంలో ముంబై 106 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయింది. కానీ లోయర్ ఆర్డర్లో వచ్చిన శార్దూల్ ఠాకూర్ (109; 104 బంతుల్లో), తనుష్ కొటియన్ (89; 126 బంతుల్లో) కీలక ఇన్నింగ్స్ను ఆడి జట్టుకు భారీ స్కోరును అందించారు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్లో తమిళ జట్టు 162 పరుగులకే కుప్పకూలింది. దీంతో కెప్టెన్ సాయి కిశోర్పై కోచ్ కులకర్ణి విమర్శలు గుప్పించాడు. "నేను సూటిగా మాట్లాడతాను. తొలి రోజు ఉదయం 9 గంటలకే మేం మ్యాచ్ ఓడిపోయాం. వికెట్ను పరిశీలించిన తర్వాత పరిస్థితులు ఎలా మారుతాయో నాకు అర్థమైంది. కోచ్గా, ముంబై వాసిగా ఇక్కడి పరిస్థితులపై అనుభవం ఉంది. మేం టాస్ గెలిచాం. కోచ్ వ్యాఖ్యలను టీమిండియా, తమిళనాడు క్రికెటర్ దినేశ్ కార్తీక్ తీవ్రంగా తప్పుపట్టాడు.

# గామి స్క్రీన్‌ప్లేచాలా గ్రిప్పింగ్‌గా ఉంటుంది



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'గామి'. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్పై కార్తీక్ శబరీష్ నిర్మించిన ఈ చిత్రంలో చాందినీ చౌదరి కథానాయిక. ఈ సినిమాకు క్రౌడ్ ఫండ్ చేశారు. వి సెల్యులాయిడ్ ప్రజెంట్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ రెస్పాన్స్ తో హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేసింది. ఈ చిత్రం మార్చి 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపధ్యంలో దర్శకుడు విద్యాధర్ కాగిత విలేకరుల సమావేశంలో 'గామి' విశేషాలని పంచుకున్నారు. నిజంగా జరిగిన ఓ సంఘటన నాకు చాలా ఎక్సయిట్ చేసింది. ఆ ఐడియాని రాసిపెట్టుకున్నాను. దీంతో పాటు హిమాలయాల పర్వాతాలు, మంచు, అక్కడ ప్రయాణం అంటే నాకు చాలా ఇష్టం. అలాగే వితలాచార్య లాంటి సాహస కథలు ఇష్టం. ఇవన్నీ కలసి ఒక ఆలోచనగా మారాయి. మనకి దొరికిన బడ్జెట్ లో తీసేద్దామనే లోచనతో మొదలుపెట్టాం. క్రౌడ్ ఫండ్ కోసం ఒక పిచ్ వీడియో చేశాం. దాని ద్వారా వచ్చిన డబ్బులతో సినిమానిస్టార్ట్ చేశాం. తర్వాత డబ్బులు అవసరమైతే నిర్మాత బయట నుంచి తీసుకొచ్చారు. తర్వాత ఒక గ్లింప్స్ చూసి యూవీ క్రియేషన్స్ వారు రావడం జరిగింది. నటుల కోసం చూస్తున్నవుడు విశ్వక్ ని అనుకున్నాం. అప్పటికి తన సినిమాలు ఏవీ రాలేదు. రెగ్యులర్ గా ఒక ఆడిషన్స్ లా చేశాం. చాలా ఓపెన్ మైండ్ తో తను ఈ ప్రాజెక్ట్ ని ఎంపిక చేసుకున్నారు. నిజంగా ఆయన ధైర్యాన్ని మెచ్చుకోవాలి. చాలా పెద్ద అలోచించారు. 'గామి' సినిమా అంతా ఎంగేజింగ్ గా వుండబోతుంది. తర్వాత ఏం జరగబోతుందనే క్యురియాసిటీ ప్రేక్షకుల్లో వుంటుంది. స్క్రీన్ ప్లే చాలా గ్రిప్పింగ్ గా వుంటుంది. ఇందులో డ్రామా చాలా అద్భుతంగా వుంటుంది. అది ప్రేక్షకులని సినిమాలో లీనం చేస్తుంది. గామి అంటే సీకర్. గమ్యాన్ని చేరేవాడు. ఇందులో ప్రధాన పాత్రకు ఒక గమ్యం వుంటుంది. దాన్ని ఎలా చేరాడనేది చాలా ఆసక్తికరంగా వుంటుంది.

# భీమా క్యారెక్టర్ అందరికీ గుర్తుండిపోతుంది




మాచో హీరో గోపీచంద్ మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ యాక్షన్ ఎంటర్టైనర్ భీమా. ఈ సినిమాకి ఎ హర్ష దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ సత్య సాయి ఆర్ట్స్ పతాకంపై కె కె రాధామోహన్ లావిష్‌గా నిర్మించారు. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్స్‌గా నటించారు. మార్చి 8న మహా శివరాత్రి సందర్భంగా ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపధ్యంలో హీరో గోపీచంద్ విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. ఈ సినిమా సహ నిర్మాత శ్రీధర్‌గారు, కోవిడ్ సమయంలో దర్శకుడు హర్షని పరిచయం చేశారు. అప్పుడు పేస్ టైంలో ఒక కథ చెప్పారు హర్ష. కథ బావుంది కానీ ఇలాంటి సమయంలో వద్దనిపించింది. పోలీసుకి సంబధించి ఏదైనా డిఫరెంట్ కథ వుంటే చెప్పమన్నాను. ఎనిమిది నెలలు గ్యాప్ తీసుకొని భీమా 'కథ' చెప్పారు. కథ, భీమా క్యారెక్టరైజేషన్ చాలా నచ్చింది. అలా కథలోని సెమీ ఫాంటసీ ఎలిమెంట్ కూడా చాలా నచ్చింది. అలా భీమా మొదలైయింది. రాక్షసుడిని చంపాలంటే బ్రహ్మ రాక్షుడు రావాలని అలా పెట్టారు. భీమా కమర్షియల్ ప్యాక్డ్ మూవీ. భీమా పాత్రలో చాలా ఇంటన్సిటీ వుంటుంది. ప్రేమ, ఎమోషన్స్, రోమాన్స్ ఇలా అన్ని ఎలిమెంట్స్ వున్నాయి. సినిమా చూసి బయటికి వచ్చాక భీమా ప్రేక్షకుడి మన సులో నిలబడిపోతాడనే నమ్మకం వుంది. ఈ కథలో సెమీ ఫాంటసీ ఎలిమెంట్‌ని దర్శకుడు చాలా అద్భుతంగా బ్లెండ్ చేశాడు. ప్రతి యాక్షన్ సీక్వెన్స్ లో అద్భుత మైన ఎమోషన్ వుంటుంది. ఆ ఎమోషన్ కి ప్రేక్షకులు నచ్చుతుందనే నమ్మకం వుంది. గోలీమార్ లో డిఫరెంట్ కాప్. ఆంధ్రుడు లవ్ స్టోరీ మీద నడుస్తుంది కానీ దాని నేపధ్యం పోలీసు కథే. శౌర్యం కూడా భిన్నమైన కథ. ఈ మూడు చిత్రాలకు పూర్తి వైవిధ్యమైన పాత్ర భీమా. ఇలాంటి పోలీసు కథలో సెమీ ఫాంటసీ ఎలి మెంట్ చాలా కొత్తగా వుంటుంది. అదే నాకు చాలా ఆసక్తిని కలిగించింది. ప్రేక్ష కులకు కూడా నచ్చుతుందనే నమ్మకం వుంది. కథ విన్న తర్వాత నాకు అనిపిం చింది చెప్పాను. అయితే హర్ష చాలా అనుభవం వున్న దర్శకుడు. చాలా అద్భు తంగా తీశాడు. చాలా ఆసక్తికరమైన స్క్రీన్ ప్లే చేశాడు. చాలా గ్రిప్పింగ్ గా వుం టుంది, మలుపులు, సెమీ ఫాంటసీ ఎలిమెంట్స్ చాలా కొత్తగా వుంటాయి. ఇం దులో హీరో క్యారెక్టర్ పేరు భీమా. ఈ కథకు అదే పేరు యాప్ట్ అని టైటిల్ గా పెట్టడం జరిగింది.

# ఆ ఒక్కటీ అడక్కు నుంచి సాంగ్

ఆ ఒక్కటీ అడక్కు అంటున్న అల్లరి నరేష్ హీరో అల్లరి నరేష్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్ 'ఆ ఒక్కటీ అడక్కు'. మల్లి అంకం దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. భరత్ లక్ష్మీపతి సహ నిర్మాత. మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్లను ప్రారంభించారు. లీడ్ పెయిర్- అల్లరి నరేష్, ఫరియా అబ్దుల్లా పై చిత్రీకరించిన ఫస్ట్ సింగిల్ ఓహ్ మేడమ్ను విడుదల చేశారు. మ్యూజిక్ సెన్సేషన్ ఎస్ఎస్ థమన్ ఈ పాటని లాంచ్ చేశారు. మనసుని హత్తుకునే మెలోడీ నంబర్స్ స్కోర్ చేయడంలో స్పెషలిస్ట్ అయిన గోపీ సుందర్ ఎనర్జిటిక్ మెలోడీని అందించాడు. లిరిసిస్ట్ భాస్కరభట్ల కథానాయకుడిలోని భావాలను అద్భుతంగా వ్యక్తం చేశారు. అనురాగ్ కులకర్ణి తన ప్లజెంట్ వోకల్స్ తో మ్యాజిక్ చేశాడు. మొత్తంగా, ఈ పాట ఇన్స్టంట్ గా కనెక్ట్ అవుతుంది. అల్లరి నరేష్, ఫరియా అబ్దుల్లాల జోడి తెరపై ఫ్రెష్ గా కనిపించింది. అల్లరి నరేష్ ఆమెతో ఫ్లర్ట్ చేస్తుండగా, ఆమె అతని కంపెనీని ఆనందిస్తుంది. అబ్బూరి రవి రైటర్, సూర్య డీవోపీగా పని చేస్తున్న ఈ చిత్రానికి గోపి సుందర్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ చిత్రానికి చోటా కె ప్రసాద్ ఎడిటర్ కాగా, జె కె మూర్తి ఆర్ట్ డైరెక్టర్.



# నవదీప్ 2. లవ్, మౌళి లిరికల్ వీడియో



సూపర్ టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ కొంత విరామం తరువాత హీరోగా, సరికొత్తగా నవదీప్‌గా 2.గా కనిపించ బోతున్న చిత్రం లవ్,మౌళి. విభిన్న మైన, వైవిధ్యమైన ఈ చిత్రా నికి అవనీంద్ర దర్శకుడు. ఈ చిత్రాన్ని నైరా క్రియేషన్స్ మరియు శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్‌తో కలిసి నిర్మాణ పను లు టాలీవుడ్ టాలెంటెడ్ టెక్నిషియన్స్‌కి అడ్డాగా మారిన స్పేస్ భాధ్యతలు తీసుకుంది. ఈ చిత్రం నుంచి వచ్చిన ప్రతి అప్డేట్ వినూత్నంగా అందరిని ఆకట్టుకుంటున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రం నుంచి షీ ఈజ్ రియల్ అనే లిరికల్ వీడియోను విడుదల చేసింది చిత్రయూనిట్. గోవింద్ వసంత్ స్వరాలు అందించిన ఈ చిత్రానికి అనంత్ శ్రీరామ్ సాహిత్యాన్ని అందించారు. శరత్ సంతోష్, జిబా టామీ ఆలపించారు. సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన నవదీప్ లుక్తో పాటు విడుదలైన ద ఏంతమ్ ఆఫ్ లవ్ మౌళి సాంగ్కు, హీరో టీజర్కు మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రంలోచాలా డిఫరెంట్గా నవదీప్ కనిపించ డంతో ఈ సినిమా నవదీప్ 2.గా అభిమానులంతాఒక ఢిఫరెంట్ కాన్సెప్ట్‌తొ వుంటుందని మంచి అంచనాలతో ఈ సినిమా గురించి ఎదురు చూస్తున్నారు.

# రొమాంటిక్ క్రైమ్ థ్రిల్లర్ రాజుగారి అమ్మాయి.. నాయుడుగారి అబ్బాయి

వెంకట శివ సాయి పిల్మ్స్ పతాకంపై మణికొండ రంజిత్ సమర్పణలో సత్యరాజ్ ను దర్శకుడిగా పరిచయం చేస్తూ.. ముత్యాల రామదాసు గారు మరియు నున్నా కుమారిగారు సంయుక్తంగా నిర్మించిన చిత్రం రాజు గారి అమ్మాయి.. నాయుడుగారి అబ్బాయి. నూతన తారలు రవితేజ నున్నా హీరోగా, నేహ జురెల్ హీరోయిన్‌గా నటించారు. రామిశెట్టి వెంకట సుబ్బారావు, కలవకొలను సతీష్ సహ నిర్మాతలు. ఈ సినిమా మార్చి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన కథానాయకుడు రవితేజ ,దర్శకుడు సత్యరాజ్, చిత్ర విశేషాలను పంచుకున్నారు.



**ఈ సినిమా చేసేటప్పుడు ఏమైనా ఇబ్బంది పడ్డారా?..**

హీరో రవితేజ: రొమాంటిక్ సన్నివేశాల్లో కాస్త ఇబ్బందిపడ్డాను.

దర్శకుడు సత్య: కొంచెం కాదు చాలా ఇబ్బంది పడ్డాడు(నవ్వుతూ). హీరో, హీరోయిన్ మధ్య వచ్చే రొమాంటిక్ సాంగ్ బాగుంటుంది. ఆ సాంగ్ తరువాత హీరోయిన్ చనిపోవడం, ఆమె చివరిగా కలిసింది హీరోనే కావడంతో.. ఆమెను ఎవరు హత్య చేశారనే పాయింట్ తో ఎంతో ఇంటెన్స్ గా కథ నడుస్తుంది. రొమాన్స్ నుంచి ఒక్కసారిగా క్రైమ్ కి టర్న్ తీసుకుంటుంది.

**మీరు నటనలో శిక్షణ ఏమైనా తీసుకున్నారా?**

హీరో రవితేజ: నటనలో శిక్షణ అయితే ఏమీ తీసుకోలేదు. తమిళ సినిమా చేసినప్పుడు కూడా ప్రత్యేకంగా ఏమీ నేర్చుకోలేదు. స్వతహాగా నేర్చుకుంటూ, దర్శకుల సలహాలు పాటిస్తుంటాను. ఈ సినిమాలో దర్శకుడు సత్య నా నుంచి ఆయనకు కావాల్సిన నటనను బాగా రాబట్టుకున్నారు.

**హీరో నటన పట్ల మీరు సంతృప్తి చెందారా?**

దర్శకుడు సత్య: నూటికి నూరు శాతం నేను సంతృప్తి చెందాను. రామదాసు గారు కూడా రష్ లో అతని నటన, మా మేకింగ్ చూసే.. ఈ సినిమాకి సపోర్ట్ చేయడానికి ముందుకు వచ్చారు.

**ఇది కులాల నేపథ్యంలో తీసిన సినిమానా? టైటిల్ అలా పెట్టడానికి కారణమేంటి?**

దర్శకుడు సత్య: సినిమాలోని రెండు పాత్రలను ఆధారం చేసుకుని ఈ టైటిల్ పెట్టడం జరిగింది. రెండు కుటుంబాల మధ్య జరిగే ఇంటెన్స్ స్టోరీ ఇది. ఎక్కడా కులాల ప్రస్తావన ఉండదు. ఈ సినిమా కథ ఎంత కొత్తగా ఉండబోతుంది అనేది మీకు స్క్రీన్ మీద చూస్తే అర్థమవుతుంది.

**క్రైమ్ థ్రిల్లర్ జానర్ ను ఇష్టపడేవారు ఎందరో ఉంటారు. మరి మీరు ప్రమోషన్స్ లో ఇది క్రైమ్ థ్రిల్లర్ సినిమా అని ఎందుకు చెప్పడంలేదు?**

దర్శకుడు సత్య: టైటిల్, పోస్టర్ల వల్ల మాత్రమే ఇది ప్రేమ కథా చిత్రం అనే భావన కలుగుతుంది. కానీ టీజర్, ట్రైలర్ చూస్తే ఇది క్రైమ్ థ్రిల్లర్ సినిమా అని అర్థమైపోతుంది. కథలో పెద్ద ట్విస్ట్ ఉంటుంది. అది ప్రచార చిత్రాల్లో ఎక్కడా రివీల్ కాకుండా జాగ్రత్త పడుతున్నాం. అది స్క్రీన్ మీదే ఆడియన్స్ కి పెద్ద సర్ ప్రైజ్ లా ఉండాలని ప్లాన్ చేస్తున్నాం. ఇప్పటివరకు ప్రచార చిత్రాల్లో ఎక్కడా చూపించని ఒక పాత్ర సినిమాలో ఉంటుంది. సినిమా చూసినప్పుడు మీకు అది సర్ ప్రైజ్ ఇస్తుంది.

# రికార్డ్ బ్రేక్ ద్వారా నేను డైరెక్షన్ నేర్చుకున్నా

పాన్ ఇండియా మూవీ రికార్డ్ బ్రేక్ మార్చ్ 8న ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా దర్శకుడు చదలవాడ శ్రీనివాసరావు గారు మీడియాతో ముచ్చటిస్తూ సినిమా గురించి ఎన్నో విషయాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మీడియాని ప్రశ్నలకు సమాధానం ఇస్తూ.

గతంలో హీరోలు హీరోయిన్లు రెమ్యూనరేషన్ తక్కువ ఉండేది. డైరెక్టర్లు నిర్మాతలు కూడా ఇంతమంది లేరు. కానీ ప్రస్తుత పరిస్థితులు మారిపోయాయి. బిచ్చగాడు వంటి సినిమా నిర్మించిన తర్వాత కంటెంట్ ఉంటే



ప్రజలు ఏ సినిమా అయినా సక్సెస్ చేస్తారు అనిపించింది. అందుకే ప్రజలు మనసుకి హత్తుకునే విధంగా నిజానికి దగ్గరగా నమ్మకంతో చాలా ఖర్చు పెట్టి ఈ సినిమాను నిర్మించాం. ట్రైలర్ రిలీజ్ అయినప్పుడు వచ్చిన రెస్పాన్స్ అలాగే మీడియా కు వేసిన షో లో వచ్చిన రెస్పాన్స్ చూసి అందరూ ఈ సినిమాకి ఇది కరెక్ట్ టైటిల్ అని చెప్పడంతో మాకు సాటిస్ఫాక్షన్ అనిపించింది. ఈ సినిమాకి ఇదే యాప్ట్ టైటిల్ అని అందరూ అన్నారు.సినిమా రిలీజ్ అయ్యాక ప్రజలకు గుండెల్లో రికార్డ్ బ్రేక్ మంచి సినిమాగా నిలిచిపోవాలి. అందు కోసమే ఎక్కడ రాజీ పడకుండా తీసిన సినిమా ఇది. ఎక్కడో తెనాలిలో చిన్న కర్రల వ్యాపారం చేసే వాడిని. సిని కళామతల్లి వల్ల ఇండస్ట్రీలో నిలదొక్కుకున్నాను. నాకు మంచి మిత్రులు దొరికారు. వాళ్ళు నాకు సపోర్ట్ చేయడం నేను వాళ్లకు సపోర్ట్ చేయడం ఇలా ఇండస్ట్రీలో ఎదిగి ఈ పొజిషన్ లో ఉన్నాను. నాకు నిద్రలో కూడా సినిమాలంటే ఇష్టం. అప్పట్లో హెడ్ కానిస్టేబుల్ వెంకట్రామయ్య మంచి సినిమా విజయవాడ వైజాగ్ లాంటి ప్రాంతంలో చాలా బాగా ఆడింది. అప్పుడున్న కాంపిటీషన్‌కి పెద్ద సినిమాలతో కొంతవరకు పోటీ పడలేక పోయింది. కానీ ఇప్పుడు ఈ రికార్డు బ్రేక్ ఖచ్చితంగా మంచి సినిమాగా నిలుస్తుంది. సినిమా చూసిన ప్రతి వారు కూడా చాలా బాగుంది అన్నారు. బిచ్చగాడు సినిమాలో తల్లి కోసం బిడ్డ కష్టపడతాడు. కానీ ఈ సినిమాలో బిడ్డల కోసం తల్లి ఏం చేస్తుంది అన్న కాన్సెప్ట్‌తో వచ్చాం. క్లైమాక్స్ కచ్చితంగా అందరిని ఆకట్టుకుంటుంది. రెజ్లింగ్ కోసం చైనా వెళ్లడానికి బిడ్డలకి కష్టపడి 10 లక్షలు సంపాదించి చైనా పంపించడం. అదే విధంగా వాళ్లకి లడ్డూలు ఇష్టమని వాళ్ళు చైనా వెళుతున్న టైం లో తన బ్లడ్ అమ్మి లడ్డూలు తీసుకురావడం. మీరు నా కోసం మన భారతదేశం కోసం గెలిచి రావాలి అనే సీన్ చాలా బాగా నచ్చింది. గతంలో డైరెక్టర్ ప్రొడ్యూసర్ భార్యాభర్తల్లా ఉండేవారు. ఇప్పుడు డైరెక్ట్ హీరో ఒక టయ్యి ప్రొడ్యూసర్‌కి అంత విలువ ఇవ్వట్లేదు. సినిమాల సక్సెస్ రేట్ తగ్గడానికి ఇదే మెయిన్ ప్రాబ్లం. ఈ సినిమా ద్వారా నేను డైరెక్షన్ నేర్చుకున్న.

# ప్రేక్షకుడిని ఆకట్టుకునే మాయా



విన్ క్లౌడ్ ఎంటర్ టైన్మెంట్స్, శ్రీ లక్ష్మి పిక్చర్స్ పతాకంపై జీరో ప్రొడక్షన్స్ సమర్పిస్తున్న తాజా చిత్రం మాయ. రాజేష్ గొరిజవోలు నిర్మాణ సారథ్యంలో రమేష్ నాని దర్శకత్వంలో తెరకెక్కిన మాయ ప్రీ రిలీజ్ ఈవెంట్ అత్యంత ఘనంగా జరిగింది. మిస్టీరియస్ థ్రిల్లర్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను కట్టిపడేసేలా ఉందని తాజా ట్రైలర్ చూస్తే తెలుస్తోంది. డైరెక్టర్ రమేష్ నాని మొదటిసారి ఇంటికొచ్చి ఈ స్టోరీ చెప్పినప్పుడు, మూవీ స్క్రీన్ ప్లే విన్న వెంటనే సినిమా మంచి విజయం సాధిస్తుందని నమ్మినట్లు హీరో కిరణ్ ఆవల వెల్లడించారు. సినిమా ప్రివ్యూ వేసినప్పుడు తన నమ్మకం నిజమైందని తెలిపారు. ఈ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ ప్రాణం పెట్టి కొట్టాడు అని కొనియాడారు. కిరణ్ నటిస్తున్న నెక్ట్స మూవీ కూడా వీళ్ళకే ఇస్తున్నట్లు పేర్కొన్నారు. తమ మూవీని ప్రోత్సహించడానికి ముఖ్య అతిథులుగా వచ్చిన సత్యం రాజేష్, అనుదీప్ చౌదరి ఇద్దరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాయ చిత్రం నిర్మాత రాజేష్ ఎంతో ఉత్సాహంతో అలాగే నమ్మకంతో పెట్టుబడి పెట్టారని తెలిపారు. నేడు ప్రేక్షకుడు టెక్నికల్‌గా చాలా అడ్వాన్స్డ్‌గా ఆలోచిస్తున్నాడని అందుకనే పూర్తిస్థాయిలో ప్రేక్షకుడిని ఆకట్టుకునేలా మాయా చిత్రం ఉంటుందని కిరణ్ ఆవల తెలిపారు.

# 43లోనూ బెబో ఎంత అందమో



బాలీవుడ్‌తో పాటు దేశ వ్యాప్తంగా ప్రేక్షకులకు సుపరిచితురాలు అయిన ముద్దుగుమ్మ కరీనా కపూర్ ఖాన్. ఈమె ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు అవుతుంది. వయసు 43 ఏళ్లు... అయినా కూడా ఈమె అందం మూడు పదుల వయసు అందం అన్నట్లుగా ఉందని ఈ ఫోటోలు చెప్పకనే చెబుతున్నాయి. రెగ్యులర్‌గా సోషల్ మీడియాలో సందడి చేసే ముద్దుగుమ్మ కరీనా కపూర్ తల్లి అయిన తర్వాత కూడా చాలా అందంగా కనిపిస్తూ బాలీవుడ్ లో బిజీగా ఉంది. ఒకప్పుడు కరీనా కపూర్ ఎంత బిజీగా వరుసగా సినిమాలు చేసేదో ఇప్పటికి అంతగా సినిమాలు చేస్తుంది అంటే కారణం ఆమె అందం అనడంలో సందేహం లేదు. సాధారణంగా నాలుగు పదుల వయసుకు చేరిన ఆడవారు బరువు పెరగడం లేదా ఇతర కారణాల వల్ల అందం కాస్త తగ్గడం జరుగుతుంది. కానీ కరీనా కపూర్ మాత్రం చాలా అందంగా ఉన్నారని తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోలను బట్టి అర్థం అవుతుంది. సోషల్ మీడియాలో బంగారు వర్ణవు డ్రెస్ లో కరీనా కపూర్ అందాల షో చేసి అందరినీ ఆకట్టుకుంది. ఈ రేంజ్‌లో కొత్త హీరోయిన్స్ కూడా అందంగా కనిపించరేమో అన్నట్లుగా కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఆకట్టుకునే అందంతో పాటు ఆమె ఫిజిక్ మెయింటనెన్స్ ఎంతో మందికి ఆదర్శం అనడంలో సందేహం లేదు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.